ఈనాడు
మహబూబ్‌నగర్

బుధవారం 3 జనవరి 2018 | 16 పేజీలు



మహబూబ్‌నగర్ భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాల చిన్నారులు

ప్రత్యేక అవసరాల చిన్నారులకు విద్యతోపాటు వైద్య సేవలు అందించి సాధారణ విద్యార్థులుగా మార్చేందుకు ఏర్పాటు చేసిన భవిత కేంద్రాలు సమస్యల నడుమ కొట్టుమిట్టాడుతున్నాయి.. కొన్ని కేంద్రాల్లో సరైన వసతులు లేవు.. వచ్చిన విద్యార్థులకు.. వారి తల్లిదండ్రులకు ఎస్కార్ట్, రవాణా ఛార్జీలు అసలు ఈ ఏడాది విడుదల కాలేదు.. కేంద్రాల సంఖ్యకు అనుగుణంగా ఫిజియోథెరపిస్టులు లేక చిన్నారులకు సేవలు అందని పరిస్థితి.

సమస్యలు ప్రత్యేకం!

- అందని ఎస్కార్ట్, రవాణా ఛార్జీలు
- ఫిజియోథెరపిస్టుల కొరతతో ఇబ్బందులు
- సమస్యల నడుమ భవిత కేంద్రాల నిర్వహణ

న్యూస్‌టుడే- వీరన్న పేట (మహబూబ్‌నగర్), ధన్వాడ

జిల్లాలోని భవిత కేంద్రాల నిర్వహణ కొంత సమస్యగా మారింది. శాశ్వత భవనాలు ఏర్పాటు చేసిన చోట దివ్యాంగ విద్యార్థులకు సరిపడా వసతులు ఉన్నాయి. కాని పాఠశాలలు, ఎమ్మార్సీ భవనాల్లో నిర్వహిస్తున్న వాటిలో మాత్రం ఆ పరిస్థితి లేదు. జిల్లాలో నిర్వహిస్తున్న కేంద్రాల్లో అత్యధికం ఈ భవనాలే కావడంతో ర్యాంపులు లేక గదుల్లోకి వెళ్లేందుకు చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. వారికి అనుకూలంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక సమస్యలు వస్తున్నాయి. కూర్చునేందుకు కనీస సౌకర్యాలు కూడా లేవు. ఐఈఆర్పీలు వారికి తెలిసిన విధంగా ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీలు నేర్పించడంతోపాటు ఆట పాటలతో బోధన చేస్తున్నారు. వారు సాధారణ విద్యార్థులతో సమానంగా చదువులో రాణించేందుకు అవసరమైన మెలకువలను నేర్పిస్తున్నారు.

ఛార్జీలు అందడం లేదు : ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు, వారి వెంట వచ్చేవారికి రాష్ట్ర ప్రభుత్వం కొంత ప్రోత్సాహకాలు

..మిగతా 3లో

జిల్లాలో భవిత కేంద్రాలు 37	శాశ్వత భవనాల్లో నిర్వహణ 07	పాఠశాలల్లో నిర్వహిస్తున్నవి 30	కేంద్రాల్లో నమోదు చేసుకున్న విద్యార్థులు 326



మహబూబ్‌నగర్ : సొంతంగా హ్యాండ్‌బాల్ సాధన చేస్తున్న క్రీడాకారులు

ప్రతిభ వెలిగేదెలా?

- శిక్షకులు లేక క్రీడాభివృద్ధి పడక
- జిల్లా కేంద్రంలో ఇద్దరే కోచ్‌లు

న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ క్రీడలు

వర్ధమాన క్రీడాకారులను తయారు చేసే కర్మాగారం క్రీడా మైదానం. అలాంటి క్రీడా మైదానానికి వచ్చే చిన్నారుల ప్రతిభను పదును పెట్టేలా తీర్చిదిద్ది క్రీడాకారులుగా తయారు చేయాల్సిన శిక్షకులు లేరు. ఆరోగ్యంగా ఉండాలంటే కనీసం రెండు నుంచి మూడు గంటలు మైదానంలో గడపాలని అధికారులు, నేతలు ప్రసంగాలు ఇచ్చినా శిక్షకుల నియామకంపై మాత్రం దృష్టి పెట్టడం లేదు. జిల్లా కేంద్రం స్టేడియంతోపాటు పలు మైదానాలకు వచ్చే వర్ధమాన ఆటగాళ్లకు దిశా నిర్దేశం చేసే వారు లేక చిన్నారులు ఎదగాల్సినంత స్థాయికి ఎదగడం లేదు.

జిల్లా కేంద్రంలోని ప్రధాన స్టేడియం మైదానంలో నిత్యం వందలాది మంది క్రీడాకారులు ఉదయం, సాయంత్రం సాధనకు వస్తుంటారు. కాని ఇక్కడ కేవలం అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్ కోచ్‌లు మాత్రమే డీఎస్‌ఏ ద్వారా పే అండ్‌ప్లే పద్ధతిన శిక్షణ

..మిగతా 3లో



అంగన్‌వాడీల్లో ఆంగ్ల మాధ్యమ బోధన ప్రారంభ ఏర్పాట్లపై మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్, చిత్రంలో ఉప కలెక్టర్ కృష్ణ ఆదిత్య తదితరులు

3లో..

నేటి నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆంగ్లమాధ్యమం

ఎన్‌సీసీ.. ఆసక్తి జాస్తి

8,9..

మహబూబ్‌నగర్ పురపాలిక ఇన్‌ఛార్జి కమిషనర్‌గా రాంచందర్

16లో..

గద్వాలలో రూ. 6.75 కోట్ల పత్తి విత్తనాల పట్టివేత



ధ్రువపత్రాలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

వివరాలు ప్రధాన సంచికలో..

జిల్లా సంయుక్త కలెక్టర్ బదిలీ / కొత్తగా ఎవరినీ నియమించని ప్రభుత్వం

కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లా సంయుక్త కలెక్టర్ శివకుమార్‌నాయుడును బదిలీ చేస్తూ మంగళవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్పీ.సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 29 మంది ఐఏఎస్ బదిలీల్లో భాగంగా శివకుమార్‌నాయుడును రాష్ట్ర ప్రణాళిక బోర్డు కార్యదర్శిగా బదిలీ చేశారు. 2011 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన శివకుమార్‌నాయుడు మహబూబ్‌నగర్ జిల్లాలో 2016 అక్టోబరు 11న జిల్లా సంయుక్త కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. జిల్లా విభజన నుంచి ప్రభుత్వ పథకాలను గాడిలో పెట్టేందుకు తనవంతుగా కృషిచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ దస్త్రాల ప్రక్షాళనలో జిల్లాను ముందంజలో నిలిపేందుకు రాత్రింబవళ్లు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. జిల్లా ప్రజలకు గృహ, వాణిజ్య అవసరాలకు ఇసుక కష్టాలను దూరం చేసేందుకు 'పాలమూరు ఇసుక' పేరుతో పూర్తి పారదర్శకంగా అతి తక్కువ ధరకు ఇసుకను అందుబాటులోకి తెచ్చారు.

జేసీగా నారాయణపేట ఉప కలెక్టర్? : జిల్లా సంయుక్త కలెక్టర్ శివకుమార్‌నాయుడు బదిలీ కావడంతో ఆయన స్థానంలో జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం ఎవరినీ నియమించలేదు. మంగళవారం రాత్రి రాష్ట్ర వ్యాప్తంగా 29 మంది ఐఏఎస్‌ల బదిలీల్లో భాగంగా వెల్లడించిన ఉత్తర్వుల్లో జీవో ఆర్టీ నం.7 జనరల్ అడ్మినిస్ట్రేషన్ (ఎస్‌పీఎల్-ఏ)లో జిల్లా కలెక్టర్‌లు సంబంధిత బదిలీ స్థానాలను అందుకు సమానమైన వారితో తాత్కాలిక విధులు నిర్వర్తించేలా చర్యలు చేపట్టవచ్చని పేర్కొంది. ఈ నేపథ్యంలో నారాయణపేట ఉప కలెక్టర్ కృష్ణఆదిత్య ఐఏఎస్ అధికారి కావడంతో జేసీగా ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఉన్నాయి.



కిల్లు శివకుమార్‌నాయుడు

రాష్ట్రంలో సామాజిక రాజ్యస్థాపనే లక్ష్యం

కల్వకుర్తి, న్యూస్‌టుడే : రాష్ట్రంలో సామాజిక రాజ్యస్థాపనే లక్ష్యంగా టీ మాస్ ఫోరం అడుగులు వేస్తుందని, ఈ నెల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి కార్యక్రమాలు చేపడుతున్నట్లు టీ మాస్ ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో టీ-మాస్ ఫోరం సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, వ్యక్తిత్వ వికాసాలపై చేపడుతున్న సర్వేల ఆధారాలతో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి టీ మాస్ ఫోరం ప్రణాళికలను రూపొందించినట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఉపప్రణాళికలను అమలుచేయాలంటూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. టీమాస్ ఫోరం జిల్లా సభ్యులు పర్వతాలు, ఆంజనేయులు, నాయకులు బాల్‌రెడ్డి, కిషోర్, లక్ష్మణ్, లక్‌పతినాయక్, శేఖర్ పాల్గొన్నారు.

ముత్యాలముగ్గుల పోటీలో జనవరి 1 విజేతలు



1. జి.సరిత, మందమర్రి; 2. కె.స్వరూప, సెంటెనెరీ కాలనీ, పెద్దపల్లి; 3. కె.లావణ్య, నిజామాబాద్; 4. ఎస్. ఆకాంక్ష, నారాయణఖేడ్; 5. కె.కరుణ, హైదరాబాద్; 6. ఎం. నిరోష, మందమర్రి; 7. కె. వరలక్ష్మి, హైదరాబాద్, 8. ఎస్.సరస్వతి, గోపాల్‌పూర్; 9. ఎస్.స్రవంతి, భూపాలపల్లి; 10. స్వప్న, హన్మకొండ. విజేతల వివరాలను ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఊరి కోసం పనిచేస్తామని నిరూపించాలి : కలెక్టర్



గ్రామాల్లో గుర్తించిన సమస్యలు నివేదిస్తున్న కిశోర నాయకురాలు



బీవీనగర్ తండాకు చెందిన వినోద్‌కు చరవాణి అందజేస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : ఊరి కోసం పనిచేస్తామని నిరూపించాలని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. కౌమార దశలోని బాలబాలికల హక్కుల పరిరక్షణ, వారిలో నైపుణ్యాల పెంపుపై దృష్టి సారించిన కలెక్టర్ రొనాల్డ్‌రోస్ యునిసెఫ్ సహకారంతో జిల్లాలో భారతీ సమీకృత గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలు, వాటి అమలుపై మంగళవారం సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్‌లో ఆయన స్వచ్ఛంద సంస్థలు బర్డ్స్, ఎన్‌సీఎల్‌పీ, ఏకో క్లబ్, హెల్ప్, ఇందిరా ప్రియదర్శిని, టచ్ ప్రతినిధులు, జిల్లా అధికారులు, 26 మండలాల జిల్లాస్థాయి కిశోర నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. యువత ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్‌కు తమవంతుగా కృషి చేయడంతోపాటు సమష్టిగా ముందుకు సాగాలన్నారు. ప్రతి శనివారం స్వచ్ఛభారత్ సమావేశాలు నిర్వహించాలన్నారు. కిశోర బాలబాలికల సంఘాలు 'గ్రామాలకు వస్తారు.. గోడలపై నినాదాలు రాస్తారు' అని కాకుండా గ్రామ పరిశుభ్రతకు నడుంబిగించి.. చేస్తామని నిరూపిస్తూ.. నమ్మకాన్ని అందరికీ కల్పించాలన్నారు. తలపెట్టిన పనిని ధైర్యంగా పూర్తి చేయాలన్నారు. మనం స్వయంగా చేస్తూ పదిమందితో చేయించాలని అప్పుడే మనం అనుకున్న ఫలితాలు వస్తాయన్నారు. యునిసెఫ్ జిల్లా కోఆర్డినేటర్ బాల్‌చందర్ మాట్లాడుతూ పశ్చిమబంగా తర్వాత పైలట్ ప్రాజెక్టుగా యువశక్తి కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్‌లో చేపట్టామన్నారు. సమావేశంలో జిల్లా మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ శంకరాచారి, జిల్లా విద్యాశాఖ అధికారి సోమిరెడ్డి, డీపీవో వెంకటేశ్వర్లు, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ సయ్యద్‌అహ్మద్, డీవైఎస్‌వో సత్యవాణి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రాజేశ్వర్, అశోక్, గోవర్ధిని, వినయ్, లక్ష్మన్, డీఆర్‌పీలు, క్లస్టర్ కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

* చరవాణిల అందజేత : యునిసెఫ్-బర్డ్స్ ఆధ్వర్యంలో యువశక్తి ప్రాజెక్టులో భాగంగా 10-19 సంవత్సరాల వయస్సుల గల కిశోర బాలబాలికలకు యూ-రిపోర్టులో భాగంగా భావ వ్యక్తీకరణకు గాను ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ ఉండే చరవాణులు అందజేశారు. ఈ చరవాణిలో కిశోర బాలబాలికల సమస్యలు, పరిష్కారం, చేపట్టిన పనులు పురోగతిని వివరించే అవకాశం ఉంటుందని యునిసెఫ్ జిల్లా సమన్వయకర్త తెలిపారు.

విద్యార్థినులను వేధిస్తున్నారు సార్

సమావేశంలో కలెక్టర్ బాలబాలికల సంఘాల కిశోర నాయకులు అభిప్రాయాలు వెల్లడించాలని కోరగా వారు సూటిగా స్పందించారు. రాజాపూర్ మండలానికి చెందిన హర్షిత మాట్లాడుతూ రాజాపూర్ మండలం కుచ్చెరకల్ గ్రామంలో పాఠశాల, కళాశాలకు వెళ్లే సమయంలో విద్యార్థినులను కొందరు వేధిస్తున్నారని చెప్పింది. గ్రామంలో పారిశుద్ధ్య చర్యలపై ప్రచారం కల్పించేందుకు వెళ్లిన సందర్భంలో తాను ఈ విషయం గుర్తించానని తెలిపింది. మిడ్జిల్‌కు చెందిన అనిత మాట్లాడుతూ నవంబరు 20న బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ టౌన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి కలెక్టర్ వస్తారని ఆశగా ఎదురు చూశామని, రాకపోవడంతో నిరాశపడ్డామన్నారు.

యోగాతో మెరుగైన ఆరోగ్యం



డీఆర్‌డీఏ-ఐకేపీ ఉద్యోగులకు యోగాపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

పాలమూరు, న్యూస్‌టుడే : ప్రస్తుతం ఉద్యోగులకు విధుల్లో ఒత్తిడి ఎక్కువయిందని, ఉపశమనం పొందాలంటే యోగాతోనే సాధ్యమని డీఆర్‌డీఏ-ఐకేపీ అదనపు జిల్లా సంచాలకులు మల్లేశ్వర్‌రావు అన్నారు. యోగా ద్వారానే మెరుగైన ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ డ్వామా సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మూడు రోజుల యోగా ప్రత్యేక శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. తొలిరోజు డీఆర్‌డీఏ-ఐకేపీ, డ్వామాకు చెందిన 69 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. వీరికి యోగా నిపుణుడు ఆంజనేయులు వివిధ అంశాలలో యోగాపై అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ ఉదయం నుంచి రాత్రి వరకు కార్యాలయం ఉంటూ ప్రభుత్వ విధులను నిర్వర్తించడమే కాకుండా ఇంటి పనులు, వ్యక్తిగత పనులు, ఇతర పనులతో తీరిక లేకుండాపోయి శారీరకంగా, మానసికంగా ఉద్యోగులు అలిసి పోతున్నారని తెలిపారు. వారికి కొంత ఊరట కలిగేలా యోగా సహకరిస్తుందన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ-ఐకేపీ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించి కుటుంబ పాలన

భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



బండోనిపల్లిలో శ్రమదానం చేస్తున్న ఆచారి, భాజపా కార్యకర్తలు

వెల్దండ, న్యూస్‌టుడే : తెలంగాణ రాష్ట్రం వస్తే ఎన్నో సమస్యలు తీరుతాయని ప్రజలు ఆశలు పెట్టుకుని తెరాసకు అధికారం కట్టబెడితే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు మాయమాటలు చెబుతూ హామీలను విస్మరించి కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని భాజపా రాష్ట్రప్రధాన కార్యదర్శి ఆచారి విరుచుకుపడ్డారు. వెల్దండ మండలంలోని బండోనిపల్లి గ్రామంలోగల ఎస్సీ కాలనీలో మంగళవారం భాజపా కార్యకర్తలు, గ్రామస్థులతో కలిసి ఆయన శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో భాజపా మండల అధ్యక్షుడు బాలస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆచారి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైతే ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు, వారి తల్లిదండ్రులు ఎంతో ఆశపడ్డారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా ఉద్యోగాలు, పనులను ఆయన కుటుంబానికి, ఆంధ్రావారికి అప్పగిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం అనుసరిస్తున్న అరాచక పాలననకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని రాఘాయిపల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆ గ్రామానికి చెందిన 50 మంది ఆచారి సమక్షంలో భాజపాలో చేరారుఎంపీటీసీ జంగయ్య, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లారెడ్డి, నాయకులు తిరుమలరెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌లు, కృష్ణారెడ్డి, బాలయ్య, పరమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

నారాయణపేట

సామాజిక తనిఖీ బృందం పరిశీలన

నారాయణపేట గ్రామీణం : మండలంలో జరిగిన రూ.3.38 కోట్ల ఉపాధి పనులకు సంబంధించి గ్రామస్థాయిలో పరిశీలనకు మంగళవారం సామాజిక తనిఖీ బృందం పేటకు వచ్చింది. తొమ్మిది మంది డీఆర్పీలు, ముగ్గురు సీనియర్ వీఎస్ఏలతో కూడిన బృందం స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి వచ్చారు. ఈ మేరకు దస్త్రాల పరిశీలనకు సమాయత్తమవుతున్నారు. శుక్రవారం నుంచి మండలంలోని గ్రామాల్లో ఇంటింటి పరిశీలనకు వెళ్లడం జరుగుతుందని, అనంతరం సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏపీవో స్వామి తెలిపారు.

నేడు అయ్యప్పస్వామి మహాపూజ

నారాయణపేట, న్యూస్‌టుడే : పేటలో అయ్యప్పస్వామి 26వ మహాపూజ వేడుకను బుధవారం నిర్వహిస్తున్నట్లు స్థానిక శబరిపీఠం సన్నిదానం గురుస్వాములు అప్పి, గట్టువిజయ్, కాకర్ల భీమయ్య తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు సుభాష్‌రోడ్ బారంబావి శివాలయం నుంచి కలశం ఊరేగింపు ప్రారంభం అవుతుందని, పురవీధుల గుండా ఊరేగింపు అనంతరం సెంటర్‌చౌక్‌లోని బసవేశ్వర ఆలయం ఎదుట మహాపూజ మహోత్సవం కొనసాగుతుందని వారు తెలిపారు.



అతివల ఆర్థిక స్వావలంబన

ప్రస్తుత పోటీ ప్రపంచంలో గ్రామీణ ప్రాంతాల్లో వంటింటిని వదిలి కుటుంబ భారాన్ని పంచుకునేందుకు అతివలు అడుగు ముందుకేస్తున్నారు. ప్రతి పనిలో తామున్నామంటూ కుటుంబానికి భరోసా కల్పిస్తున్నారు. గ్రామీణ మహిళలు కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు సంఘాల్లో రుణాలు పొంది స్వయంగా చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ తమదైన శైలిలో రాణిస్తున్నారు.

– న్యూస్‌టుడే, నారాయణపేట పట్టణం

- చిరు వ్యాపారాల్లో రాణిస్తున్న మహిళలు
- ఐకేపీ రుణాలు సద్వినియోగం చేసుకుంటున్న వైనం



మూడుసార్లు రుణం తీసుకున్నా...: లక్ష్మి స్వశక్తి మహిళా సంఘంలో సభ్యురాలిగా ఉన్నా. ఇంటి వద్దనే కిరాణం దుకాణం పెట్టుకునేందుకు సంఘంలో ఇప్పటి వరకు మూడుసార్లు రుణం తీసుకున్నా. కిరాణం దుకాణం ద్వారా వచ్చే ఆదాయంతోనే వాయిదాలు చెల్లిస్తూ వచ్చా. ఖర్చులు పోనూ ప్రతినెలా వాయిదా చెల్లిస్తున్నా. మున్ముందు అధిక రుణం తీసుకుని ఏదైనా పెద్ద వ్యాపారం చేయాలనే ఆలోచనలో ఉన్నా.

- మంజుల, కిరాణం నిర్వాహకురాలు, సివిల్‌లైన్

నెలకు రూ.20 వేలు సంపాదిస్తున్నా..: ప్రస్తుత పోటీ సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు దూసుకెళ్తున్నారు. హైదరాబాద్, పుణె, సోలాపూర్, సూరత్ ప్రాంతాల నుంచి చీరలను కొత్త డిజైన్‌లను కొనుగోలు చేసి ఇంట్లోనే విక్రయిస్తున్నా. కొత్త డిజైన్లపై మహిళలు ఎక్కువగా ఇష్టపడుతుండటంతో వ్యాపారం బాగానే సాగుతోంది. మహాలక్ష్మీ సంఘం సభ్యురాలిగా ఉండటం



బాగా కలిసొచ్చింది. ఆర్థిక ఇబ్బందులున్న సమయంలో సంఘంలో రుణం పొంది వ్యాపారాన్ని కొనసాగించా. ప్రస్తుతం ప్రతినెలా అన్నిపోనూ రూ.20 వేలు మిగులుబాటు అవుతోంది.

- గొడుగు జయమ్మ, గొడుగుగేరి, నారాయణపేట

బ్యూటీపార్లర్‌తో అభివృద్ధికి బాటలు..: స్థానిక కాలనీలో పూర్వీ బ్యూటీపార్లర్ పేరుతో మూడేళ్లుగా బ్యూటీపార్లర్ నిర్వహిస్తున్నా. పండుగల సమయంలో రూ.10 వేలు, పెళ్లిళ్ల సీజన్‌లో దాదాపు రూ.20 వేలకు పైగా ఆదాయం వస్తోంది.



యువతులు, మహిళలు అలంకరణ అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో పార్లర్ బాగానే కొనసాగుతోంది. మహిళా సంఘం ద్వారా పొందిన రుణంతో పార్లర్ సామగ్రి కొనుగోలు చేశా. పార్లర్ నిర్వహణతోపాటు ఆసక్తి కలిగిన యువతులకు శిక్షణ సైతం ఇస్తున్నా. వచ్చిన డబ్బుతో కుటుంబానికి అండగా ఉంటోంది..

- అనిత చిల్లాల్, పార్లర్ నిర్వాహకురాలు, నారాయణపేట

ఆదర్శ పాఠశాలలో స్వచ్ఛభారత్



పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగిస్తున్న దృశ్యం

ధన్వాడ, న్యూస్‌టుడే : కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని స్థానిక ఆదర్శ పాఠశాలలో మంగళవారం విద్యార్థినులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ముందు భాగాన ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. ముళ్లపొదలను తొలగించి పరిసరాల్ని శుభ్రం చేశారు. నాటిన మొక్కలు ఎదిగేందుకు కావాల్సిన చర్యలు తీసుకున్నారు. ఉపాధ్యాయులు పీఈటీలతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు

క్రీడాకారులకు ఉత్సాహం



క్రికెట్ ఆడుతున్న ధన్వాడ ఎస్ఐ

ధన్వాడ, న్యూస్‌టుడే : క్రికెట్‌కు వీరాభిమాని అయిన ధన్వాడ స్థానిక అప్పాజీ మైదానంలో ఎస్ఐ జానికిరాం రెడ్డి మంగళవారం కాసేపు ఆటవిడుపుగా క్రికెట్ ఆడి క్రీడా ప్రియులను అలరించారు. వేసిన ప్రతి బంతికి పరుగు తీయడంతో మైదానం చప్పట్ల మోతతో మార్మోగింది. ఎస్ఐ సమీపంలోని ఎమ్మార్సీలో నిర్వహిస్తున్న ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చి తిరిగి వెళ్లేటప్పుడు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు.

సేవకు ప్రతిభా పురస్కారం



ఆత్మరాం ఎడ్కేను అభినందిస్తున్న పీడీజీ డాక్టర్ వెంకటాచలం

నారాయణపేట పట్టణం, న్యూస్‌టుడే : నారాయణపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకుగాను రీజియన్ కోఆర్డినేటర్ ఆత్మరాం ఎడ్కేను డీజీ సెంటినియల్ సెలబ్రేషన్ ప్రెసిడెన్షియల్ అవార్డుతో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు సోమవారం రాత్రి హైదరాబాద్‌లో జిల్లా 320ఏ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటాచలం పీడీజీ చేతుల మీదుగా ఆత్మరాం ఎడ్కేకు సన్మానం చేసి అవార్డును అందజేశారు. అవార్డు రావడంపై లయన్స్‌క్లబ్ సభ్యులు, పట్టణవాసులు పలువురు అభినందించారు.

మౌజాన్ హత్యకేసు నిందితులను శిక్షించాలి

నారాయణపేట పట్టణం,నూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజ మహేంద్రవరంలో ఇటీవల మౌజాన్ మహ్మద్ ఫారుక్‌ను హత్యచేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని మైనార్టీ నాయకులు నవాజ్‌మూసా అన్నారు. మంగళవారం జమామసీదు ప్రాంతంలో పట్టణంలోని ఇమామ్‌లు,మౌజాన్‌లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తఖీచాంద్, రియాజోద్దీన్ రంగ్రేజ్, ఫక్రూద్దిన్, మౌలానఫారుఖ్, అబ్దుల్ ఖయ్యూబ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ మిషన్ బృందం పరిశీలన


నారాయణపేట, న్యూస్‌టుడే : నారాయణపేట పట్టణంలో స్వచ్ఛభారత్ మిషన్ ఆఫ్ ఇండియాకు చెందిన అధికారుల బృందం మంగళవారం పర్యటించింది. ఆ మిషన్‌కు చెందిన అధికారి ప్రశాంత్ నేతృత్వంలోని ఇతర సభ్యులు పట్టణంలో బహిరంగ మల, మూత్ర విసర్జనకు సంబంధించి పలు వార్డుల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు ప్రధాన చౌరస్తాలు, బస్టాండ్, వాణిజ్య సముదాయాల్లో సామూహిక మరుగుదొడ్లు ఉన్నాయా? లేదా అని పరిశీలించారు. వీటితో పాటు ఇంకా ఎక్కడెక్కడ సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం అవసరమనే అంశంపై పుర కమిషనర్ సురేష్‌కు పలు సూచనలు, సలహాలిచ్చారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగానే పరిశీలనకు వచ్చినట్లు అధికారుల బృందం తెలిపింది. బుధవారం అధికారుల బృందం పట్టణంలో పరిశీలన చేయనుంది. ఈ కార్యక్రమంలో పుర ఇంజినీర్ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.



గురుకుల పాఠశాలలో వివరాలు సేకరిస్తున్న అధికారులు

బాలలపై వేధింపులకు పాల్పడితే చర్యలు

కోటకొండ(నారాయణపేట గ్రామీణం), న్యూస్‌టుడే : బాల బాలికలపై వేధింపులకు పాల్పడితే చర్యలు తప్పవని న్యాయవాదులు కృష్ణ, సురేందర్, ఆనంద్ అన్నారు. మంగళవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ నారాయణపేట నియోజకవర్గ న్యాయసేవా కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని కోటకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా న్యాయవాదులు బాలకార్మిక వ్యవస్థ, వరకట్న నిషేధం, బాల్యవివాహాలు, బాలబాలికలపై లైంగిక వేధింపులు, సామాజిక న్యాయం తదితర అంశాలపై వివరించారు. అనంతరం జోగిని వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ హాజమ్మ, జీహెచ్ఎం బాలకిష్టప్ప మాట్లాడారు. బాలబాలికలను పనులలో పెట్టుకోకుండా పాఠశాలలకు పంపించి విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. బాలకార్మికులను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయవాదులు, హాజరైన విద్యార్థులు

ప్రత్యేక తరగతులు నిర్వహించాలి



కాస్మోటిక్ కిట్ అందజేస్తున్న ఎంఈవో

ధన్వాడ, న్యూస్‌టుడే : సిలబస్ పూర్తి చేసేందుకు వెంటనే ప్రత్యేక తరగతులను చేపట్టాలని స్థానిక కస్తూర్బా విద్యాలయ నిర్వాహకులను ఎంఈవో సంగీత కోరారు. మంగళవారం ఆమె విద్యాలయాన్ని సందర్శించారు. పలు తరగతులతో పాటు పదో తరగతి పాఠ్యాంశాలు ఇంకా పూర్తి కాకపోవడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. బ్రైటర్‌మైండ్, వాయిస్ ఫర్ గర్ల్స్ తదితర ప్రత్యేక కార్యక్రమాలతో పూర్తి చేయలేకపోయామని ఉపాధ్యాయులు వివరించగా ఇది సరైన కారణం కాదని ఇకనైన ప్రత్యేక తరగతులు చేపట్టి 10లోగా సిలబస్ పూర్తి చేయాలని ఆ వెంటనే పునచ్చరణ తరగతులు ప్రారంభించాలని కోరారు. కొత్త మెనూపై వాకబు చేయగా ఇంకా ఎలాంటి ఆదేశాలు రాలేదని ప్రత్యేకాధికారాణి గంగమ్మ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వచ్చిన కాస్మోటిక్ కిట్లను అందజేశారు.

నారాయణపేట టౌన్
ఫైర్ స్టేషన్ : 101
అవినీతి నిరోధక శాఖ : 9440446143; విద్యుత్ ఎంక్వయిరీ : 282548
వాటర్ సప్లై: 282430 ప్రభుత్వాసుపత్రి : 282354
గ్యాస్ ఏజెన్సీ : 282462 అంబులెన్స్ నెం: 108, 283664
ఎమ్మార్వో ఆఫీస్ : 282534 ఆర్టీసీ ఎంక్వయిరీ: 08506-282331
పోలీస్ స్టేషన్ రూరల్: 271633; టౌన్: 272333 పోలీస్ కంట్రోల్ రూం: 100
మహిళలు వేధింపుల ఫిర్యాదు: 1091 ఎంపీడీఓ ఆఫీస్ నెం: 282531
అగ్రికల్చరల్ ఆఫీస్ : 282349

సీఎం , ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం

ధన్వాడ, న్యూస్‌టుడే : నిరంతర విద్యుత్తు సరఫరా చేపట్టినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి చిత్రపటాలకు మంగళవారం నేతలు క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ధన్వాడ పట్టణాధ్యక్షులు పటేల్ నర్సింలు, ఎంపీటీసీ రాజేశ్వరి సూరిగౌడ్, మాజీ ఉప సర్పంచి నర్సింలు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట

గొర్రెల పంపిణీలో జాప్యం

పలు కారణాలతో కొనుగోలులో ఆటంకం



విఠలాపూర్‌లో గొర్రెల యూనిట్ల పంపిణీలో ఎమ్మెల్యే (పాత)

న్యూస్‌టుడే, దామరగిద్ద

ప్రభుత్వం కురుమ, యాదవులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రాయితీపై చేపట్టిన గొర్రెల పంపిణీలో జాప్యం నెలకొంది. ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ గొర్రెల యూనిట్లు మంజూరు చేసింది. నియోజవర్గంలో నాలుగు మండలాలకు కలిపి మొత్తం 7,659 గొర్రెల యూనిట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. కానీ అధికారులు ఇప్పటి వరకు 938 యూనిట్లు మాత్రమే పంపిణీ చేశారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం మొత్తం గొర్రెల యూనిట్‌కు రూ.లక్షా 25 వేలు కాగా ఇందులో ప్రభుత్వం 75శాతం రాయితీ 93750 కాగా ఇందులో లబ్ధిదారు వాటా రూ.31,250 చెల్లిస్తే 20 గొర్రెలు ఒక పొట్టేలు అందజేస్తారు. ప్రభుత్వం పెద్దఎత్తున రాయితీ గొర్రెలు పంపిణీ చేస్తుందని ప్రచారం జోరుగా సాగటంతో విక్రయదారులు రూ.వేయి నుంచి రెండు వేలు అధికంగా చెబుతుండటంతో కొనుగోలులో ఇబ్బంది ఏర్పడుతోంది. ఇలా పలు కారణాలతో ఇబ్బంది ఏర్పడుతూ కొనుగోలులో జాప్యం నెలకొంది. ఇలాంటి పరిస్థితిలో గొర్రెల పంపిణీ ఎప్పటికి పూర్తవుతుందో అంతుపట్టని పరిస్థితి నెలకొంది.

మండలాల వారీగా పరిస్థితి ఇలా..

మండలం	మంజూరైన యూనిట్లు	పంపిణీ చేసిన యూనిట్లు
దామరగిద్ద	2011	131
నారాయణపేట	2430	95
ధన్వాడ	1700	165
కోయిలకొండ	1518	547
మొత్తం	**7,659**	**938**

అందరికీ పంపిణీ చేస్తాం..

సరైన గొర్రెలు లభించకపోవడంతో జాప్యం నెలకొంది. పెద్దవయస్సు గొర్రెలు చూపిస్తుండటంతో పాటు అధిక ధర చెప్పటం కొంత ఇబ్బంది అవుతోంది. సాధ్యమైనంత వరకు కొనుగోలు చేసి అందరికీ పంపిణీ చేస్తాం.

- అనిరుధ్ ఆచార్య, దామరగిద్ద

భూపట్టా ధ్రువపత్రాలు అందజేయాలని వినతి

అమ్మిరెడ్డిపల్లి (నారాయణపేట గ్రామీణం), న్యూస్‌టుడే : మండలంలోని అమ్మిరెడ్డిపల్లిలోని సర్వే నంబర్ 146లో భూమిని కొన్నేళ్లుగా దళిత రైతులు సాగు చేసుకుంటున్నారని, వారికి పట్టా ధ్రువపత్రాలు అందజేయాలని కోరుతూ మంగళవారం ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో ఉప కలెక్టర్ కార్యాలయ ఏవో యతిరాజకు వినతిపత్రం అందజేశారు. నలభై ఏళ్లుగా 18 మంది రైతులు ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్నా పట్టాలు మాత్రం ఇవ్వలేదని సంఘం నాయకులు ఏవోకు వివరించారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి సాయికుమార్, ఇఫ్టూ జిల్లా కోశాధికారి నర్సింహా, నరేష్, నర్సింహులు పాల్గొన్నారు.

కొనుగోళ్లు వేగవంతం చేయాలి

నారాయణపేట, న్యూస్‌టుడే : నారాయణపేట డివిజన్‌లో కంది కొనుగోలు కేంద్రాలను పెంచాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక యార్డులోని హాకా కంది కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన హాకా డీఎం మూర్తితో కంది కొనుగోళ్లపై చర్చించారు. రైతుల నుంచి కందుల కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. ప్రస్తుతం కొనసాగిస్తున్న టోకెన్ల పద్ధతితో రైతులకు చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. అవసరమైతే కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచి రైతులు కంది బస్తాలను తెచ్చిన వెంటనే కొనుగోలు చేసి పంపించాలని కోరారు. యార్డులోని కమీషన్ ఏజెంట్లు రైతులతో కందులను తక్కువ ధరకు కొని, మరుసటి రోజు హాకాకు విక్రయించి రైతులను నిలువుదోపిడి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, సీపీఎం నాయకులు బల్‌రాం, అంజిలయ్యగౌడ్, బాలప్ప, కాశప్ప, దస్తప్ప, బలరామకిసాన్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివవీర్‌రెడ్డి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా మైసమ్మ జాతర



బోనాల ఊరేగింపు



అలంకరణలో అమ్మవారు

దామరగిద్ద, న్యూస్‌టుడే : మండల కేంద్రంలో మైసమ్మదేవత జాతర ఉత్సవాలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బాబు, కార్యదర్శి వెంకటప్ప, ఉపాధ్యక్షుడు హన్మంతు ఆధ్వర్యంలో జాతర ఉత్సవాల్లో ఉదయం కలశ పూజ, గణపతి, గౌరి పూజ, పంచామృత అభిషేకం, అలంకరణ అష్టోత్తరం, నైవేద్యం హారతి వితరణ, అనంతరం జల్దిబిందె ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం మహిళలు బోనాల ఊరేగింపుతో వచ్చి మైసమ్మ దేవత ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ జాతర ఉత్సవాల్లో ఆలయ కమిటీ సలహాదారులు బి. నర్సప్ప, ఇంజినీరు గజలప్ప, పూజారి ఆనంద్, మాణిక్యప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాయత్రి హోమం

కోయిలకొండ, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని ఉప్పుగుట్ట రూపరహిత అహింసయోగి మాత మాణికేశ్వరి ఆశ్రమంలో కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని సామూహిక గాయత్రి యజ్ఞం నిర్వహించారు. ప్రజలు జీవహింస చేయరాదని దైవనామ స్మరణ చేయాలని తద్వారా మనసుకు ప్రశాంతత, మోక్షం లభిస్తుందన్నారు. మానవులు అసూయ, ద్వేషాలను మరిచి సుఖశాంతులతో ఉండాలని యజ్ఞం ఉద్దేశమని పేర్కొన్నారు. అంతకు ముందు మాతకు పాదపూజ, ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యజ్ఞంలో వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. ఆదిహనుమాన్ దేవాలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం చేశారు.

కొనుగోలు కేంద్రంలో చేతివాటం

నారాయణపేట, న్యూస్‌టుడే : పేట మార్కెట్ యార్డులోని హాకా కందుల కొనుగోలు కేంద్రంలో కొందరు హమాలీలు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. మంగళవారం సాయంత్రం కొనుగోలు కేంద్రంలో నుంచి ఓ హమాలీ రైతుల నుంచి తీసుకున్న కందులను విక్రయించారు. మొత్తం అయిదుగురు ఉన్నామని, రైతులను అడిగి తీసుకున్నామని, సారోళ్లు కూడా ఎవరూ చూడకుండా అమ్ముకోమని చెప్పారని ఆ హమాలీ బహిరంగంగానే చెప్పడం గమనార్హం. గతేడాది సైతం మార్క్‌ఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన కందుల కొనుగోలు కేంద్రంలో హమాలీలు చేతివాటం ప్రదర్శించి పట్టుబడ్డారు. అప్పట్లో ఈ విషయంలో ఇద్దరు హమాలీలపై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. తాజాగా హాకా కొనుగోలు కేంద్రంలోనూ ఈ తంతు కొనసాగుతుండగా, అడ్డుకోవాల్సిన అధికారులే మిన్నకుండిపోవడం విడ్డూరంగా ఉంది. గత సంవత్సరం మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రంలో మార్కెట్ ఛైర్మన్ బండి వేణుగోపాల్ తిష్టవేసి ఇలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కాని మార్కెట్‌ఛైర్మన్‌కు రోడ్డు ప్రమాదంలో గాయాలు కావడంతో హాకా కొనుగోలు కేంద్రంలో పర్యవేక్షణ కరవైనట్లు కొట్టిచ్చినట్లు కనిపిస్తోంది.

కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

ధన్వాడ, న్యూస్‌టుడే : ధన్వాడ సింగిల్ విండోలోని కందుల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం నాఫెడ్ హైదరాబాద్ శాఖకు చెందిన డిప్యూటీ మేనేజరు వినయ్‌కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లాలో మిగతా కొనుగోలు కేంద్రాల్లో కంటే ధన్వాడలోనే ఎక్కువగా కందుల సేకరణ జరుగుతోంది. దీనికి గల కారణాలను తెలుసుకునేందుకు ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటి వరకు దన్వాడలో 830 మెట్రిక్ టన్నుల కందుల్ని సేకరించారని ఆయన చెప్పారు. విండో అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, స్థానిక ముఖ్య కార్యనిర్వహణాధికారి వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద : మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం ఆవరణలో మంగళవారం 540 బస్తాలు కందుల కొనుగోలు చేశామని హాకా మేనేజర్ గోవర్ధన్‌రెడ్డి చెప్పారు.



కందులను పరిశీలిస్తున్న వినయ్‌కుమార్ తదితరులు

రైతులు తేమ శాతం 12 ఉండేలా నాణ్యమైన కందులు తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర రూ.5,450 పొందాలన్నారు. ప్రైవేటులో విక్రయించకుండా కేంద్రంలో విక్రయించాలన్నారు.

పీఆర్టీయూ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

ధన్వాడ, న్యూస్‌టుడే : ధన్వాడ పీఆర్టీయూ సంఘం అధ్వర్యంలో మంగళవారం ఎమ్మార్సీ భవనంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. జడ్పీటీసీ కవిత, ఎంపీపీ శశికళ, వైస్ ఎంపీపీ రాంచంద్రయ్య, సర్పంచి ఇందిర, దన్వాడ, ఎంఈవో సంగీత, మరికల్ పీఆర్టీయూ అధ్యక్షుడు కిష్టయ్య, తిమ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి రవికుమార్, మాజీ కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా నాయకులు బాల్‌రాజు, శ్రీధర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు. ముందుగా కొత్త ఏడాది కేక్‌ను కోసి కాలమానిని ఆవిష్కరించారు.



కేక్ కోస్తున్న ప్రజాప్రతినిధులు, సంఘం నేతలు

మరికల్ : సర్కారు బడుల్లో ప్రవేట్‌కు దీటుగా బోధించి ప్రభుత్వ బడులను పరిరక్షించుకోవాలని ధన్వాడ జడ్పీటీసీ సభ్యురాలు కవిత, ఎంపీపీ శశికళ కోరారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మరికల్ మండల పీఆర్టీయూ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కాలమానిని ఆవిష్కరించారు. అంతకు ముందు కొత్త ఆంగ్ల సంవత్సరాది వేడుకలను పురస్కరించుకుని కేకును కోశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంఈవో మధుసూదన్‌రెడ్డి, బాలికల హెచ్‌ఎం అపర్ణ, పీఆర్టీయూ అధ్యక్షుడు తిమ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి వీరబద్రప్ప, హెచ్‌ఎం వెంకట్రామారెడ్డి, ఉపాధ్యాయులు సదన్‌రావు, భాస్కర్, నవీన్‌గౌడ్, లక్ష్మయ్య ఉన్నారు.

ఎన్నికల సన్నాహక సమావేశంలో పేట నేతలు

నారాయణపేట, న్యూస్‌టుడే : ఇటీవల జరిగిన గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికల మాదిరిగానే వచ్చే ఎన్నికల్లో కర్ణాటకలోనూ భాజపా ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని భాజపా నేత నాగూరావునామాజీ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని భాజపా కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు అధ్యక్షతన జరిగిన కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్య నాయకుల సమావేశంలో నాగురావు నామాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం రాత్రి న్యూస్‌టుడేతో మాట్లాడుతూ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు మూడు రాష్ట్రాలకు చెంది పార్టీ ముఖ్య నాయకులతో కర్ణాటక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారని తెలిపారు.

పాఠశాల వివరాల ఆన్‌లైన్ నమోదు సులభతరం

నారాయణపేట గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రభుత్వం సర్వ శిక్ష అభియాన్ ద్వారా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు నెట్ సౌకర్యం కల్పించేందుకుగాను జియో వైఫే మోడమ్‌లను అందజేయడంతో పాఠశాల వివరాల ఆన్‌లైన్ నమోదు సులభతరం అవుతుందని ఎంఈవో రాములు అన్నారు. సర్వశిక్ష అభియాన్ మంజూరు చేసిన వైఫే మోడమ్‌లను మంగళవారం ఎంఈవో రాములు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలన్నింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. నెట్ సౌకర్యం లేకపోవడంతో ఉపాధ్యాయులు పాఠశాలకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ఇబ్బందులు పడుతుండేవారని, దీనివల్ల ఆలస్యంగా పనులు జరిగేవన్నారు. నెట్ సౌకర్యం అందించడంతో ఈ లర్నింగ్ పాఠాలు అందించడంతోపాటు ఇతర ఇబ్బందులు తొలగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం సుజాత, సీఆర్పీలు ఆరీఫ్ అహ్మద్,కరుణాకర్, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

బలవంతంగా భూములు లాక్కొంటే ఉద్యమిస్తాం



నిర్వాసితుల సదస్సులో మాట్లాడుతున్న నంద్యాల నర్సింహారెడ్డి

- 2013 చట్ట ప్రకారం భూ సేకరణ చేయాలి
- సీపీఎం నేత, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి

గోకారం(చారకొండ), న్యూస్‌టుడే : జలాశయాల నిర్మాణం పేరుతో ప్రభుత్వం రైతుల భూములను బలవంతంగా తీసుకొంటోందని, ఇలా చేస్తే ఉద్యమాలు చేపడతామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి హెచ్చరించారు. మంగళవారం నాగర్‌కర్నూలు జిల్లా చారకొండ మండలం గోకారంలో డిండి ఎత్తిపోతల పథకం నిర్వాసితులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోకారం జలాశయం కింద 900 ఎకరాలు, వెల్దండ మండలం ఎర్రవెల్లి, ఎర్రవెల్లి తండా శివారులో మరో 550 ఎకరాలను పూర్తిగా ముంచి, ఇతర ప్రాంతాలకు సాగునీరు తరలించడం అన్యాయమని అన్నారు. గ్రామ సభలు నిర్వహించకుండా, తీర్మానం చేయకుండా, కనీసం రైతులకు సమాచారం ఇవ్వకుండా భూములు సేకరించడం సరికాదని అన్నారు. రైతుల వద్ద ఉన్న కొద్ది భూములు కూడా తీసుకొని, వారిని గ్రామాల నుంచి తరలించేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతుల నుంచి భూములు సేకరించాలని, భూమికి భూమి, ఇంటికో ఉద్యోగం, ఇంటికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచి గోజ రెడ్యానాయక్, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మమ్మ, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మానాయక్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి, నాయకులు ఆంజనేయులు, మల్లేశ్, బాలస్వామి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు 24 గంటల విద్యుత్తు చరిత్రాత్మక నిర్ణయం


రైతులతో మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి

మొజర్ల(పెద్దమందడి), న్యూస్‌టుడే : తెలంగాణకు 24 గంటలపాటు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేయడం చరిత్రాత్మక నిర్ణయమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని మొజర్లలో పల్లె నిద్ర చేసి మంగళవారం గ్రామంలో పర్యటించి రైతులతో మాట్లాడారు. గ్రామంలోని చెరువును ఆయన పరిశీలించారు. శంకరసముద్రం కుడి కాలువ నుంచి నీరు పెద్దమందడి, కొత్తకోట, దేవరకద్ర, అడ్డాకుల మండలాల్లోని 10 వేల ఎకరాలకు సాగునీరు అందుతోందని, మధ్యలో గండ్లు కొట్టడంతో చివరి ఆయకట్టుకు నీరందకుండా పోతోందన్నారు. కాలువకు గండ్లు కొట్టకుండా చూడాలని నీటిపారుదలశాఖ ఇంజినీర్లను ఆయన చరవాణిద్వారా ఆదేశించారు. సమైక్యాంధ్ర పాలనలో తెలంగాణ ప్రాంతంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్లక్ష్యానికి గురయ్యాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ నీటిపారుదల ప్రాజెక్టులను అనుకున్న కాలంలోగా పూర్తి చేస్తారన్నారు. వచ్చే వానాకాలం నాటికి వనపర్తి నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని తెలిపారు. బుద్దారం కుడి కాలువ నిర్మాణ పనులు పూర్తయితే పెద్దమందడి మండలంలోని పలు గ్రామాల్లో సాగు, తాగునీటి సమస్య తీరుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దయాకర్, జడ్పీటీసీసభ్యుడు గోపాలకృష్ణ, మద్దిగట్ల ఎంపీటీసీసభ్యుడు సత్యారెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు జగదీశ్వర్‌రెడ్డి, తెరాస నాయకులు రామకృష్ణారెడ్డి, రఘుపతిరెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

నేడు ఆల్ హమాలీ సంఘం జిల్లా మహాసభ

వనపర్తి పట్టణం, న్యూస్‌టుడే : పెబ్బేరు మండలంలోని రంగాపురంలో బుధవారం ఆల్ హమాలీ సంఘం జిల్లా మహాసభ జరుగుతుందని సీఐటీయూ అనుబంధ సంఘం శాస్తా బయో ఫ్యూయల్ ప్రైవేటు లిమిటెడ్ హమాలీ సంఘం ప్రతినిధులు, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండ్ల రాజు, పుట్టా ఆంజనేయులు, నాయకులు బాలయ్య, ఎన్.రాములు తెలిపారు. హమాలీల సమస్యల పరిష్కారానికి చేపట్టబోయే ఈ మహాసభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

30 పోలీసు చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు

వనపర్తి ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని

వనపర్తి : వనపర్తిలో శాంతియుత వాతావరణానికి భంగం కలిగించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీసు పర్యవేక్షణ అధికారిణి రోహిణీ ప్రియదర్శిని మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. జిల్లాలో 30 పోలీసు చట్టం అమల్లో ఉందని, పోలీసుల అనుమతి లేకుండా ఎలాంటి ఊరేగింపులు, సభలు, సమావేశాలు జరపరాదని, మైకులను వినియోగించడం చట్టవిరుద్ధమని తెలిపారు. లేదంటే వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. అమాయక ప్రజలు, ప్రజాస్వామ్య పద్ధతిలో నడుచుకునేవారికి పోలీసుశాఖ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. పూర్తిస్థాయిలో వారికి సహాయపడుతుందని, అనాగరిక చర్యలు, గొడవలకు దిగి వాతావరణాన్ని కలుషితం చేయరాదని హెచ్చరించారు. జిల్లాలో పోలీసు బలగాల బందోబస్తుతోపాటు ప్రత్యేక పోలీసుల నిఘా నిరంతరం ఉంటుందన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిగురించి సమాచారాన్ని సమీపంలోని పోలీసులకు వెంటనే అందించాలని ఆమె సూచించారు.

ఏఎస్సైకి పోలీసు సేవా పతకం


ఏఎస్సై ఆవంచ కృష్ణయ్య

ఉప్పునుంతల : ఇటీవలే ఏఎస్సైగా పదోన్నతి పొందిన ఆవంచ కృష్ణయ్య నాగర్‌కర్నూలు జిల్లా నుంచి పోలీస్ సేవా పతకానికి ఎంపికయ్యారు. ఉప్పునుంతల ఠాణాలో పనిచేస్తున్న ఆయనను కొంతకాలంగా జిల్లా ఎస్పీ కంట్రోలుకు అటాచ్ చేశారు. అక్కడ కోర్టు లైజన్ అధికారిగా విధులను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు గతంలో ఆయన చేసిన కోర్టు విధుల్లోనూ బాగా పనిచేయడంతో పోలీస్ ఉన్నతాధికారులు సేవా పతకానికి ఎంపిక చేశారు. సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టించడంలో ఆయన చూపిన చొరవ, ఫ్రెండ్లీ పోలీసింగ్‌లోనూ ప్రజలతో మమేకమయిన తీరుతో ఆయనకు ఈ పతకం వరించింది. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం రోజున ఆయన పతకం అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మోహన్‌బాబు, పోలీస్ సిబ్బంది మంగళవారం ఆయనకు అభినందనలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే టీమాస్ లక్ష్యం



మాట్లాడుతున్న దేవేందర్

వనపర్తి పట్టణం, న్యూస్‌టుడే : ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంఘం ఉద్యమాలను చేపడుతోందని తెలంగాణ ప్రజాసంఘాల ఐక్య వేదిక(టీమాస్) జిల్లా కన్వీనర్ దేవేందర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సంఘం నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓబీసీ వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతర ఉద్యమాలను చేపడుతూ ప్రజాచైతన్యం తీసుకొస్తున్నామన్నారు. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జనంలోకి టీమాస్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగే సంఘం జనంలోకి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కురుమయ్య, రాములు, రమేశ్, పుట్టా ఆంజనేయులు, ఎన్.రాములు పాల్గొన్నారు.

వేసవి సెలవుల్లోనే హేతుబద్ధీకరణ చేపట్టాలి / పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్


సమావేశంలో మాట్లాడుతున్న పీఆర్టీయూ నేతలు

ఉప్పునుంతల, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఉపాధ్యాయులు, పాఠశాలల హేతుబద్ధీకరణ చేపడతామని ప్రకటించిందని, విద్యా సంవత్సరం మధ్యలో కాకుండా వేసవి సెలవుల్లో చేపట్టాలని పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.మల్లికార్జున్, రాష్ట్ర కార్యదర్శులు పూజారి పురుషోత్తం, వెంకటేశ్వర్‌రావు కోరారు. నాగర్‌కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. విద్యా సంవత్సరం మధ్యలో హేతుబద్ధీకరణ చేపట్టడం ద్వారా ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలుగుతాయన్నారు. దీనిలో ఏజెన్సీ ప్రాంతాలకు, చెంచుపెంటలకు, ఉర్దూ మాధ్యమాలకు మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ కమిషన్‌ను ఈ నెలలోనే ఏర్పాటు చేసి, ఐఆర్ ప్రకటించి జులై వరకు పీఆర్సీ అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉప విద్యాధికారుల పోస్టులను పునరుద్ధరించాలని అన్నారు. పాఠశాలల్లో చిన్న విషయాలకు డీఈవో ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం సరికాదన్నారు. ఉపాధ్యాయులు తప్పిదాలు చేస్తే శ్రీముఖాలు, షోకాజులు ఇచ్చి తర్వాత కూడా పద్ధతి మారకపోతే చర్యలు తీసుకోవాలని, ఎలాంటి హెచ్చరికలు లేకుండానే సస్పెండ్ చేయడం తగదన్నారు. సమావేశంలో సంఘం నేతలు జగదీశ్వర్‌రెడ్డి, విజయ్‌కుమార్, ఎన్.నర్సింహారెడ్డి, సుమిత్రా బాయి, రాంచంద్రారెడ్డి, బస్వయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పులుల గణన / ఎఫ్‌డీ వినోద్‌కుమార్



ఉప్పునుంతల(బికె) అటవీ ప్రాంతంలో సిబ్బందితో మాట్లాడుతున్న ఎఫ్‌డీ

అమ్రాబాద్, న్యూస్‌టుడే : నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్ అభయారణ్య ప్రాంతంలో పెద్ద పులుల గణన కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అటవీశాఖ క్షేత్ర సంచాలకులు (సీఎఫ్) వినోద్‌కుమార్ సూచించారు. ఈ నెల 22 నుంచి వారం రోజులపాటు టైగర్ రిజర్వుడు ప్రాంతంలో నిర్వహించనున్న పెద్ద పులుల గణనకు సంబంధించి క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులు పరిశీలించేందుకు మంగళవారం అమ్రాబాద్ మండలంలోని ఉప్పునుంతల (బీకే), అమ్రాబాద్ బీట్‌లను సందర్శించారు. అఖిల భారత స్థాయిలో నాలుగేళ్లకు ఒకసారి పెద్ద పులుల గణన నిర్వహిస్తారని చెప్పారు. పులుల గణన కోసం ఏర్పాటు చేసే కాలిబాటలను, శాకాహార జంతువుల గణన కోసం లోతట్టు ప్రాంతంలో ఏర్పాటు చేసే ట్రాన్సెక్ట్ లైన్లను పరిశీలించారు. కాలిబాటలను సరిచేయాలని కొన్ని సూచనలు చేసి, మిగతా ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అమ్రాబాద్‌లోని రేంజ్ కార్యాలయాన్ని పరిశీలించారు. భవనాన్ని ఆధునీకరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారికి సూచించారు. కార్యక్రమంలో అమ్రాబాద్ అటవీ డివిజన్ అధికారి వెంకటేశ్వర్లు, రేంజ్ అధికారి ప్రభాకర్, డీఆర్వో లక్ష్మీకాంత్, ఎస్ఓ మల్లేష్, ఎఫ్‌బీవోలు శివ, నాగేష్ పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణులకు రెండు పడక గదుల ఇళ్లు ఇవ్వాలి

సంఘం జిల్లా అధ్యక్షుడు మాందాపురం కృష్ణయ్య

జంగమాయపల్లి(పెద్దమందడి), న్యూస్‌టుడే : జిల్లాలోని నాయీబ్రాహ్మణులకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెండు పడక గదుల ఇళ్లు ఇవ్వాలని జిల్లా నాయీబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షుడు మాందాపురం కృష్ణయ్య కోరారు. మంగళవారం జంగమాయపల్లిలో సంఘం మండల సమావేశం జరిగింది. అలాగే నాయీబ్రాహ్మణులకు అర్హులైన వారికి పింఛను సౌకర్యమూ కల్పించాలని కోరారు. ఇతరత్రా సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. సమావేశంలో సంఘం జిల్లా, మండల నాయకులు వెంకటేశ్, రమేశ్, పాండు, శ్రీనివాసులు, విశ్వనాథం, సత్యం, వెంకటస్వామి, నిరంజన్, నర్సింహ, చంద్రమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సంఘం జిల్లా అధ్యక్షుడితోపాటు మండల కార్యవర్గసభ్యులను ఈ సందర్భంగా సన్మానించారు.


నాయీబ్రాహ్మణ సేవాసంఘం నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

ఉమ్మడి జిల్లాలో వివిధ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రూ.30 లక్షల కంటే ఎక్కువ మొత్తంలో లావాదేవీలు జరిగిన వివరాలు ఇలా..


సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం	నమోదైన దస్తావేజులు
మహబూబ్‌నగర్	540
గద్వాల	131
జడ్చర్ల	74
ఆత్మకూర్	74
కల్వకుర్తి	69
ఆత్మకూర్	52
వనపర్తి	37
నాగర్ కర్నూల్	30
అచ్చంపేట	15

● కొల్లాపూర్‌లో 12, నారాయణపేటలో 2, మక్తల్‌లో 1 దస్తావేజు నమోదయ్యాయి

స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా చర, స్థిరాస్తులకు సంబంధించిన లావాదేవీలపై ఆదాయ పన్ను శాఖ దృష్టి సారించింది. క్రయ విక్రయాల్లో రూ. 30 లక్షల కంటే ఎక్కువ ఆదాయం కల ఆస్తులపై ఆరా తీయనుంది. ఈ మేరకు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 2016-17 ఏడాదికి సంబంధించిన పూర్తి వివరాలను తమకు కావాలని రిజిస్ట్రేషన్లకు ఐటీ శాఖ కోరింది. దీంతో ఆయా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో గతేడాదికి సంబంధించిన పూర్తి వివరాలను ఇటీవల జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి రాష్ట్ర కార్యాలయానికి పంపించారు. ఆస్తులు కొనుగోలు చేసినవారితోపాటు అమ్మిన వారి వివరాలను సమగ్రంగా సేకరించారు. ఆస్తులను అమ్మినవారు ఆదాయ పన్ను చెల్లించారా, లేదా కొనుగోలు చేసిన వారు ఎక్కడ నుంచి అంత డబ్బును సేకరించారు, రుణం తీసుకున్నారా.. లేదా తమ సొంత డబ్బును వినియోగించారా, ఆదాయపన్ను చెల్లించారా.. లేదా ఇతరులా అనే అంశాలపై ఐటీ శాఖ దృష్టి పెట్టనుంది.

● రూ.30 లక్షలు పైబడిన లావాదేవీలపై నజర్

● అంత ఆదాయం ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై ఆరా



రిజిస్ట్రేషన్లపై ఐటీ శాఖ కన్ను



మహబూబ్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు చేస్తున్న సబ్ రిజిస్ట్రార్లు

న్యూస్‌టుడే, పాలమూరు

గతేడాదికి సంబంధించిన విలువ ఎక్కువున్న లావాదేవీల దస్తావేజులను ఈ నెల 15 వరకు రాష్ట్ర కార్యాలయానికి పంపించాలని స్టాంపులు- రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ జిల్లా రిజిస్ట్రార్‌కు ఉత్తర్వులను జారీ చేశారు. కాని దీనిపై నాలుగు జిల్లాల్లోని సబ్ రిజిస్ట్రార్లు సకాలంలో దస్తావేజుల వివరాలను ఐటీకి పంపించలేదు. దీంతో రిజిస్ట్రేషన్ల శాఖ జిల్లా రిజిస్ట్రార్‌తోపాటు సబ్ రిజిస్ట్రార్లపై ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు రాష్ట్ర కార్యాలయానికి జిల్లా నుంచి తగిన సమాచారాన్ని పంపించారు. అయితే నిర్ణీత గడువులోగా సమాచారాన్ని పంపక పోవడం వల్ల సబ్ రిజిస్ట్రార్లపై జరిమానాలను విధించారు. రోజుకు రూ.వంద చొప్పున జరిమానాలను విధించగా, సబ్ రిజిస్ట్రార్ల సంఘం నాయకులు డీఐజీని కలిసి తమపై విధించిన జరిమానాలను ఉపసంహరించాలని వినతి పత్రాన్ని అందించారు. దీనిపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

సమాచారాన్ని రాష్ట్ర కార్యాలయానికి పంపించాం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రూ.30లక్షల కంటే ఎక్కువ విలువున్న లావాదేవీల వివరాలను రాష్ట్ర కార్యాలయానికి నివేదికను సమర్పించాం. ఎక్కువ ఖరీదైన భూములు, ఇళ్లు, ఫ్లాట్లు, తదితర వాటి గురించి వారు విచారణ చేస్తారు. లావాదేవీలపై తగిన ఆధారాలను సేకరించి తద్వారా వారు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించే అవకాశాలు ఉన్నాయి.

- మల్లారెడ్డి, జిల్లా స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ఉమ్మడి జిల్లా అధికారి

పట్నంబాటతో పెరుగుతున్న విలువ..

ఉమ్మడి జిల్లాలో పట్టణీకరణ పెరుగుతోంది. ప్రధానంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో అనేక బహుళ అంతస్తుల ఇంటి నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇందులో ఉన్న ఫ్లాట్ల ధరలు రూ.25 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు వీటిని కొనుగోలు చేస్తున్నారు. విదేశాల్లో ఉన్నవారు కూడా ఈ ఫ్లాట్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. పిల్లల చదువుల కోసం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారు కూడా పట్నం బాట పడుతున్నారు. దీంతో వారు కూడా ఫ్లాట్లు కొనుగోలు చేసి ఉండడంపై దృష్టి పెడుతున్నారు. మహబూబ్‌నగర్‌తోపాటు హైదరాబాద్‌కు దగ్గరగా ఉన్న జడ్చర్ల, కల్వకుర్తి, కర్నూల్‌కు దగ్గరగా ఉన్న గద్వాలలో కూడా బహుళ అంతస్తుల నిర్మాణాలు, ఫ్లాట్ల క్రయవిక్రయాలు పెరిగాయి.

వైద్యమండలి బిల్లు అప్రజాస్వామికం : ఐఎంఏ

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం వైద్య వృత్తి ప్రమాణాలను దెబ్బ తీసేవిధంగా అప్రజాస్వామికంగా వైద్య మండలి బిల్లును రూపొందించిందని ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డా.రాంమోహన్ ఆరోపించారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లో మధ్యాహ్నం వరకు ఓపీ సేవలను నిలిపివేసిన వైద్యులు అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో డా.రాంమోహన్ మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను తీసివేసి నేషనల్ మెడికల్ కౌన్సిల్‌ను తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం బిల్లును తీసుకు వస్తోందని అన్నారు. దీని కారణంగా నామినేట్ పోస్టుల్లో వైద్యులు కాని వారు ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉందని చెప్పారు. దీంతో వైద్యులపై వారి పెత్తనం పెరుగుతుందని, ప్రజలకు అందించే మెరుగైన వైద్య సేవలకు అవాంతరాలు ఏర్పాడుతాయని అన్నారు. బిల్లులో సవరణలు చేయాలని ఐఎంఏ తరపున ఆందోళనలు చేస్తున్నప్పటికి ప్రభుత్వం పట్టించుకోకుండా బిల్లును చర్చించేందుకు ముందుకు తీసుకు వచ్చిందని చెప్పారు. దేశవ్యాప్తంగా ఐఎంఏ ఆందోళనల నేపథ్యంలో వెనక్కి తగ్గి స్టాండింగ్ కమిటీకి బిల్లును పంపించిందని అన్నారు. అయిదు సంవత్సరాలు ఎంబీబీఎస్‌తోపాటు హౌస్‌సర్జన్‌గా సేవలు అందించిన తర్వాత ప్రాక్టీస్ చేసుకునేందుకు వైద్య విశ్వవిద్యాలయాలు అనుమతులు ఇస్తుండగా, హోమియోపతి చదివిన వారికి ఒక ఏడాది పాటు శిక్షణ ఇచ్చి ఎంబీబీఎస్ వైద్యులు అందించే వైద్య సేవలను అందించేందుకు అనుమతి ఇవ్వడం సరికాదని చెప్పారు. కేంద్రం దిగి వచ్చే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని అన్నారు. సమావేశంలో ఐఎంఏ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.సంపత్, సభ్యురాలు డా.ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

డీజీపీ పర్యటన ఏర్పాట్లలో అధికారులు

మహబూబ్‌నగర్ (నేరవిభాగం) : జిల్లాలో త్వరలో రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డి పర్యటించనున్నారు. ఈ మేరకు పోలీసు అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. పాత ఎస్పీ కార్యాలయానికి అధికారులు రంగులు వేయిస్తున్నారు. దీంతోపాటు ఈ-లెర్నింగ్ కేంద్రం, కమాండ్ కంట్రోల్ గదులను సైతం డీజీపీ చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. డీజీపీ హెలికాప్టర్‌లో జిల్లాకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో డీఎస్పీ భాస్కర్ మంగళవారం పరిశీలించారు. ఇప్పటి వరకు ఆయన పర్యటనపై ఎలాంటి స్పష్టత రాలేదు. అయితే రెండు మూడు రోజుల్లో పర్యటన ఉంటుందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.

ప్రాజెక్టులకు రూ.192 కోట్లు అవసరం : కలెక్టర్

మహబూబ్‌నగర్ అర్బన్ : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం భూ సేకరణ, పరిహారం చెల్లింపునకు గాను పాలమూరుకు రూ.192 కోట్లు అవసరమని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ రాష్ట్ర అధికారులకు నివేదించారు. రాష్ట్ర నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్‌కే. జోషి మంగళవారం రాష్ట్ర నీటిపారుదలశాఖ ఇంజనీర్ ఇన్ ఛీఫ్ మురళీధర్‌తో కలిసి జిల్లా అధికారులతో దూరదృశ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి చివరి నాటికి పాలమూరు ఎత్తిపోతల పథకానికి సంబంధించిన భూ సేకరణ వందశాతం పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈఈలు భూపాల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రంగారెడ్డి, రాంప్రసాద్, రవీంద్రకిషన్, మధు, బాలకృష్ణ, కలెక్టరేట్ జీ-విభాగం పర్యవేక్షకుడు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ పొందిన సిబ్బందితో ఎస్పీ, అదనపు ఎస్పీ తదితరులు

సామాజిక సేవలో పాల్గొనండి

మహబూబ్‌నగర్ (నేరవిభాగం), న్యూస్‌టుడే : పోలీసు శాఖలో సీనియర్లు చక్కటి సేవలు అందించారని, అలాంటి వారి సేవలను కోల్పోవడం శాఖకు వెలితియేనని జిల్లా ఎస్పీ డా.బి.అనురాధ తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐ దేశియానాయక్, హెడ్‌కానిస్టేబుల్ సిరాజుద్దీన్‌లను ఎస్పీ సన్మానించారు. తక్కువ స్థాయిలో సదుపాయాలు ఉన్న సమయంలో శాఖకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా పని చేశారని అన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబానికి సమయం ఇవ్వడంతోపాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. అవసరమైన సందర్భాల్లో సీనియర్ల సేవలను వినియోగించుకుంటామని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ గిరిబాబు, పీఆర్వో మన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

● విశ్రాంత పోలీసు అధికారుల సంఘం నాయకులు ఎస్పీని మంగళవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సంఘం నాయకులతో కలిసి ఎస్పీ కేక్ కోశారు. విశ్రాంత పోలీసు అధికారుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యం ఇస్తానని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ భాస్కర్, విశ్రాంత ఉద్యోగులు సాయిరెడ్డి, రాజయ్య, కృష్ణుడు, రాఘవరెడ్డి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా.. గురుకుల విద్యార్థులకు ఆరోగ్య పరిశుభ్రత కిట్‌లు



విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసే వస్తువులు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : జిల్లాలోని కేజీబీవీ.. గురుకుల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య పరిశుభ్రత కిట్‌లు అందజేస్తోంది. ప్రస్తుతం విద్యార్థులకు ప్రతి నెలా రూ.100 కాస్మోటిక్ ఛార్జీలను ఇస్తుంది. దీని స్థానంలో ప్రతి మూడు నెలలకోసారి ఆరోగ్య పరిశుభ్రత కిట్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. అందులో విద్యార్థులకు అవసరమైన అన్ని వస్తువులను ఇస్తున్నారు. నాలుగు సబ్బులు, రెండు దుస్తులు ఉతికే సబ్బులు, పౌడర్, టూత్‌బ్రష్, పేస్ట్, నాలుక శుభ్రం చేసే పరికరం, 24 షాంపులు, నూనె, బొట్టు, రెండు మీటర్ల రిబ్బన్, రబ్బర్ బ్రాండ్లు నాప్‌కిన్లు, హ్యాండ్‌వాష్, దోమల బెడద తగ్గించేందుకు ఎలక్ట్రికల్ పరికరాన్ని ఇస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో కిట్‌ల రూపంలో వస్తువులను ఇస్తున్నారు. ప్రస్తుతం ఇస్తున్న కిట్‌లతో పోలిస్తే ప్రభుత్వం నుంచి సరఫరా అవుతున్న కిట్లు సరిగ్గా లేవని అధికారులు గుర్తించారు. రాష్ట్ర విద్యా శాఖ సంచాలకులు కిషన్‌తో మాట్లాడి పాత కిట్‌లనే సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని భావిస్తున్నారు. త్వరలోనే కిట్‌ల విషయంలో ఓ నిర్ణయం తీసుకునేందుకు అవకాశం ఉంది. ప్రభుత్వం తరపున ఇస్తున్న నేపథ్యంలో బుధవారం లాంఛనంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి డా.లక్ష్మారెడ్డి చేతుల మీదుగా కిట్‌లను రాజాపూర్‌లో విద్యార్థులకు అందించనున్నారు.

పక్షికింత ధాన్యం.. పశువుకింత గ్రాసం.. మనిషికింత సాయం.. జీవితాన్ని సార్థకం చేసుకోవటానికి చేయాల్సిన పనులివే.. నిజమైన సంతృప్తిని ఇచ్చే కార్యాలివే.. తమవంతుగా సమాజానికి ఏదైనా చేయాలని ఆలోచించిన అయిజ పట్టణానికి చెందిన ఈ సోదరులు ఇదే పనిచేస్తున్నారు. విద్య, ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ వాటిలో సంతృప్తి వెతుక్కుంటున్నారు.

- న్యూస్‌టుడే, అయిజ

సేవలో సంతృప్తి

- విద్యార్థులు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు బాసట
- ఆదర్శంగా నిలుస్తున్న అయిజ సోదరులు



కంప్యూటర్లను అందిస్తున్న అప్పా ఫౌండేషన్ ఛైర్మన్ మల్లికార్జున్

అయిజకు చెందిన చెందిన సోదరులు మల్లికార్జున్, వీరశైవ సమాజం మండల అధ్యక్షుడు బస్వరాజ్, న్యాయవాది శ్రీనాథ్, రమేశ్‌లకు సామాజిక సేవ కార్యక్రమాలంటే ఇష్టం. తమ తండ్రి గాండ్ల జగదీశప్ప జ్ఞాపకార్థం అప్పా ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశారు. ఛైర్మన్‌గా మల్లికార్జున్, మిగిలిన ముగ్గురు సభ్యులుగా కొనసాగుతున్నారు. పిల్లల చదువుతోనే పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మారుతాయని నమ్మిన వారు విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. విద్యార్థులకు చేయూత ఇస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నారు. అలాగే దేవాలయాల మండపాల నిర్మాణాలు, తాగునీటి సరఫరా, దుస్తుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు.

- ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తిచేసిన అయిజకు చెందిన మల్లికార్జున్ కుమారుడు నవీన్ ఆర్థిక ఇబ్బందులతో రెండో సంవత్సరం చదువును నిలిపేశాడు. విషయం తెలుసుకున్న అప్పా ఫౌండేషన్ నిర్వాహకులు స్థానిక హరిహర కళాశాలలో చేర్పించి ఖర్చు మొత్తం భరించారు. ఇలా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న విద్యార్థుల సమాచారం తెలుసుకుంటూ చేయూత ఇస్తున్నారు.
- విద్యార్థుల వివరాల నమోదులో ఎదురవుతున్న ఇబ్బందులను ఎంఈవో ద్వారా తెలుసుకుని కంప్యూటర్లను అందించారు. వీరశైవ సమాజం విద్యార్థులకు, కేశవరంలోని యూపీఎస్ తోపాటు పలు బళ్ల విద్యార్థులకు పాఠశాల కిట్లు అందించారు.
- పదో తరగతి విద్యార్థులు సాయంత్రం వేళలో చదువుకునే సమయంలో అర్ధాకలితో ఉండకుండా అల్పాహారం ఏర్పాటు చేశారు. అయిజలో తాగునీటి ఎద్దడిని తీర్చేందుకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేపట్టారు. ముస్లింలకు రంజాన్ వేళలో దుస్తులను పంపిణీ చేస్తున్నారు.
- తూంకుంటలో 16 స్తంభాల బసవేశ్వరస్వామి ఆలయాన్ని పునర్నిర్మించారు. అయిజలోని జములమ్మ ఆలయానికి మండపాన్ని నిర్మించారు. చాకలిపేటలో నిర్మిస్తున్న మడియాళప్ప ఆలయానికి పైకప్పు నిర్మించారు. రాజోలిలోని అడివేశ్వరస్వామి ఆలయానికి స్థలాన్ని విరాళంగా ఇచ్చారు.



అయిజలో విద్యార్థులకు నిఘంటువులను అందజేస్తూ..

- ఏటా 100 మంది విద్యార్థులకు శిక్షణ
- బాదేపల్లి పాఠశాలలో స్ఫూర్తిదాయకం
- రాష్ట్ర, జాతీయ స్థాయి శిబిరాల్లో విద్యార్థుల ప్రతిభ

ఎన్‌సీసీ.. ఆసక్తి జాస్తి

ఎన్‌సీసీ అంటేనే ఆ పాఠశాల విద్యార్థుల్లో ఆసక్తి మెండు.. అవకాశం దొరికితే చాలని వారు ఎదురు చూస్తుంటారు.. క్రమశిక్షణ, ఐక్యమత్యం అలవరిచే ఈ శిక్షణలో చేరడాన్ని గర్వంగా భావిస్తుంటారు.. బాదేపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు..

- న్యూస్‌టుడే, జడ్చర్ల పట్టణం





పాఠశాలలో కవాతు చేస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు



సైన్యంలో చేరుతా : మాది గద్వాల పట్టణం. పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నా. ఎన్‌సీసీ అంటే ఆసక్తితో చేరాను. సైన్యంలో చేరాలన్నది నా లక్ష్యం. అందుకు ఎన్‌సీసీ మార్గంగా ఉపయోగపడుతుందని నా భావన. ఇటీవల తిరుపతిలో నిర్వహించిన జాతీయ ట్రెక్కింగ్ శిబిరంలో పాల్గొని మెలకువలు సాధించాను. పర్వతారోహణ, అటవీ ప్రాంతంలో కాలినడకతో శారీరక సామర్థ్యంపై అవగాహన పెంచుకున్నా. లోపాలు తెలుసుకున్నా. వాటిని అధిగమించి సైన్యంలో చేరడానికి ఇప్పటి నుంచే ప్రయత్నం చేస్తా.

- ఆనంద్




అసోం శిక్షణ శిబిరానికి ఎంపిక : మాది భూత్పూర్ మండలం కొత్తూర్ గ్రామం. తొమ్మిదో తరగతి చదువుతున్న నేను ఎనిమిదో తరగతిలోనే ఎన్‌సీసీలో చేరా. మిలటరీలో చేరాలన్నది నా కోరిక. జనవరి 3 నుంచి 12 వరకు అసోంలో నిర్వహించే జాతీయ స్థాయి ఎన్‌సీసీ శిబిరానికి ఎంపికయ్యా. గ్రామీణ ప్రాంత విద్యార్థిగా జాతీయ స్థాయి శిబిరంలో అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ శిబిరంలో పలు అంశాలపై పట్టు సాధించి మిలటరీలో చేరాలన్న నా కలకు బాటలు వేసుకుంటా.

-అశోక్

ఉమ్మడి జిల్లాలోనే బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువ. ఏటా 1,350 మంది విద్యార్థులు ఇక్కడ చదువుతుంటారు. ఈ పాఠశాలలో 1964 సంవత్సరంలో ఎన్‌సీసీ ప్రారంభించగా, మొదటి నుంచి ఇక్కడ విద్యార్థులు చేరడానికి ఆసక్తి చూపేవారు. ప్రస్తుతం ఏటా వందమంది విద్యార్థులు చేరుతుండగా రాష్ట్ర, జాతీయస్థాయి శిబిరాలలో కనీసం 10 మంది విద్యార్థులు ప్రతి సంవత్సరం పాలుపంచుకుంటున్నారు.

ఎన్‌సీసీలో శిక్షణలివే: ఎన్‌సీసీలో వార్షిక శిక్షణ శిబిరం, తల్‌సైనిక్, జాతీయ సమైక్యత, జాతీయ సాహస యాత్ర శిబిరం, స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవ శిబిరాలు, ఎన్‌సీసీ డే శిబిరం, ఇంటర్ గ్రూప్ శిబిరం ఉంటాయి. వీటిలో క్యాడెట్స్‌కు డ్రిల్, రైఫిల్ ఫైరింగ్, సాంస్కృతిక, సమాజ సేవా కార్యక్రమాలు, మొక్కలు నాటడం, పరిశుభ్రత నిర్వహణపై అవగాహన కల్పిస్తారు. శిక్షణను బట్టి ధ్రువపత్రాలు అందజేశారు. విద్య, ఉద్యోగ రంగాల్లో అవకాశం లభిస్తుంది.



కాంస్య పతకం సాధించా : మాది జడ్చర్ల మండలం మల్లెబోయిన్‌పల్లి పంచాయతీలోని కొత్త తండా. పదో తరగతి చదువుతున్నా. ప్రాథమిక స్థాయిలోనే ఎన్‌సీసీలో చేరాను. డిసెంబరు 15 నుంచి 24 వరకు వరంగల్ జిల్లాలో నిర్వహించిన జాతీయ స్థాయి సమైక్యత శిబిరంలో పాలుపంచుకున్నాను. శిబిరంలో ఆల్‌రౌండర్‌గా పని చేశాను. ఇతర రాష్ట్రాల క్యాడెట్లతో ఎలా మెలగాలి, ఆచార వ్యవహారాలు, జాతీయ సమైక్యత భావం తదితర అంశాలను నేర్చుకున్నా. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని సత్తా చాటాను. ఈ శిక్షణలో కాంస్య పతకం సాధించాను. సైన్యంలో చేరాలన్న నా కోరికకు ఎన్‌సీసీ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతోంది.

- రాజేశ్‌నాయక్



పరేడ్ కమాండర్‌గా చేశా : మాది జడ్చర్ల పట్టణం. తొమ్మిదో తరగతి చదువుతున్నా. నవంబరు నెలాఖరులో సికింద్రాబాద్ బైసన్ మైదానంలో రాష్ట్ర స్థాయి ఎన్‌సీసీ శిబిరంలో పాల్గొన్నా. ఎన్‌సీసీ డే సందర్భంగా పరేడ్ కమాండర్‌గా పని చేశా. ఫైరింగ్, డ్రిల్‌లో ముందున్నా. క్రమశిక్షణ నేర్పే ఎన్‌సీసీ అంటే నాకెంతో గౌరవం. అందుకే మా సీనియర్ విద్యార్థులను చూసి ఇందులో చేరాను. జాతీయ స్థాయి ఎన్‌సీసీ శిబిరంలో పాల్గొనడమే లక్ష్యంగా శిక్షణ పొందుతున్నా.

- అరుణ్‌కుమార్



జాతీయ స్థాయి శిబిరమే లక్ష్యం : తిమ్మాజిపేట మండలం బావాజీపల్లి మా స్వగ్రామం. తొమ్మిదో తరగతి చదువుతున్నా. ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఎన్‌సీసీ కవాతు చేస్తుంటే చూసి ఆసక్తి కలిగింది. ఉన్నత పాఠశాలలో చేరినప్పుడే ఎన్‌సీసీ కావాలని అడిగాను. పాఠశాల స్థాయిలో వివిధ శిబిరాల్లో పాల్గొంటున్నా. నవంబర్‌లో సికింద్రాబాద్‌లో నిర్వహించిన ఎన్‌సీసీ రాష్ట్ర స్థాయి శిబిరంలో పాల్గొన్నా. కవాతు, ఫైరింగ్, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నా. రాష్ట్ర స్థాయిలో అవకాశం రావడం ఆనందం అనిపించింది. జాతీయ స్థాయిలో రాణించి పాఠశాలకు మంచి పేరు తేస్తాను.

- నరేందర్‌గౌడ్



ఉప్పల్ ఇండోర్ స్టేడియంలో తలపడుతున్న శ్రీరాంసింగ్ రాథోడ్

- జాతీయ స్థాయికి గిరిజన యువకులు
- 8 నుంచి 10 వరకు కోల్‌కతాలో పోటీలు


తైక్వాండోలో నల్లమల చిరుతలు

న్యూస్‌టుడే, అచ్చంపేట

ఒకపక్క చదువు.. మరోపక్క ఆసక్తి ఉన్న తైక్వాండోలో శిక్షణ. ఒక ప్రణాళికాతో సాధన చేసి ప్రతిభ చాటుకుంటున్నారు గిరిజన యువకులు. అచ్చంపేటలోని షిటిరియో కరాటే శిక్షణా కేంద్రంలో చేరి అంచెలంచెలుగా ఎదిగారు. రాష్ట్రస్థాయిలో సత్తాచాటి.. ఈ నెల కోల్‌కతాలో నిర్వహించనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఉన్నత విద్యాభ్యాసం చేసినా ఆసక్తి ఉన్న ఆత్మరక్షణ విద్యను మరచి పోలేదు.

రాష్ట్రస్థాయిలో సత్తాచాటి ..: అచ్చంపేటకు చెందిన యువకులు శ్రీరాంసింగ్ రాథోడ్, రాజునాయక్ తైక్వాండో పోటీల్లో రాణిస్తున్నారు. తైక్వాండో రాష్ట్ర అధ్యక్షుడు టి.బాలరాజు ఆధ్వర్యంలో డిసెంబరు 12న హైదరాబాద్‌లోని ఉప్పల్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటారు. ఇద్దరూ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు కోల్‌కతా ఈడెన్ గార్డెన్ మైదానంలో నిర్వహించనున్న 37వ జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొననున్నారు.

ప్రతిభను చాటిన కూలీ బిడ్డ..



శ్రీరాంసింగ్ రాథోడ్

అచ్చంపేట పట్టణంలోని గోకుల్‌నగర్ కాలనీకి చెందిన దశరథం, బోడమ్మ దంపతులు కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారి కుమారుడు శ్రీరాంసింగ్ రాథోడ్ చిన్నప్పటి నుంచి కరాటేపై ఉన్న ఆసక్తితో శిక్షణ తీసుకుంటున్నాడు. ఒకవైపు చదువుపై ఆసక్తి చూపుతూనే.. తైక్వాండోలో రాణిస్తున్నాడు. డిగ్రీ, బీఎడ్ పూర్తి చేసి ప్రస్తుతం పీజీ చదువుతున్నా.. పేదరికం వెంటాడుతున్నా లక్ష్య సాధనకు అంకిత భావంతో కృషి చేస్తున్నాడు. 2014 నవంబరులో అప్పటి కరీంనగర్ జిల్లా జగిత్యాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నాడు. 2017 మార్చి 27న హైదరాబాద్ కూకట్‌పల్లిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకాన్ని అందుకున్నాడు. డిసెంబరు 12న హైదరాబాద్‌లో తైక్వాండో రాష్ట్ర అధ్యక్షుడు టి.బాల్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభను చాటుకోవడంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ నెల 8 నుంచి 10 వరకు కోల్‌కతాలో నిర్వహించే జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొననున్నాడు.

జాతీయ స్థాయికి ఎంపిక..



పతకం అందుకొంటున్న రాజునాయక్ (పాతచిత్రం)

అచ్చంపేటకు చెందిన మరో గిరిజన యువకుడు రాజునాయక్ జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయ్యాడు. కోల్‌కతాలో నిర్వహించే పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ పొందుతున్నాడు. తైక్వాండో జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మొదటి సారి 2012లో కర్ణాటక రాష్ట్రం హంపి, జమ్మూ కశ్మీర్‌లో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొన్నాడు. 2013 దిల్లీలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నా పతకం రాలేదు. అయినా నిరాశ చెందక 2014లో దిల్లీలో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో రెండో స్థానంలో నిలిచి వెండి పతకాన్ని సొంతం చేసుకున్నాడు. 2015 పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ చాటుకొని బంగారు పతకం సొంతం చేసుకొన్నాడు. 2016 ముంబైలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభచాటి మరో బంగారు పతకం తన ఖాతాలో వేసుకొన్నాడు. గత నెల హైదరాబాద్‌లోని ఉప్పల్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటుకోవడంతో కోల్‌కతాలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు మరోసారి ఎంపికయ్యాడు.



తరగతి గదిలో బోధన చేస్తున్న విద్యార్థిని

- ఆసక్తి ఉన్న రంగాల్లో విద్యార్థినులకు తర్ఫీదు
- నైపుణ్యం ఆధారంగా క్లబ్ ఏర్పాటు
- ఆంగ్లంలో ప్రత్యేక శిక్షణ

గురుకులం.. నవ్యపథం

చదువుతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు గురుకులాలు సరికొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. విద్యార్థుల చేతనే ప్రత్యక్షంగా పాఠ్యాంశాన్ని వివిధ పద్ధతుల ద్వారా బోధించడంతో పాఠ్యాంశంపై సమగ్రంగా అవగాహన కలగడంతో పాటు వారు నిజజీవితంలో అన్వయించుకోవడానికి కొత్త కార్యక్రమాలు దోహద పడనున్నాయి. భవిష్యత్తులో వారికి ఇష్టమైన రంగంలో రాణించేందుకు కసరత్తు చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, మరికల్



అవగాహన పెరుగుతుంది.. : కొత్త కార్యక్రమాల నిర్వహించడంతో పాఠ్యాంశాలపై పట్టు సాధిస్తున్నాం.. క్విజ్, చర్చ, ఏకపాత్రాభినయం, కృత్యాలు చేయడంతో అన్ని అంశాలపై పూర్తి అవగాహన వస్తుంది.. దీంతో పాటు నేర్చుకున్న అంశాలు ఎక్కువ కాలం గుర్తుండిపోతాయి. .కొత్త విషయాలు తెలుసుకుంటున్నాం.. ప్రయోగాలను ప్రత్యక్షంగా చేస్తున్నాం..

- అంకిత, పదో తరగతి, మరికల్ గురుకులం

మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో 32 గురుకులాలు ఉండగా 14 వేల మంది విద్యార్థిని, విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠ్యాంశాలపై ఆసక్తి కలిగించేందుకు, మారుతున్న కాలానికి అనుగుణంగా ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడేలా ప్రోత్సాహం అందిస్తున్నారు. ఇందులో భాగంగా 20 క్లబ్ యాక్టివిటీ, ఫ్లిప్డ్ క్లాసెస్' కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకుసాగుతున్నారు.

వివిధ రంగాల్లో శిక్షణ : '20 క్లబ్ యాక్టివిటీ' కార్యక్రమం ద్వారా ఆసక్తి ఉన్న రంగంలో విద్యార్థులు రాటు దేలేందుకు అమలు చేస్తున్నారు. విద్యార్థుల నైపుణ్యం ఆధారంగా ఒక్కో క్లబ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఏర్పాటు చేసిన క్లబ్‌లో 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు 32 మంది విద్యార్థులు ఉంటారు. క్లబ్ యాక్టివిటీ కార్యక్రమాలు ప్రతి శనివారం 3:30 నుంచి 4:30 గంటల వరకు నిర్వహిస్తారు. ఒక్కో క్లబ్‌కు ఇద్దరు లేదా ముగ్గురు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులకు చిత్రలేఖనం, నృత్యం, సంగీతం, నటన, జనరల్ నాలెడ్జి తదితర వాటిలో తర్ఫీదు ఇస్తుంటారు. వీటి పనితీరు, ఉపయోగాలు వివరిస్తూ విద్యార్థులకు ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తుంటారు.

ఈ ప్లస్ క్లబ్ : ఈ ప్లస్ క్లబ్ కార్యక్రమాన్ని ప్రతి సోమవారం, మంగళవారాల్లో 3.30 నుంచి 4:30 గంటల మధ్యలో జరుపుతారు. తరగతి వారీగా ఆంగ్లంలో మాట్లాడించేందుకు సంస్థ ప్రధాన కార్యాలయం నుంచి రోజు ఒక అంశం ఇస్తారు. ఆ అంశంలో అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడించేందుకు విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. దీంతోపాటు గణితం, ఫిజికల్ సైన్స్ సబ్జెక్టుల్లో బేసిక్స్ నేర్చుకుని అభివృద్ధి సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నారు. శుక్రవారం తరగతి వారీగా క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నారు.

విద్యార్థి కేంద్రంగా బోధన

తరగతిలో బోధన ప్రక్రియ ఉపాధ్యాయుడి చేతుల్లో నుంచి విద్యార్థుల చేతుల్లోకి వస్తుంది. 'ఫ్లిప్డ్ క్లాసెస్' కార్యక్రమం కింద బోధన అభ్యాసన ప్రక్రియ సాగుతోంది. బోధన పద్ధతిని అనుసరించి విద్యార్థి క్విజ్, ప్రశ్నలు, చర్చ, తదితర కృత్యాలను ఒకరోజు ముందు నేర్చుకుని తరగతి గదిలోకి వస్తారు. ఉపాధ్యాయుడు మార్గదర్శిగా ఉండి విద్యార్థుల చేతనే బోధన చేయిస్తారు.

అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి

గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతో పాటు అదనంగా అన్ని రంగాల్లో రాణించేందుకు క్లబ్ యాక్టివిటీ కార్యక్రమాలు అమలవుతున్నాయి. ఫ్లిప్డ్ క్లాస్ ద్వారా విద్యార్థులకు ఉపాధ్యాయులు పక్కన ఉండి విద్యార్థులచే బోధన చేయిస్తారు. చదువుతో పాటు వారికి ఆసక్తి ఉన్న అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేస్తున్నాం.

- ఫ్లారెన్స్‌రాణి, ఉమ్మడి జిల్లా గురుకులాల సమన్వయకర్త

ఆటే ప్రాణం.. విజయమే లక్ష్యం

- హాకీలో సత్తా చాటుతున్న వనపర్తి వాసులు



హాకీ ఆడుతున్న దృశ్యం

ఒకప్పుడు వనపర్తిలో క్రీడలంటే పెద్దగా పరిచయం ఉండేది కాదు. క్రికెట్ ఒక్కటే అందరికీ తెలిసిన ఆట. 15 ఏళ్లుగా వనపర్తి జిల్లాలో క్రికెట్ తరవాత అంత గుర్తింపు ఉంది హాకీ క్రీడకు మాత్రమే. ఎంతో మంది హాకీలో ఉత్తమ ప్రతిభ చూపుతూ జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటున్నారు. పేదరికాన్ని సైతం లెక్కచేయకుండా పట్టువీడని విక్రమార్కుల్లా క్రీడను ఒంటబట్టించుకొని గెలుపు తలుపులను తడుతున్నారు. జిల్లాలోని పలువురు క్రీడాకారుల అభిప్రాయాలు వారి మాటల్లోనే.

- న్యూస్‌టుడే, వనపర్తి న్యూటౌన్



రైల్వేలో ఉద్యోగం సాధించాలని.. : క్రీడల కోటాలో రైల్వేలో ఉద్యోగం సంపాదించాలని చిన్ననాటి నుంచే హాకీ క్రీడలో శిక్షణ పొందాను. ఇప్పటికే హరియాణా, పంజాబ్, దిల్లీ, జార్ఖండ్‌లలో జరిగిన నాలుగు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నా. ఏడు రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించా. ప్రస్తుతం హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నా. జాతీయ స్థాయిలో బహుమతి పొంది రైల్వేశాఖలో ఉద్యోగం చేయాలన్నది లక్ష్యం.

- చంద్రకాంత్, ఆత్మకూరు



నాలుగు జాతీయస్థాయి పోటీల్లో సత్తా..: నాలుగేళ్లుగా హాకీలో శిక్షణ పొందుతున్నా. రాంచీ, హరియాణా, పంజాబ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణ జట్టులో ఆడాను. వనపర్తి, నల్గొండ, రంగారెడ్డి, మెదక్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి పతకాలను సాధించా. మరింత సాధన చేసి భారత జట్టులో స్థానం సంపాదించాలని అనుకుంటున్నా.

- సునీత, వనపర్తి



భారత జట్టులో స్థానం సంపాదిస్తా.. : హరియాణా, పంజాబ్, రాంచీలో జరిగిన జాతీయ స్థాయి హాకీ పోటీల్లో ఆడాను. వనపర్తి, నల్గొండ, మెదక్, కరీంనగర్, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించా. హాకీలో ఉత్తమ ప్రతిభ కనబర్చి భారత జట్టులో స్థానం సంపాదించాలని ఉంది. నా చిన్ననాటి నుంచే వ్యాయామోపాధ్యాయులు ఇచ్చిన శిక్షణను సద్వినియోగం చేసుకుంటున్నా. భవిష్యత్తులో పీఈటీగా సేవలందించాలని ఉంది.

- కవిత, పాలెం, కొత్తకోట



ఎస్సై కావాలని ఉంది..: యూపీ, బెంగళూరులో జరిగిన హాకీ జాతీయస్థాయి పోటీల్లో ఆడాను. వనపర్తి, రంగారెడ్డి, నల్గొండ, కరీనంనగర్, మెదక్, ఖమ్మం జిల్లాల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించాను. వ్యాయామోపాధ్యాయులు ఇచ్చిన శిక్షణను సద్వినియోగం చేసుకున్నందుకే నాకు రాష్ట్రస్థాయిలో పతకాలు వచ్చాయి. భవిష్యత్తులో ఎస్సై కావాలని ఉంది.

- భారతి, దొంతికుంటతండా, ఖిల్లాగణపురం



భారతజట్టుకు ప్రాతినిధ్యం వహించేలా శిక్షణ..: రెండేళ్లుగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జట్టు నుంచి 26 మంది క్రీడాకారులు జాతీయస్థాయిలో జరిగిన హాకీ పోటీల్లో పాల్గొన్నారు. రాష్ట్రస్థాయిలో జరిగిన పలు పోటీల్లో మొదటి స్థానాన్ని సాధించారు. భవిష్యత్తులో జిల్లా క్రీడాకారులు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించేలా వారికి శిక్షణనిస్తున్నాం.

- కుమార్, పీడీ

హాయ్! బుజ్జీ!!



అనగనగా ఓ ఊరుంది...
అక్కడంతా
బోలెడు వజ్రాలు....
ఎన్నంటే
టన్నులకు టన్నులు...
ఏ గోడ చూసినా వజ్రాలే...
ఏ గుంజ చూసినా అవే...
అయితే వాటిని
ఎవ్వరూ తియ్యరు...
అస్సలు పట్టించుకోరు...
ఎందుకో? ఏంటో?

తళుకుల్ బెళుకుల్... ఊరంతా వజ్రాల్!

ఎక్కడైనా వజ్రాలు దొరుకుతాయంటే అంతా వెళ్లి గబగబా ఏరేసుకుందాం అనుకుంటాం. అయితే ఓ చిన్న టౌనుంది. ఎక్కడంటే జర్మనీలో. చూస్తే మామూలు టౌనుల్లానే ఉంటుంది ఇదీనూ. ఇక్కడ బోలెడన్ని వజ్రాలుంటాయి. ఎన్నంటే ఏకంగా 72,000 టన్నుల వరకూనట. అయినా చిత్రంగా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు.

■ ఈ ఊరి పేరు నోర్డ్‌లింగన్. వజ్రాల్ని పొదుముకున్న టౌననీ దీన్ని పిలుస్తారు. ఇక్కడుండే గోడలు, దుమ్ము... ఇలా అన్ని చోట్లా వజ్రాలు నిక్షిప్తమై ఉంటాయి. కావాలని ఎవరూ వీటినిలా నిక్షిప్తం చెయ్యలేదు.

■ తొమ్మిదో శతాబ్దానికి ముందు నుంచే ఇక్కడ నివాసాలు ఉన్నాయి. అయితే అందుకు పూర్వం ఇక్కడ ఒక అగ్నిపర్వత బిలం ఉండేది. 15 మిలియన్ సంవత్సరాల క్రితం ఇక్కడో గ్రహ శకలం వచ్చి భూమిని బోలెడు ఒత్తిడితో ఢీకొంది.

■ దీంతో అక్కడ రసాయన సమ్మేళనాలు జరిగి చాలానే ఖనిజాలు పుట్టాయి. వీటిల్లో వజ్రాలూ ఉన్నాయి. అయితే అవి మైక్రోస్కోప్‌లో పెట్టి చూస్తే గాని కనిపించనంత బుల్లి బుల్లి రేణువుల్లా ఉంటాయి. ఇక్కడి దుమ్ముల్లో కలిసిపోయి ఉంటాయి.

■ కనీసం కంటికి కనిపిస్తే వాటిని మనం ఆభరణాల్లోనో, మరో విధంగానో వాడుకుంటాం. కానీ రేణువుల్లా కంటికి కనిపించకుండా ఉండే వాటిని ఏం చేసుకుంటాం. అందుకే వాటికి మార్కెట్ విలువా అంతంత మాత్రమే.

■ అందుకే వీటిని ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరన్నమాట. అయితే రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీలో భీకర వాతావరణం ఉండేది. ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఈ ఊరిని రక్షించుకునేందుకు ఇక్కడి వారు ఆ పక్క పక్కన దొరికే ఇసుక, మట్టిని ఉపయోగించి గోడలు కట్టుకున్నారు. దానితోనే ఇక్కడ కొన్ని ఇళ్లు కూడా కట్టుకున్నారు.

■ సూర్యరశ్మి ఎప్పుడైనా ఏటవాలుగా ఆ గోడలపై పడితే వజ్రాలు ధగధగ మని మెరుస్తూ మనకు కనిపిస్తాయి తప్ప ఒట్టిగా అయితే అవి కనే కనిపించవు.

■ ఇక్కడి అగ్ని పర్వత బిలం దాదాపుగా 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేదట. దీంతో ఆ చోటంతా ఇలా చిన్న రేణువుల్లాంటి వజ్రాలు నిక్షిప్తమయ్యాయట.

■ ఈ వివరాలన్నీ తెలిపేలా ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. పేరు రైస్ క్రేటర్ మ్యూజియం. ఆ అగ్ని పర్వతం పేరు మీదే దీనికీ పేరు పెట్టారు.

■ దీంతో ఈ చిత్రమైన ఊరుని, మ్యూజియంని చూడటానికి ఇక్కడికి ఏటా బోలెడు మంది పర్యాటకులు వస్తుంటారు. తమాషాగా ఉన్న ఈ వివరాలన్నీ వినడానికైతే భలేగా ఉన్నాయి కదూ!



■ వజ్రాలు చిన్న చిన్న రాళ్లలా కాకుండా ఇలా రేణువుల్లా ఎందుకు మారిపోయాయబ్బా? అని ఎవ్వరికైనా సందేహం కలుగుతుంది కదూ! అంతకు ముందు ఇక్కడ గ్రహశకలం పడటం వల్ల పుట్టిన ఒత్తిడికే ఇవిలా రేణువుల్లా మారిపోయాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Bomb - బామ్
Climb - క్లైమ్

ఆణిముత్యం

శక్తి అనేది డబ్బులో లేదు, మంచితనం, పవిత్రతల్లో ఉంటుంది
- స్వామి వివేకానంద

చిటపట చినుకులు!

కథ

పిల్లగాలి తెమ్మెరొకటి రాలడానికి సిద్ధంగా ఉన్న వాన చినుకుతో కబుర్లకు దిగింది. మబ్బులోని ఆ చినుకు దిగాలుగా ఉంది. కారణమడిగిన గాలితో 'ఎక్కడ రాలతానో, నా బతుకేంకానుందో' అంది దిగులుగా. 'చక్కగా మట్టిలోనో, చెరువులోనో పడతావంతేగా' అంది గాలి.

'అంటే పురుగులు, క్రిములు ఉండే మట్టిలోకో, నాచు నిండిన చెరువులోకో పడి పతనం కావాలా నేను?' అంది చినుకు ఏడుపు ముఖంతో.

'పోనీ ఏ వేడి పదార్థంపైనో పడి ఆవిరవుదువుగానీలే' అంది గాలి ఓదార్పుగా. 'అంటే పుట్టి క్షణం గడవకముందే బతుకు కడతేరిపోతుందా?' అంది చినుకు గాభరాగా.



'ఏమో! ముత్యపు చిప్పలో పడే అదృష్టం పొందుతావేమో దిగులెందుకు' అంది గాలి.

'అంటే నింగిలో స్వేచ్ఛగా విహరించిన నన్ను చిప్పలోను, తర్వాత నగలో పొదిగి బంధీగా పడి ఉండమనా?' అంది చినుకు ఉక్రోషంగా. దాని దిగులును పోగొట్టే ఆఖరి ప్రయత్నంగా గాలి 'పోనీ తళతళమంటూ స్వచ్ఛంగా తామరాకు మీద నిల్చుందువులే' అంది.

'ఛీ.. నిలిచి ఉన్న ఆకునైనా తాకలేని బతుకూ ఓ బతుకేనా?' అంది చినుకు చీదరింపుగా.

సంతోషమే లేని ఆ చినుకు ధోరణికి గాలి నిట్టూర్చింది. పక్కకు చూసింది. ఎంతో కుతూహలంతో నేలను తాకాలని తహతహలాడుతోంది ఓ చినుకు. దాని ముఖమంతా ఉత్సాహం పరుచుకుని ఉంది. ఆశ్చర్యంతో దాన్ని పలకరించింది గాలి.

'నీకు మట్టిలో కలిసిపోతానని భయం లేదా?' అడిగింది.

'ఎందుకూ! అప్పుడు నేను మట్టిలో ఖనిజ లవణాల్ని కరిగించుకుంటాను. చెట్లు నన్ను పీల్చుకోగానే వాటిని అందించగలను. ఎంత మంచి అవకాశం' అంది చినుకు కులాసాగా.

'మరి ఏ వేడి వస్తువుపైనో పడి వెంటనే ఆవిరైపోతే' అంది గాలి.

'మరీ మంచిది. మళ్లీ నింగిలోకి ప్రయాణం. మబ్బు తునకలో భాగంగా స్వేచ్ఛా విహారం' అంది చినుకు తేలిగ్గా.

'ముత్యపు చిప్పలో పడి ముత్యమైపోతావేమో, నింగికెగిరే అవకాశం లేకుండా' అంది గాలి జాలిగా.

'ఆహా! ఎంత భాగ్యం. అప్పుడే కదా. జన్మకు సార్థకత. శాశ్వతత్వం' అంది చినుకు మురిసిపోతూ.

'తామరాకుపై నిలుస్తావనిపిస్తోంది నాకు' అంది గాలి చివరిగా.


'ఎంత చల్లని మాట చెప్పావ్. స్వచ్ఛతను కోల్పోని సంతోషపు బతుకు అప్పుడు' అంది చినుకు చలాకీగా.

ఆ ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది గాలి. 'ఒకే మబ్బులో పుట్టిన రెండు చినుకులకీ ఎంత తేడా ఉంది? ఆనందమో, విచారమో... మన బతుకు తీరు తేల్చేది మన ఆలోచన విధానమే కదా' అనుకుంది గాలి.

- గుడిపూడి రాధికారాణి


నీడేది?

మొదటి బొమ్మ నీడను పట్టుకోండి



సబ్జెక్ట్ ల్యాబ్ గణితం

బొమ్మలు, అంకెలు, గుర్తుల్ని బట్టి లెక్క చేయగలరా?



జవాబులు: నీడేది?: 1. స్కూల్ సవాల్: 1. జాన్ లోగీ బెయిర్డ్ 2. సహారా 3. వెర్నర్ వాన్ సీమెన్స్ సబ్జెక్ట్ ల్యాబ్: 22 (బ్లూ కప్-8, ఎల్లో కప్-20, రెడ్ కప్-10)

కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?

స్కూల్ సవాల్

1. కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?
2. ప్రపంచంలో అతి పెద్ద ఎడారి?
3. డైనమోని కనిపెట్టిందెవరు?



- డీఎస్ రాజేష్, పదో తరగతి, ఎస్‌కేఆర్ఇఎమ్ స్కూల్, గోరంట్ల, అనంతపురం జిల్లా

నిధులున్నా నిర్లిప్తతే..!



మరికల్ : అప్పంపల్లిలో ప్రారంభానికి నోచుకోని విద్యుత్తు ఉపకేంద్రం

- నత్తనడకన విద్యుత్తు ఉపకేంద్రాలు
- ఏడాది దాటినా పూర్తికాని వైనం
- సీఎం ప్రకటనతోనైనా వేగం పెరిగేనా ?

న్యూస్‌టుడే, మరికల్

'అన్నదాతలకు ఇకపై కరెంటు గోసలన్నీ తీరుపోతాయి..కోతలు, అంతరాయాలు, అవరోధాలు ఉండబోవని హామీ ఇచ్చారు. రైతన్నలకు కొత్త సంవత్సర కానుకగా నిరంతర ఉచిత విద్యుత్తు సరఫరా అందించనున్నాం.'

- ముఖ్యమంత్రి కేసీఆర్

నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు ప్రభుత్వం గతేడాది డిసెంబర్ నెలలో కొత్తగా విద్యుత్తు ఉప కేంద్రాలను మంజూరు చేశారు. ఆరు నెలల కాలంలో పనులు పూర్తి చేస్తామని మంత్రులు, ఎమ్మెల్యేలు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు. కాని పలు చోట్ల ఉపకేంద్రాల నిర్మాణాల పనులు నత్తను తలపిస్తున్నాయి. ఏడాది దాటిన పనులు పూర్తి కావడం లేదు. ఫలితంగా రైతులకు లోవోల్టేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు.

ప్రస్తుతం యాసంగి సీజన్ ఆరంభం కావడంతో వేరుసెనగ విత్తనాలు ఇదివరకే వేయగా వరినాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ సమయంలోనే విద్యుత్తు వాడకం ఎక్కువగా ఉంటుంది. పంటలకు 24 గంటల పాటు కరెంటు అందిస్తామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను దృష్టిలో ఉంచుకుని త్వరిత గతిన పూర్తి చేయించేందుకు ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలి.

పరిస్థితి ఇలా..:

మహబూబ్‌నగర్ జిల్లాలో లోవోల్టేజీ లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి గతేడాది 33/11 కే.వి విద్యుత్తు ఉపకేంద్రాలను కొత్తగా ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేశారు. ఉపకేంద్రాల ఏర్పాటుకు వెంటనే భూమిని సేకరించి రిజిస్ట్రేషన్ చేసుకున్న వెంటనే పనులు ప్రారంభించారు. ఒక్కో ఉపకేంద్రానికి రూ.1.70 కోట్ల నుంచి రూ.2 కోట్ల వరకు వ్యయం చేశారు. జిల్లాలో చాలా చోట్ల పనులను గతేడాది డిసెంబర్‌లోనే శిలాఫలకాలు వేసి మంత్రులు, కొన్నిచోట్ల ఎమ్మెల్యేలు పనులను ప్రారంభించారు. ఆరు నెలల్లో పూర్తి చేస్తామని ప్రారంభ సమయాల్లో పాలకులు మాటిచ్చారు. జరుగుతున్న పనుల్లో గుత్తేదారుల నిర్లక్ష్యంతో జాప్యం నెలకొనడంతో పనులు నత్తనడకన జరుగుతున్నాయి. పలు చోట్ల పనులు పూర్తయి ఆరు నెలలు గడిచిన ప్రారంభంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఫలితంగా రైతులకు లోవోల్టేజీ ఇక్కట్లు తప్పడం లేదు. నేటి నుంచి పంటలకు 24 గంటల పాటు కరెంటు సరఫరా చేస్తామంటున్న ముఖ్యమంత్రి ప్రకటనతోనైనా అధికారుల్లో కదలిక వచ్చి పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చేసి రైతులకు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు చర్యలు తీసుకోవాలి.

తొలగని సందిగ్ధం : కొత్తగా ఏర్పాటు అవుతున్న విద్యుత్తు ఉపకేంద్రాల్లో ఒక్కో దానికి నలుగురు ఆపరేటర్ల నియామకం చేపట్టాలి. 2015 డిసెంబర్ నెలలో కొత్తగా విద్యుత్తు ఆపరేటర్ల నియామకం చేపట్టకూడదని ఉత్తర్వులు జారీ చేయడంతో అధికారులు ఆపరేటర్ల నియామకం చేయడం లేదు. పనులు పూర్తయిన ఉపకేంద్రాల్లో ఎమర్జెన్సీ ఉన్న చోట విశ్రాంత ఉద్యోగులను నియామకం చేసుకుని ప్రారంభించాలని ఉన్నత అధికారులు ఆదేశాలు ఇచ్చారు.

- **మంజూరైన విద్యుత్తు ఉపకేంద్రాలు : 29**
- **పూర్తి చేసి ప్రారంభించినవి :** 04 (బాలానగర్ (మోతీఘనపూర్), మహబూబ్‌నగర్ టౌన్, వెంకటాపూర్(ధన్వాడ), మద్దూర్(మోమిన్‌పూర్), కొన్ని పూర్తి కాగా మరికొన్ని వివిధ దశల్లో పనులు సాగుతున్నాయి.



పూర్తయి ఆరునెలలు.. : మా విద్యుత్తు ఉపకేంద్రం పనులు పూర్తయి ఆరు నెలలు అవుతోంది. లోవోల్టేజీ కారణంగా రైతులు కొంత వరకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం రబీ సీజన్ కావడంతో వేరుసెనగ, వరి పంటలు వేసుకుంటున్నాం. ఉపకేంద్రాన్ని ప్రారంభిస్తే ఇబ్బందులు తీరుతాయి. త్వరగా ఆపరేటర్ల నియామకం చేసి ప్రారంభానికి అధికారులు చర్యలు తీసుకోవాలి.

- కృష్ణారెడ్డి, అప్పంపల్లి సర్పంచి

వెంటనే ప్రారంభిస్తున్నాం..: కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్తు ఉపకేంద్రాల్లో పనులు పూర్తయితే అక్కడ ఎమర్జెన్సీ అనుకుంటే పక్కనున్న ఉపకేంద్రాల్లో పనిచేస్తున్న ఆపరేటర్లను ఏర్పాటు చేసి పూర్తయిన వాటిని ప్రారంభిస్తున్నాం. మిగతా వాటిని అలాగే ఉంచుతున్నాం. మరికొన్ని చోట్ల విశ్రాంత ఉద్యోగులను ఏర్పాటు చేసి ప్రారంభించాలని ఉన్నతాధికారులు చెప్పారు. కాని ఆపరేటర్లను నియామకం చేయాలని ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు.

- రాములు, విద్యుత్తుశాఖ ఎస్‌ఈ, మహబూబ్‌నగర్

ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన మహిళ మృతి



అంజలి (పాతచిత్రం)

అవుసలికుంట(లింగాల), న్యూస్‌టుడే : భార్యాభర్తల గొడవలతో మనస్తాపానికి గురైన మహిళ ఆత్మహత్యా యత్రానికి పాల్పడి, చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. ఈ సంఘటన లింగాల మండలంలో చోటుచేసుకొంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మండలంలోని అవుసలికుంట గ్రామానికి చెందిన దంపతులు మద్దెల కృష్ణ, అంజలి (28) డిసెంబరు 27న గొడవ పడ్డారు. మనస్తాపానికి గురైన అంజలి అదే రోజు ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డారు. చావుబతుకుల్లో ఉన్న ఆమెను కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సలహా మేరకు హైదరాబాదు ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అంజలి ఆరు రోజులు మృత్యుతో పోరాడుతూ మంగళవారం తెల్లవారు జామున మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై విష్ణు తెలిపారు.

చౌటుప్పల్‌లో హత్యకు గురైన రాచాలవాసి



నాగరాజు (పాతచిత్రం)

అడ్డాకుల, న్యూస్‌టుడే : మండల పరిధిలోని రాచాలకు చెందిన కమ్మరి నాగరాజు చౌటుప్పల్‌లో హత్యకు గురైన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామస్థులు, బంధువులు తెలిపిన వివరాల మేరకు.. మండల పరిధిలోని రాచాలకు చెందిన కమ్మరి నాగరాజు(32) భార్య జ్యోతి, కూతురు నవీన, 9 నెలల బాబుతో కలిసి హైదరాబాద్‌లోని కర్మన్‌ఘట్‌లో వడ్రంగి పనిచేస్తూ అక్కడే ఉంటున్నాడు. గతనెల 31న ఉదయం ఆరు గంటల ప్రాంతంలో బయటకు వెళ్లి తిరిగి రాకపోవటంతో భార్య చరవాణికి సంప్రదించగా స్విచ్‌ఆఫ్ వచ్చింది. కాగా చౌటుప్పల్ పరిసర ప్రాంతంలో గుర్తు తెలియని శవం ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పరిశీలించగా అక్కడ లభించిన ఆధారాలతో సోమవారం భార్య జ్యోతికి సమాచారమిచ్చారు. గ్రామస్థుల సహకారంతో అక్కడికి వెళ్లి చూడగా మృతదేహం నాగరాజుగా ధ్రువీకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు. హత్యకు దారితీసిన కారణాలు తెలియరాలేదు. శవ పంచనామా అనంతరం బంధువులకు అప్పగించగా మంగళవారం స్వగ్రామం రాచాలలో అంత్యక్రియలు నిర్వహించారు.

కొత్తకోటలో ఏడు ఇళ్లలో చోరీ

కొత్తకోట, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో సోమవారం రాత్రి దొంగలు ఏడు ఇళ్లలో చోరీకి యత్నించి రెండిళ్లలో బంగారు, నగదు దోచుకెళ్లారు. బాధితుల కథనం మేరకు.. రాఘవేంద్ర కాలనీలో ఉంటున్న నాగరాజు ఇంటికి తాళం వేసి నూతన సంవత్సర వేడుకలకు వెళ్లారు. దీంతో దొంగలు ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో బీరువా తీసి రెండు తులాల బంగారు నల్లపూసల దండ, ఒక జత చెవి కమ్మలు, రూ. 10 వేలతో పాటు ఇంట్లో ఉంచిన చరవాణి ఎత్తుకెళ్లారు. ఆ సమీపంలోనే ఉన్న ఎండీ పాషా ఇంట్లో కూడా నాలుగు తులాల బంగారు ఆభరణం, రూ.4 వేల నగదు ఎత్తుకెళ్లారు. గొల్ల శశిధర్, మరో నాలుగు ఇళ్లలో ఏమీ దొరకకపోవటంతో వదిలేసి వెళ్లినట్లు గుర్తించారు. మంగళవారం సమాచారం అందుకున్న పోలీసులు జిల్లాకేంద్రం నుంచి క్లూస్ టీంను పిలిపించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికాంతరావు తెలిపారు.

జీపీఎఫ్‌పై ఆంక్షలు తొలగించాలి

నారాయణపేట గ్రామీణం, న్యూస్‌టుడే : ఉపాధ్యాయులు, ఉద్యోగులు భవిష్యత్తు అవసరాల కోసం జీత భత్యాల నుంచి జీపీఎఫ్‌లో డబ్బు జమచేసి అవసరమైనప్పుడు తీసుకోవడంలో ఆంక్షలు విధించడం సరైందికాదని, జీపీఎఫ్‌పై విధించిన ఆంక్షలు తొలగించాలని పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆరోగ్య కార్డులు కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి సర్వీసురూల్స్ రూపొందించి పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని కోరారు. వెంటనే 11వ పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి 2018 జులై 1 నుంచి అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఎస్ రద్దుకు త్వరలో సంఘం పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామన్నారు. అలాగే వేసవి సెలవుల్లో మధ్యాహ్న భోజనం పర్యవేక్షించేందుకు ఉపాధ్యాయులకు వెంటనే నూతన సంవత్సరం కానుకగా ఈఎల్స్ మంజూరు చేయాలన్నారు. రూ.398తో పనిచేసిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో రాములు, పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర సహ అధ్యక్షుడు సంతోష్‌కుమార్, మండల అధ్యక్షుడు వై.జనార్దన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రఘువీర్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నరేష్, ఊట్కూరు మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, శ్యాంప్రసాద్‌రెడ్డి, భాగ్యరేఖ పాల్గొన్నారు.

జూన్ నెలాఖరు లోపు మినీ ట్యాంక్ బండ్ పనులు పూర్తి



మరికల్‌లోని మినీ ట్యాంకు బండ్ పనులను పరిశీలిస్తున్న ఎస్‌ఈ

మరికల్, న్యూస్‌టుడే : మినీ ట్యాంకు బండ్ పనుల ప్రగతిని బట్టి నిధులను మంజూరు చేస్తున్నట్లు మిషన్ భగీరథ ఎస్‌ఈ ఆనంద్‌సాగర్ చెప్పారు. మండల కేంద్రంలో జరుగుతున్న మినీ ట్యాంక్ బండ్ పనులను మంగళవారం ఎస్‌ఈ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పనులు నాణ్యత జరిగేలా గుత్తేదారులను ఆదేశించడం జరిగిందని, జరుగుతున్న పనుల్లో నాణ్యత లోపిస్తే బిల్లులు ఇవ్వబోమన్నారు. నాగర్‌కర్నూల్, మక్తల్, అచ్చంపేట నియోజకవర్గాల్లోని మినీ ట్యాంక్ బండ్ చెరువుల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. మరికల్, మక్తల్ మినీట్యాంక్ బండ్ పనులను మార్చి, ఏప్రిల్ నాటికి పూర్తి చేయడం జరుగుతోందని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జూన్ నెలాఖరు నాటికి పనులను పూర్తిచేస్తామని వెల్లడించారు, ఆయన వెంట ఈఈ మోహన్‌గౌడ్, డీఈ ఎల్లయ్య, ఏఈ మంగారెడ్డి ఉన్నారు.

జాతీయ శిబిరానికి పేట విద్యార్థి ఎంపిక



ఎన్.కాంత్

నారాయణపేట పట్టణం, న్యూస్‌టుడే : అసోం రాష్ట్రం డీప్‌ఘడ్‌లో జరిగే జాతీయ స్థాయి పర్వతారోహణ శిబిరానికి నారాయణపేట సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్ ఎన్. కాంత్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సత్యభాస్కర్‌రెడ్డి, ఎన్‌సీసీ అధికారి జైపాల్‌రెడ్డి తెలిపారు. పేట ఎస్‌ఎల్‌డీసీలో బీజెడ్సీ చదువుతున్న కాంత్ ఎంపికయ్యారు. విద్యార్థి ఎంపికపై కరస్పాండెంట్ రామ్మోహన్‌రెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.

గోదాం నిండింది.. రవాణా ఆగింది

నారాయణపేట, న్యూస్‌టుడే : పేట మార్కెట్ యార్డులోని కంది కొనుగోలు కేంద్రానికి చెందిన గోదాం కందుల బస్తాలతో నిండిపోయింది. గత డిసెంబరు 16న యార్డులో హాకా ఆధ్వర్యంలో ప్రభుత్వ కందుల కొనుగోలు కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈనెల 1 వరకు కేంద్రంలో మొత్తం 776 క్వింటాళ్ల కందులను కొనుగోలు చేయడంతో గోదాం కందుల బస్తాలతో నిండిపోయింది. కాని ఇప్పటి వరకు కొనుగోలు చేసిన కందుల బస్తాలను హాకా సంస్థ అధికారులు లారీల్లో ఎగుమతి చేయకపోవడంతో ప్రస్తుతం గోదాం నిండిపోయింది. ఓ వైపు కేంద్రానికి వివిధ ప్రాంతాల నుంచి అన్నదాతలు కందులబస్తాలను తీసుకువస్తున్నా, కొనుగోలు చేసిన బస్తాలతో నిండిపోయిన గోదాంలో కొత్తగా వచ్చే బస్తాలను నిల్వ చేయడానికి సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. కేంద్రంలో కందులను కొనుగోలు చేయడానికి సిబ్బంది వచ్చే మార్చి నెల వరకు ఇంకా టోకెన్లను జారీ చేస్తూనే ఉన్నారు. దీనిపై హాకా జిల్లా మేనేజర్ గోవర్ధన్ మాట్లాడుతూ..కొనుగోలు చేసిన బస్తాలను తరలించడంలో జాప్యం నెలకొంది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి రైతుల ఇబ్బందులు తీరుస్తామన్నారు.



యార్డులో కందుల బస్తాలతో నిండిన హాకా కేంద్రం గోదాం

BANK EXAMS

GENERAL AWARENESS

★ Bank of Madhura Limited merged with .... **A: 2**
1) HDFC bank 2) ICICI
3) Andhra Bank 4) Bank of Baroda 5) Axis Bank

★ Which bank merged with Oriental Bank of Commerce in 2004? **A: 3**
1) Bank of Calcutta 2) Bank of Rajasthan
3) Global Trust Bank Limited 4) Bank of Upper Shimla
5) Bank of Maharashtra

Present CEO of NCDEX is ...?



Writer: Veeraswamy. A
Subject Expert

1. PCA framework initiated by RBI to monitor certain performance indicators of the banks. In this context, PCA stands for ....
1) Prompt Corrective Action
2) Punitive Corrective Action
3) Punish Corrective Action
4) Punctual Corrective Action
5) Preference Coercive Action

2. Prompt Corrective Action is triggered by RBI when banks breach certain regulatory requirements like CRAR , ROA and NPA. In this context, CRAR, ROA and NPA stand for ....
1) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
2) Capital to Risk (Weighted) Assets Ratio, Rotation On Assets and Non-Performing Assets
3) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Notable-Performing Assets
4) Capital to Random (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
5) Capital to Risk (Weighted) Assets Ratio, Ruin Of Assets and Non-Performing Assets

3. On 20th December 2017, RBI puts Bank of India under Prompt Corrective Action. Who is the present MD & CEO of Bank of India?
1) Rajanish Kumar
2) Usha Ananthasubramanian
3) Aditya Puri 4) M.K.Sharma
5) Dinabandhu Mohapatra

4. The Non-Executive Chairman of Bank of India is ....
1) Ravi Venkatesan 2) Ashwani Kumar
3) T.C. Venkat Subramanian
4) T C A Ranganathan 5) G. Padmanabhan

5. Which among the following bank so far not cover under Prompt Corrective Action by 20th December 2017?
1) IDBI 2) UCO bank
3) State Bank of India 4) Dena Bank
5) Central Bank of India

6. On 22 December 2017, Loksabha was informed by Shiv Pratap Shukla that 'the amount lost on account of frauds during 2016-17 was Rs 16,789 crore' in banks and select financial institutions. In this context, who is Shiv Pratap Shukla?
1) Chairman , SEBI
2) Chairman,Economic Advisory Council to the Prime Minister
3) Finance Secretary
4) Deputy Governor, RBI
5) Union Minister of State for Finance

7. By the end of September 2017, as government informed Loksabha, the Gross Non-performing Assets (NPAs) of banks crossed ....
1) Rs 6.50 lakh crore 2) Rs 8.50 lakh crore
3) Rs 9.50 lakh crore 4) Rs 5.50 lakh crore
5) Rs 10.50 lakh crore

8. HDFC Bank's Artificial Intelligence (AI)-based chatbot is ....
1) Inka 2) Laxmi100 3) Eva
4) Trail 5) GoogBot

9. Shashi Arora stepped down as the CEO and Managing Director of .... after controversy over Aadhaar e-KYC
1) India Post Payment Bank
2) Vodafone M-Pesa 3) FINO PayTech
4) Airtel Payments Bank
5) Paytm Payment Bank

10. CCEA (Cabinet Committee on Economic Affairs) SCBTS scheme of Rs.1300 crore for Capacity Building in ....
1) Leather Sector
2) Information Technology
3) Textile Sector 4) Jute Industry
5) Coal Sector

11. Cabinet Committee of Economic Affairs (CCEA) headed by ....
1) Finance Minister 2) Governor, RBI
3) Prime minister of India
4) Minister of State for Finance
5) Minister of Corporate Affairs

12. SEBI raised the investment limit for FPIs in central government securities. The term FPI stands for ....
1) First Portfolio Investors
2) Front Portfolio Investors
3) Foreign Position Investors
4) Foreign Portfolio Investors
5) Folio Portfolio Investors

13. World Bank committed $125 million loan to India for the STRIVE scheme. STRIVE stands for ....
1) Skills Suggestion for Industrial Value Enhancement
2) Skills Strengthening for Industrial Vote Enhancement
3) Skills Strengthening for Industrial Value Enhancement
4) Skills Strengthening for Initiation Value Enhancement
5) Skills Store for Industrial Value Enhancement

14. Which Bank announced signing MOU with Sahaj e-Village for extending its banking service in remote areas through Business Correspondent Agent (BC) model?
1) Karnataka Bank
2) Kotak Mahindra Bank
3) AU Small Finance Bank
4) Bank of Baroda
5) Equitas Small Finance Bank

15. RBI imposed a penalty of Rs 5 crore on .... for non-compliance with its directions on 'Cheque Purchase or Discounting, Bill Discounting, and KYC' norms on 12th December 2017?
1) SBI 2) Union Bank of India
3) Syndicate Bank 4) Bank of India
5) Kotak Mahindra Bank

16. HDFC Realty and HDFC Developers acquired by .... for Rs.357 crore
1) UBER 2) Paytm 3) Quikr
4) OLA 5) Amazon

17. Finance Minister on 7 December 2017 said that FDRI Bill protects the rights of depositors of the banks. In this context, FRDI Bill stands for ....
1) Financial Resolution and Deposit Insurance Bill
2) Financial Revolution and Deposit Insurance Bill
3) Financial Resolution and Deposit Investigation Bill
4) Fund Resolution and Deposit Insurance Bill
5) Financial Reduction and Deposit Insurance Bill

18. Bhavantar Bhugtan Yojana (Price deficit financing scheme) launched by which state?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Bihar 4) Arunachal Pradesh 5) Goa

19. In Bhavantar Bhugtan Yojana, Madhya Pradesh government would pay the farmers the difference between modal rate (the average prices in major mandis) and the MSP for the kharif crops if the latter prices could not be fetched by them. In this context, MSP stands for ....
1) Minimum Slow Price
2) Model Support Price
3) Minimum Standard Price
4) Minimum Support Price
5) Maximum Support Price

20. National Investment and Infrastructure Fund (NIIF) inks pact worth .... with Abu Dhabi Investment Authority
1) $2 billion 2) $1.5 billion 3) $3 billion
4) $1 billion 5) $1 million

21. NIIF is a fund created by the Government of India for enhancing infrastructure financing in the country. Present CEO of NIIF is.......?
1) Rajiv Dhar 2) Srinivas Jain
3) Subramanayam Amara 4) Sujoy Bose
5) Saurabh Jain

22. USA central bank raised the bench mark interest rate to 1.25 % - 1.5 % recently. Present chair person of the US Federal Reserve is.......
1) Janet Yellen 2) Jim-Yong-Kim
3) Christine Lagarde 4) Suma Chakrabarti
5) Werner Hoyer

23. The deadline for linking Aadhaar with financial investments/ instruments extended till ....
1) March 1, 2018 2) January 31, 2018
3) December 31, 2018 4) April 30, 2018
5) March 31, 2018

24. Which among the following became the first-ever broking arm of a bank to take membership of a commodity exchange by registering itself with NCDEX on 4 December 2017?
1) HDFC Securities
2) Kotak Mahindra Securities
3) Axis Securities 4) ICICI Securities
5) SBI Securities

25. National Commodity & Derivatives Exchange Limited (NCDEX) is an online multi commodity exchange. It was incorporated in ....
1) 2000 2) 1999 3) 2010 4) 2003 5) 2012

26. Where is the headquarters of NCDEX?
1) Delhi 2) Pune 3) Mumbai
4) Kolkata 5) Hyderabad

27. Present CEO of NCDEX is ....
1) Samir Shah 2) Sujay Bose
3) T.S.Vijayan 4) Santosh Kumar Gangwar
5) Arun Jaitley

28. Punch line of NCDEX is ....
1) Pragati Ka Solid Exchange
2) Experience The New
3) The edge is Efficiency
4) Stock of the Nation
5) Reap The Opportunity

29. Government of India engaged which bank to enable online payments at 470 mandis integrated with national portal of electronic National Agriculture Market (e-NAM)?
1) HDFC bank 2) ICICI bank
3) United bank of India 4) Yes bank
5) Bank of Baroda

30. World Bank and .... releases the Financial Sector Assessment (FSA) and Financial System Stability Assessment (FSSA) respectively.
1) AIIB 2) ADB 3) IMF
4) NDB 5) US Federal Bank

31. Union Government on 30 October 2017 set up Alternative Mechanism panel, to consider and oversee mergers among the country's 21 state-run banks. The panel headed by ....
1) Arun Jaitley 2) Urjith Patel
3) P. Radhakrishnan 4) Shiv Pratap Shukla
5) Rajiv Shukla

32. Which committee in 1991 recommended that the actual numbers of public sector banks need to be reduced?
1) Y.V.Reddy 2) Raja Challiah
3) M. Narasimham 4) Bimal Jalan
5) Manmohan Singh

33. In 2014, which committee suggested that government either merge or privatize state-owned banks?
1) Chidambaram 2) Rangarajan
3) Usha Thorat 4) P.J.Nayak
5) Syamala Gopinath

34. Which Bank merged with Kotak Mahindra Bank in 2014?
1) ICICI Bank 2) Axis Bank
3) ING Vysya 4) Indus Ind Bank
5) Karnataka Bank Limited

35. In 2010, which Associate of SBI merged with SBI?
1) State Bank of Hyderabad
2) State Bank of Mysore
3) State Bank of Patiala
4) State Bank of Indore
5) State Bank of Bikaner and Jaipur

36. State Bank of Saurashtra merged with which Bank in 2008?
1) Bank of Baroda 2) Bank of Saurashtra
3) ICICI Bank 4) SBI
5) Union Bank of India

37. RBI has discretionary powers to approve the voluntary amalgamation of two banking companies under the provisions of .... of the Banking Regulation Act, 1949.
1) Section 32A 2) Section 14A
3) Section 44A 4) Section 34A
5) Section 4A

Answers

1-1	11-3	21-4	31-1
2-1	12-4	22-1	32-3
3-5	13-3	23-5	33-4
4-5	14-3	24-3	34-3
5-3	15-3	25-4	35-4
6-5	16-3	26-3	36-4
7-2	17-1	27-1	37-3
8-3	18-2	28-1	
9-4	19-4	29-2	
10-3	20-4	30-3	

టీఆర్‌టీ-2017

ENGLISH METHODOLOGY

METHODS OF TEACHING ENGLISH APPROACHES, METHODS AND TECHNIQUES

'A language teaching method is a single set of procedures which teachers are to follow in the class room. Methods are usually based on a set of beliefs about the nature of language and learning.'

- DAVID NUNAN (2003)

There are variety of terms which are sometimes used interchangeably in the same sense. Method, approach and technique are the terms that have created a lot of confusion in the minds of teachers of language. It is worthwhile to define these terms before the discussion of different methods, approaches and techniques can be taken up.

Teaching is a continuous process. In the process of teaching and learning careful selection of a method or approach is significant. A good teacher always in search of a good method or approach for his/her successful teaching. In fact the selection of a right method or approach paves the way for efficient learning.

ప్రతిభ

Oral fluency is the hall mark of...?



Writer:
Sk. Rahamatulla
Subject Expert

DIRECT METHOD

'A language could best be taught
By using it actively in the class room' -Franke

METHOD

1. An overall procedure for an orderly presentation of language material.
2. Concerned with 'How to teach'?
3. Involves selection, grading, presentation and repetition of instructional material.

Eg: GT Method, Direct Method, Bilingual Method.

APPROACH

1. Refers to the nature of language.
2. It is axiomatic
3. Needs no support to justify its effectiveness.
4. States a point of view or philosophy or an assumption.

Eg: Structural Approach, Communicative Approach

TECHNIQUE

1. Refers to a class room device, a trick or strategy to achieve the objective of teaching.
2. It is implementational.

Eg: Using flash cards, Using substitution tables, Language games etc

METHODS OF TEACHING ENGLISH

GT- METHOD

★ This method was mainly advocated by the German scholars Johann Seidenstucker, Karl Plotz, HS OllenDorf and Johann Meidienger
★ Grammar is believed to be the starting point of instruction

Characteristic features:

★ Also known as Classical method/ Prussian method (USA).
★ Foreign phraseology can be learnt through translation.
★ Word-for word translation is the focus.
★ Vocabulary is taught through bilingual list.
★ Grammar is taught deductively (Rules first-Examples next).
★ Structures of English are learnt by comparing and contrasting with that of mother tongue.
★ Priority is given to accuracy and completeness of sentences.

Advantages:

★ Establishes a bond between foreign phraseology (new ideas) and mother tongue (old ideas). Proceeds from known to unknown.
★ Not required by the teacher to use sophisticated or extensive A.V.Aids.
★ Rapid expansion of vocabulary is possible.

Limitations:

✪ Literal translation (word for word translation) ruins the sense and sometimes becomes ridiculous.
✪ Natural order of language learning (LSRW) is not followed. The teacher takes up reading first followed by writing.
✪ No scope for the students to learn English quickly, the mother tongue influence becomes the hurdle.
✪ Oral practice is neglected.

Characteristic features:

★ Establishes a direct bond between word, idea and experience.
★ Translation in every form is banished from the class room.
★ Attaing oral fluency (speech training) is the prime focus.
★ Vocabulary is taught by means of objects/ natural context.
★ Grammar is taught inductively (Examples first Rules-next)
★ Unit of teaching is a sentence.
★ Extensive use of AV aids.

Advantages:

★ Makes the pupils think in English.
★ Cramming of words is discouraged (memorisation).
★ An English atmosphere is created in the class room.

Limitations:

✪ Concentrates on oral aspect of language learning and ignores reading and writing.
✪ Laborious method as it needs lot of preparation by the teacher.
✪ Complete banishment of use of M.T is not possible.
✪ According to Thomson & Wyatt we cannot for bid the child to think in his mother tongue.
✪ Expensive method as it needs lot of AV Aids.

Bilingual method

★ Invented by Professor C.J. Dodson of Wales University.
★ Mother tongue is used to activate the target language by the teacher.
★ A mid way approach between GT- Method and Direct Method.

Characteristic Features:

★ Mother tongue equivalents of English words are told to the class.
★ Rules of grammar are not taught separately.
★ Word for word translation is not done by the teacher. When the meaning of a word is difficult to explain it is translated into mother tongue.
★ The use of mother tongue is made only at the initial stages. This practice is dropped as soon as students develop sufficient vocabulary of foreign language.
★ Sentence is the unit of teaching.

Advantages:

★ Less expensive than direct method.
★ Not necessary to use costly aids.
★ Easy for the language teacher to deal with a heterogeneous class.

Limitations:

✪ Careless handling of this method would end up as GT method.
✪ May be suitable for adult learners.
✪ Students are likely to develop an undesirable habit of language mix ups that may last long.

Dr. West's New Method

'Learning to read a language is by far
The shortest road to speak and write it.'
- Dr.West

★ This method is also known as Reading method or Text Book method.
★ Dr. M.P.West, the former Director of Education and Principal of Training College in Bengal in Pre Independent India was the propounder of this method.
★ Dr.West says 'the bilingual child does not so much need to speak his second language (English) but rather to read it.'

Characteristic features:

★ A revolt against Direct method.
★ As there are more chances of hearing in correct English for the Indian students, this method therefore envisages emphasis on 'Reading skills'.
★ It gives due importance to Text Books and Readers.
★ Permits the use of mother tongue wherever necessary.
★ Dr.West laid emphasis on silent Reading.

Advantages:

★ Reading helps to make the writing easy.
★ It helps to increase the vocabulary of the students.
★ This method is economical in terms of time and money.

Limitations:

✪ Dr.West's notion that ability to read should be developed before developing the ability to speak does not seem sound because reading has some inner speech in it.
✪ Emphasis on reading rather than speech is against the Psychological principle that we always learn a new language by first speaking it.

TOTAL PHYSICAL RESPONSE

★ Total Physical Response is established by James Asher, an experimental Psychologist.
★ Listening comprehension plays a vital role in language learning.

Characteristic features:

★ Learners learn by doing things.
★ Imperative drills (command) make the learners to acquire the language.
★ This method believes in the fact that children develop Listening competence before they gain speech and expression.
★ This method believes in the Psychological principle advocated by Jean Piaget who holds that child acquires language through motor movement.
★ Grammar is taught inductively.

Advantages:

★ Practice in the target language makes young children speak. Adhering to instructions (following commands) paves the way to acquire the target language.
★ Learning is made permanent as it is experienced.
★ It is more enjoyable and less stressful.

Limitations:

✪ The whole of language cannot be taught through commands.
✪ It is difficult to teach Reading and writing skills through TPR.

MODEL QUESTIONS

1. Oral fluency is the hall mark of ....
   1) GT method 2) Direct method
   3) Bilingual method 4) Dr.West's method
2. 'Imperative drills in the class room'- is the chief tenet of ....
   1) Direct method 2) Reading method
   3) Prussian method 4) TPR
3. The learners cannot be confident in speech in the target language when the teacher seeks to adopt ....
   1) GT method 2) Direct method
   3) TPR 4) Bilingual method
4. To make students speak and write fluently and accurately in the target language is the basic idea of ....
   1) Bilingual method 2) Direct method
   3) GT method 4) Reading method
5. A reaction to GT method is ....
   1) TPR 2) Bilingual method
   3) Prussian method 4) Direct method
6. 'Learning to read a language is by far the shortest road to speak and write' applies to ....
   1) Dr.West's New method 2) TPR
   3) Direct method 4) GT method
7. The restricted use of M.T by the teacher is the principle of ....
   1) GT method 2) Prussian method
   3) Bilingual method 4) Reading method
8. Use of bilingual lists to teach vocabulary prevails in ....
   1) Reform method
   2) Prussian method
   3) Text Book Method
   4) Total Physical method

Answers

1-2 2-4 3-1 4-2 5-4 6-1 7-3 8-2



ముస్తఫా మృతదేహం

డెంగీ లక్షణాలతో బాలుడి మృతి

కాకర్లపహాడ్(నవాబ్‌పేట), న్యూస్‌టుడే : నవాబ్‌పేట మండలం కాకర్లపహాడ్‌కి చెందిన ముస్తఫా(8) డెంగీ లక్షణాలతో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారి కథనం ప్రకారం.. ముస్తఫా 15 రోజుల కింద అనారోగ్యానికి గురికాగా చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఫీవర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. మలేరియా జ్వరమని చెప్పి చికిత్స అందించి ఇంటికి పంపిచారు. ఇంటికి వచ్చిన రెండు రోజులకు జ్వరం మళ్లీ రావడంతో జిల్లా కేంద్రంలోని ప్రైవేటు పిల్లల వైద్యశాలలో చికిత్స చేయించారు. అక్కడ వైద్యులు డెంగీ వ్యాధని చెప్పారు. సోమవారం రాత్రి ఇంటికి రాగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. వైద్యాధికారిణి డా. విజయ లక్ష్మి మాట్లాడుతూ నెల కింద సోదరి అనారోగ్యానికి గురికావడంతో హైదరాబాద్‌లోని ఫీవర్ ఆసుపత్రికి తీసుకెళ్లారని, ముస్తఫా వెంట ఉండటంతో అతడూ అనారోగ్యానికి గురయ్యాడని చెప్పారు. అక్కడనే చికిత్స చేయించాక ఇంటికి తీసుకువచ్చారని చెప్పారు. విషయం తెలిసిన ఎంపీపీ శ్రీనయ్య, మండల తెరాస నేతలు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నేడు ఎంవీఎస్‌లో జాతీయ కార్యశాల

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో రాజనీతిశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో 'ఓటర్ల ప్రవర్తన వ్యూహాలు- సమస్యలు- సవాళ్లు' అనే అంశంపై బుధవారం జాతీయ స్థాయి కార్యశాల నిర్వహిస్తున్నట్లు ఎంవీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ యాదగిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి వివిధ విశ్వవిద్యాలయాల నుంచి నిపుణులు హాజరవుతారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు, ఎన్నికల ప్రవర్తన, ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేసేందుకు రాజకీయ పార్టీలు అనుసరించే వ్యూహాలు, ఎన్నికల ప్రణాళిక, సంస్కరణల వంటి అంశాలపై చర్చిస్తారని అన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఏ నక్షత్రంవారు ఏయే వ్యాపారాలు చేస్తే లాభదాయకం...?, మానసిక ప్రశాంతతకు వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆదిత్య 369 (బాలకృష్ణ, మోహిని).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': మసాలా వంటలు 'చింతకాయ చికెన్', 'గ్రీన్ మసాలా ఫిష్', కారం కారంగా "పొటాటో ఎగ్‌ఆమ్లెట్', చెఫ్స్ స్పెషల్ 'ఆవకాయ మటన్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
10:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
10:15 పిట్టగోడ
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్2 (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: సూపర్ ఎగ్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (ఉ. 9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (మ. 2:00, రా. 7:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (ఉ. 10:00)
- ★ సుఖజీవనం (మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (ఉ. 11:00)
- ★ డా. ఈటీవీ: ENT (ఉ. 11:15)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: గృహప్రవేశం (మోహన్‌బాబు, జయసుధ) 10-00: మార్నింగ్ షో: విచిత్ర వివాహం (గుమ్మడి, భానుమతి) మధ్యాహ్నం: 1-00: మాటినీ: రాజేంద్రుడు–గజేంద్రుడు (రాజేంద్రప్రసాద్, సౌందర్య) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: మొగుడుగారు (వినోద్‌కుమార్, రోజా) రాత్రి: 7-00: ఫస్ట్ షో: అదృష్టవంతులు (ఏఎన్నార్, జయలలిత) 10-00: సెకండ్ షో: మంచుపల్లకీ (చిరంజీవి, సుహాసిని).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్ప్రౌట్స్ చపాతీ ఛాట్ & గోధుమగడ్డి పుట్టగొడుగుల ఉప్మా, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - రాగి అండ్ ఓట్స్ ఇడ్లీ, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - అల్లం స్మూతీ, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - ఉసిరి కొబ్బరికాయ అన్నం & గుమ్మడికాయ దప్పలం, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగ్రై, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - టూటీ ఫ్రూటీ కేక్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - వెజిటబుల్ జ్యూస్ పిప్పి తో రోటి, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - వేరుశెనగ బఠానీల ఛాట్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - కొలంబి పాపిటో టెట్రాలో & శాలి బోటి, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) పచ్చి కందుల చికెన్ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - చాకో చిప్ కుకీస్ & పొటాటో స్ట్రిప్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - మసాలా బఠానీ, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - స్ట్రాబెర్రీ జెల్లీ & స్పైసీ మింట్ యోగర్ట్, మ.3.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా ముర్గ్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), మధ్యాహ్నం: 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: సాయంత్రం: 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, గొల్లపూడి, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, రాత్రి: 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), మధ్యాహ్నం: 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం 03-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా, సాయంత్రం: 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, రాత్రి: 07-00 ఘంటారావం, 07-30 ఇదీసంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 03-01-2018

SVBC: ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, మధ్యాహ్నం: 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 శ్రీకృష్ణ ఆలయదర్శిని, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, సాయంత్రం: 04-30 విలువలు - విజ్ఞానం (ప్రణయకాల ఉత్సవం - తిరుమల), 05-00 లైవ్ ప్రణయకాల ఉత్సవం - తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, రాత్రి: 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - ప్రసన్న సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: ఉదయం: 06-00 శ్రీలలితాసహస్రం, 06-30 హనుమాన్‌చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీకనకధారస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 09-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, సాయంత్రం: 4-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 హనుమాన్‌చాలీసా, 6-00 శ్రీలలితాసహస్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 అయ్యప్ప పడిపూజ, 08-30 శ్రీమద్భగవద్గీత, 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు: ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: సైనికుడు, 11-30 వారెవా, మధ్యాహ్నం: 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, సాయంత్రం: 04-00 బిగ్‌సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ రీరన్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, రాత్రి: 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 రారండోయ్ వేడుకచేద్దాం (రిపీట్).

maa: ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, మధ్యాహ్నం: 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: అతడు, సాయంత్రం: 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, రాత్రి: 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 దసర వచ్చిందయ్య (రిపీట్).

GEMINI: ఉదయం: 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: పెళ్లిచేసుకుందాం, 11-30 నాగిని 2 (రిపీట్), మధ్యాహ్నం: 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆర్య, సాయంత్రం: 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, రాత్రి: 07-00 నాతిచరామి, 07-30 జైజై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక- డబుల్ డోస్, 10-30 సినిమా: నేనున్నాను.

HBO: ఉదయం: 06-00 మ్యూనిక్, 08-47 ది ఎకౌంటెంట్, 11-00 ట్రాన్స్‌ఫార్మర్స్: డార్క్ ఆఫ్ ది మూన్, మధ్యాహ్నం: 01-47 టవర్ ఆఫ్ డెత్, 03-25 బీతోవెన్, సాయంత్రం: 05-01 ఐరన్ మ్యాన్, రాత్రి: 07-12 ది టుక్సెడో.

సమస్యాత్మక భూముల్లో వరి సాగు



రబీ సీజన్‌లో బావులు, బోర్ల కింద సాగుచేసే వరిపైరు చౌడు ఉన్న భూముల్లో సరిగా నిలదొక్కుకోలేక ఎర్రబడి ఎదుగుదల లోపిస్తుంది. ఇలాంటి భూముల్లో వరి నాటుకు ముందు సరైన మెలకువలు పాటిస్తే సమస్యను అధిగమించి మంచి దిగుబడులు పొందవచ్చని కేవీకే శాస్త్రవేత్త టి. యాదగిరిరెడ్డి సూచించారు.

మెలకువలు: ఈ భూముల్లో నీరు ఇంకే స్వభావం తక్కువ కాబట్టి పొలం చుట్టూ మురుగునీరు వెళ్లడానికి కాల్వలు ఏర్పాటు చేసుకోవాలి. మట్టిపరీక్ష చేయించి అవసరం మేరకు జిప్సం వాడాలి. సున్నం పాలు ఎక్కువగా ఉంటే గంధకం వేసుకోవాలి. పచ్చిరొట్ట పైర్లు వేసి పూత సమయంలో నేలలో కలియదున్నాలి. రబీలో అవకాశం లేని చోట కంపోస్టు ఎరువులు వేసుకోవాలి. లేదా పశువుల ఎరువు ఉంటే ఎక్కువగా వేసుకోవచ్చు. భూమిని ఎక్కువగా దమ్ము చేయకూడదు. ఎక్కువ సార్లు దమ్ముచేస్తే పొలం బుడుగెత్తి మొక్కలు సరిగా నిలదొక్కుకోలేవు. ముదురు నారు నాటుకోవాలి. దగ్గర దగ్గరగా నాటుకోవాలి. కుదురుకు కనీసం 4 మొక్కలు నాటుకోవాలి. మొక్క తొలిదశలో, పొట్ట దశలో లవణాల వల్ల వరి మొక్కలకు హాని కలుగుతుంది కాబట్టి నీరు ఎక్కువగా పెట్టాలి. అప్పుడప్పుడు పాత నీరు తీసేస్తూ కొత్త నీరు పెట్టాలి. చెరకు కర్మాగారాల నుంచి వ్యర్థ పదార్థాలను తెచ్చి జిప్సమ్‌కు బదులుగా వాడుకోవచ్చు. ఎకరాకు 1 టన్ను ప్రెస్‌మడ్‌ను వేసుకోవచ్చు. ఈ భూమిలో జింక్ లోపం బాగా కన్పిస్తుంది. కాబట్టి ఎకరానికి 20 నుంచి 40 కిలోల జింకు సల్ఫేట్ వేసుకోవాలి. పైపాటుగా పైరుపై జింక్‌లోపం గమనిస్తే లీటరు నీటికి 2 గ్రాముల జింక్‌సల్ఫేట్ కలిపి పిచికారి చేసుకుని జింక్ లోపాన్ని నివారించుకోవచ్చు. భూసార పరీక్షలకు అనుగుణంగా రసాయనిక ఎరువులు వాడాలి. భాస్వరం, సూపర్‌ఫాస్ఫేట్ రూపంలో వేయాలి. ఇందులో కాల్షియం, గంధకం ఉండి చౌడు విరగడానికి ఉపయోగపడుతుంది. పాలచౌడు నేలలైతే మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయకూడదు. రైతులు సమస్యాత్మక భూముల్లో సాగు చేసేటపుడు వరి రకాలను ఎంచుకోవడం లోనూ జాగ్రత్తలు పాటించాలి.

– న్యూస్‌టుడే, గరిడేపల్లి

వ్యాధి సోకిన జీవాలకు చికిత్స



జీవాలకు వ్యాధి సోకినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని సంగారెడ్డి జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ రామారావు రాథోడ్ తెలిపారు.

★ సన్న జీవాలకు వ్యాధిని తట్టుకునే శక్తి తక్కువ. అందుకే వ్యాధి సోకినట్లు అనుమానం వచ్చిన వెంటనే చికిత్స ప్రారంభించటం మంచిది. ఎంత త్వరగా చికిత్స ప్రారంభిస్తే అంత త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.

★ వ్యాధి సోకిన జీవాలను మంద నుండి వేరుచేసి ప్రత్యేకంగా చికిత్స చేయాలి. మందతో పంపించటం వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువవుతుంది. వ్యాధి ముదిరితే చికిత్స కష్టంగా మారుతుంది.

★ వ్యాధి సోకినప్పుడు యాంటిబయాటిక్ ఇంజక్షన్లు వైద్యుల సలహా ప్రకారం వాడాలి.

★ జ్వరం తగ్గటానికి పారాసిటమాల్ ఇంజక్షన్లు, నొప్పులు, వాపులు తగ్గటానికి తగిన మందులు వాడాలి.

★ నీరసం, ఆకలిలేమి తగ్గటానికి, మేత మేయటానికి బీ-కాంప్లెక్స్, లివర్‌కు సంబంధించిన ఇంజక్షన్లు వాడితే ప్రయోజనం ఉంటుంది.

★ డీహైడ్రేషన్ తగ్గటానికి డెక్ట్రోజ్ సెలైన్ రక్తనాళాల్లోకి ఎక్కించాలి.

★ నోటిపుండ్లను 1 శాతం పొటాషియం పర్మాంగనేటు ద్రావణంతో శుభ్రంచేసి, జింక్ ఆక్సైడ్ ఆయింట్‌మెంట్ పూయాలి. ముఖంపైన, కాళ్ల పైన పుండ్లకు ఈగ, దోమలు వాలకుండా వేపనూనె వంటివి వాడాలి.

★ జీవాలు వ్యాధులకు గురయినప్పుడు మేత మేయక నీరసంతో చనిపోతుంటాయి. ఈ జీవాల సంరక్షణపై ప్రత్యేకదృష్టి సారించకపోతే ఇబ్బందులు తలెత్తుతాయి. రాగి, జొన్న జావ లేదా అరటిపళ్లు తినిపించాలి. అందులో చిటికెడుఉప్పు, కొద్దిగా బెల్లంకలిపి ఇవ్వాలి. నమిలేందుకు వేపాకు లేత కొమ్మలు అందుబాటులో ఉంచాలి. విరేచనాలతో బాధపడుతూ, మరీ నీరసంగా ఉన్న జీవాలకు కొబ్బరి నీళ్లు తాగించాలి.

★ యాంటిబయాటిక్ మందుల్ని విచక్షణారహితంగా వాడకూడదు. యాంటిబయాటిక్ మందులను వాడటం ప్రారంభిస్తే 3-5 రోజుల పాటు వరుసగా వాడాలి. అలాకాకుండా మధ్యలో వేరే యాంటిబయాటిక్ వాడకూడదు.

★ పొటాషియం పర్మాంగనేటు ద్రావణాన్ని చిక్కగా తయారుచేసి వాడితేనే ప్రయోజనం ఉంటుందన్నది అపోహ మాత్రమే. ఎక్కువ మోతాదులో వాడితే దుష్ఫలితాలు ఉంటాయి.

– న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

తుది అంకానికి ఈసీసీ కప్-2017 టోర్నీ

నేడు సీనియర్స్, జూనియర్స్ ఫైనల్స్


తలపడుతున్న ఆదర్శ డిగ్రీ కళాశాల (మ.నగర్), హాసిని బీపెడ్ కళాశాల (కొల్లాపూర్) క్రీడాకారులు

మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే : నారాయణ విద్యా సంస్థల సహకారంతో నిర్వహిస్తున్న 'ఈసీసీ కప్ -2017' టోర్నీలోని మ్యాచ్‌లు తుది అంకానికి చేరాయి. మంగళవారం ఎండీసీఏ మైదానంలో నిర్వహించిన పోటీల్లో సీనియర్స్ విభాగంలో ఆదర్శ డిగ్రీ కళాశాల మహబూబ్‌నగర్ జట్టు ఫైనల్స్‌కు చేరింది. ఇప్పటికే సీనియర్స్ ఫైనల్స్‌కు ఎస్వీ డీసీ మ.నగర్ జట్టు, జూనియర్స్ ఫైనల్స్‌కు ప్రతిభ జూనియర్ కళాశాల మహబూబ్‌నగర్, చైతన్య జూనియర్ కళాశాల మ.నగర్ జట్లు చేరుకున్నాయి. బుధవారం ఎండీసీఏ మైదానంలో తుది పోరులు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం జరిగే ముగింపు వేడుకలకు జిల్లా ఎస్పీ అనురాధ విజేత జట్లకు బహుమతులు ప్రదానం చేయనున్నారు. పోటీలను వ్యాయామ ఉపాధ్యాయులు అబ్దుల్లా, రాంచందర్ పర్యవేక్షించారు.

ఫైనల్స్‌కు ఆదర్శ జట్టు : సీనియర్స్ విభాగంలో రెండో సెమీ ఫైనల్ పోరులో ఆదర్శ డిగ్రీ కళాశాల (మహబూబ్‌నగర్) జట్టు బీఆర్ఆర్ డిగ్రీ కళాశాల (జడ్చర్ల)పై 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి ఫైనల్‌కు చేరింది. మొదట బ్యాటింగ్ చేసిన బీఆర్ఆర్ (జడ్చర్ల) జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 76/3 పరుగులు చేసింది. మహేశ్‌బాబు 39, రవితేజ 19 పరుగులు చేశారు. హరిబాబు 1 వికెట్ తీయగా, ఇద్దరు రనౌట్ల రూపంలో వెనుదిరిగారు. అనంతరం లక్ష్య ఛేదనకు బరిలోకి దిగిన ఆదర్శ డిగ్రీ కళాశాల (మహబూబ్‌నగర్) జట్టు 9.2 ఓవర్లలో 79/1 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించి ఫైనల్‌కు చేరింది. ఉమామహేశ్ 39, అర్జున్ 26 పరుగులు సాధించారు. 39 పరుగులు చేసిన ఉమామహేశ్ (ఆదర్శ)కు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ దక్కింది.


ఉమామహేశ్ (ఆదర్శ)

చైతన్యపై ఆదర్శ గెలుపు : ఆదర్శ డిగ్రీ కళాశాల (మ.నగర్) జట్టు చైతన్య డిగ్రీ కళాశాల (అచ్చంపేట) జట్టుపై 30 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆదర్శ జట్టు నిర్ణీత ఓవర్లలో 69/5 పరుగులు చేసింది. అర్జున్ 26 పరుగులు, ప్రవీణ్ 12, జాన్సన్ 10 పరుగులు చేశారు. సైదులు 2, శ్రీను, మధు చెరో వికెట్ తీశారు. అనంతరం చైతన్య జట్టు నిర్ణీత ఓవర్లలో కేవలం 39/5 పరుగులు మాత్రమే చేసి ఓటమి చవిచూసింది. మధు 10 పరుగులు చేశాడు. రాకేశ్‌యాదవ్ 2, భాను చందర్ 2 వికెట్లు తీశారు. 26 పరుగులు చేసిన అర్జున్ (ఆదర్శ)కు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ వరించింది.


అర్జున్ (ఆదర్శ)

హాసినిపై నెగ్గిన ఆదర్శ : ఆదర్శ డిగ్రీ కళాశాల (మ.నగర్) జట్టు హాసిని ఫిజికల్ ఎడ్యుకేషన్ జట్టు (కొల్లాపూర్)పై 13 పరుగుల తేడాతో గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆదర్శ జట్టు నిర్ణీత ఓవర్లలో 62/2 పరుగులు చేసింది. అర్జున్ 25, రాకేశ్ యాదవ్ 23 పరుగులు చేశారు. రాఘవేందర్, సురేందర్ చెరో వికెట్ తీశారు. అనంతరం హాసిని జట్టు నిర్ణీత ఓవర్లలో 49/4 పరుగులు మాత్రమే చేసి ఓడింది. రాజశేఖర్ 15, శ్రీను 14 పరుగులు చేశారు. రాకేశ్ యాదవ్ 2, భానుచందర్ 1 వికెట్ తీశారు. 23 పరుగులు, 2 వికెట్లు తీసిన రాకేశ్‌యాదవ్ (ఆదర్శ)కు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ దక్కింది.


రాకేశ్‌యాదవ్ (ఆదర్శ)

64 పరుగులతో ఆదర్శ ఘన విజయం : ఆదర్శ డిగ్రీ కళాశాల (మ.నగర్) జట్టు పీహెచ్‌ఆర్ఎం (మ.నగర్) జట్టుపై 64 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆదర్శ జట్టు నిర్ణీత ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 100 పరుగులు చేసింది. ఉమామహేశ్ 35 పరుగులు, అర్జున్ 32, రాకేశ్ యాదవ్ 18 పరుగులు చేశారు. ఫయాజ్ 1 వికెట్ తీశాడు. అనంతరం పీహెచ్‌ఆర్ఎం లక్ష్య ఛేదనలో చతికిలపడి నిర్ణీత ఓవర్లలో కేవలం 36/6 పరుగులు మాత్రమే చేసి ఓటమి చవిచూసింది. రాకేశ్ 14 పరుగులు చేశాడు. శ్రీను 3, భానుచందర్ 1 వికెట్ తీశాడు. 35 పరుగులు చేసిన ఉమామహేశ్ (ఆదర్శ)కు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ వరించింది.


ఆదర్శ డిగ్రీ కళాశాల క్రీడాకారుడి బ్యాటింగ్


హాసిని బీపెడ్ కళాశాల క్రీడాకారుడి బౌలింగ్ విన్యాసం


ఫైనల్‌కు చేరిన ఆదర్శ డిగ్రీ కళాశాల జట్టు

నేడే ఫైనల్స్...

☛ **సీనియర్స్ ఫైనల్..**
స్వామి వివేకానంద్ డిగ్రీ కళాశాల మహబూబ్‌నగర్ × ఆదర్శ డిగ్రీ కళాశాల మహబూబ్‌నగర్ 8 గంటలకు

☛ జూనియర్స్ ఫైనల్..
ప్రతిభ జూనియర్ కళాశాల మహబూబ్‌నగర్ × చైతన్య జూనియర్ కళాశాల మహబూబ్‌నగర్ 10 గంటలకు

13, 14 తేదీల్లో విరసం రాష్ట్ర మహాసభలు

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ఈ నెల 13, 14 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో విప్లవ రచయితల సంఘం 26వ రాష్ట్ర మహాసభలు ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రొ. హరగోపాల్ వెల్లడించారు. కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను మంగళవారం మహబూబ్‌నగర్ టీఎన్జీఓ భవనంలో ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రొ. హరగోపాల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకంగా కేంద్రంలో పాలన కొనసాగుతుందని విమర్శించారు. దేశంలో బ్రాహ్మణీయ హిందూ ఫాసిజం వేగంగా విస్తరిస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్రమోది నేతృత్వంలో సంఘ్ పరివార్ ప్రజాస్వామ్య వ్యతిరేక కార్యక్రమాలకు పూనుకుంటుందని ఆరోపించారు. హిందూ జాతీయతను కాదన్న వారందరిని దేశద్రోహులుగా చిత్రీకరించేందుకు యత్నిస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా దళితులు, వామపక్ష భావాలున్నవారిపై దాడులు జరుగుతున్నాయని వాపోయారు. వివక్ష, ఆధిపత్యం లేని సమాజం నిర్మాణమే విప్లవ రచయితల సంఘం ముఖ్యధ్యేయంగా ముందుకెళుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ నెల 13, 14 తేదీల్లో మహబూబ్‌నగర్‌లోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాలులో నిర్వహించనున్న మహాసభల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఫణి మాట్లాడుతూ ప్రజాస్వామిక ఆలోచనలను విస్తరించటానికి విరసం కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. రాష్ట్రమహాసభల ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షుడు ఎ. రాజేంద్రబాబు, ప్రతినిధులు జలజం సత్యనారాయణ, ఐకాస జిల్లా ఛైర్మన్ రాజేందర్‌రెడ్డి, జి.యాదగిరి, సి.రాంమోహన్, సుభాస్, సతీష్ రెడ్డి, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి, వామన్‌కుమార్, బాలకిషన్, ఉదయమిత్ర, ఖలీల్ పాల్గొన్నారు.


గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ప్రొ.హరగోపాల్ తదితరులు

బాధ్యతగా పనిచేస్తేనే గుర్తింపు

జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్

మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే : ఉద్యోగులు తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తేనే తగిన గుర్తింపు లభిస్తుందని జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్ అన్నారు. మంగళవారం జడ్పీ సమావేశ మందిరంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేకు కోసి ఉద్యోగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. తాను జిల్లా మొత్తం తిరగాల్సి ఉంటుందని జడ్పీ ఛైర్మన్ లేరన్న కారణంతో వేళకు ముందే ఇళ్లకు వెళ్లడం వంటివి సరికాదన్నారు. జడ్పీటీసీలు శ్రీదేవి, సూర్యప్రకాశ్ రెడ్డి, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుండు శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు షబ్బీర్ అహ్మద్, జడ్పీ సూపరింటెండెంట్‌లు శ్రీహరి, విజయ్‌కుమార్, బాల్‌రెడ్డి, ఎం.కరుణశ్రీ, వేదవతి, కె.కరుణశ్రీ జడ్పీ ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


కేకు కోస్తున్న జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్

నేడు భగవద్గీత సార సంగ్రహం పుస్తకావిష్కరణ

మహబూబ్‌నగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే : తితిదే, హిందూ ధర్మప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో రూపొందించిన భగవద్గీత సారసంగ్రహం పుస్తకావిష్కరణ ఉంటుందని తితిదే కార్యక్రమ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త ఉత్తరపల్లి రామాచారి ఒక ప్రకటనలో తెలిపారు. భగవద్గీతలోని 700 శ్లోకాల్లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా సేకరించిన 33 శ్లోకాలతో పుస్తక రూపంలో అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ శ్లోకాలపై ఫిబ్రవరి 3న విద్యార్థులతో సామూహిక పారాయణం ఉంటుందన్నారు. బుధవారం తితిదే కల్యాణ మండపంలో ఉదయం 11గంటలకు పుస్తకావిష్కరణ ఉంటుందని, ఇందులో పాఠశాల యాజమాన్యాలు, ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు.

నిర్లక్ష్యపు మంట.. వాహనదారులకు తంటా



ప్రధాన రహదారుల పక్కన ఇటుక బట్టీలను నిర్వహించేవారు, ఇటుకలను లోపలి వైపున కాల్చకుండా, రహదారి పక్కనే పేర్చి మంట పెడుతుండడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. గాలివాటంతో రోడ్డు పైకి ఎగిసివస్తున్న పొగ, ఇటుకలు కాలిన తరవాత ఏర్పడే బూడిద కళ్లలో పడుతూ అవస్థలకు గురవుతున్నారు. రెవెన్యూ అధికారులు కూడా వీరి చర్యలను చూసీ చూడనట్లుగా వదిలేస్తున్నారు. కోయిలకొండకు వెళ్లే దారిలో వెంకటాపూర్ గ్రామ శివారులో ప్రయాణికులకు ఇబ్బందులు కలిగే విధంగా ఉన్నటువంటి ఇటుక బట్టీని 'ఈనాడు' తన కెమెరాలో బంధించింది.

– ఈనాడు, మహబూబ్‌నగర్

మతాలు వేరైనా మనుషులొక్కటే

అయ్యప్పస్వాములకు అల్పాహారం పంపిణీ చేసిన ముస్లిం సోదరులు

మహబూబ్‌నగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే : కులాలు, మతాలు మనిషి సృష్టించినవేనని.. మతాలు వేరైనా మనుషులొక్కటేనని పాలమూరులో మైనార్టీ సోదరులు చాటి చెప్పారని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లో 39వ వార్డు తెరాస నాయకుడు రియాసత్‌ఖాన్ ఆధ్వర్యంలో సద్దలగుండు, రాజేంద్రనగర్‌లోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములకు అల్పాహారం పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. పండుగలు సోదరభావాన్ని, సఖ్యతను పెంపొందిస్తాయని అన్నారు. ముస్లిం సోదరులు అయ్యప్ప పూజలు జరిపించి అన్నదానం చేయడం శుభపరిణామమని అన్నారు. ఈ సందర్భంగా అక్కడి అయ్యప్ప ఆలయంలో హిందూ, ముస్లింలు కలిసి పూజలు చేశారు. సోదరభావంతో మెలుగుతూ జిల్లా అభివృద్ధికి కలిసి నడుద్దామని ఆలయంలో ప్రతినబూనారు. పురపాలక ఛైర్‌పర్సన్ రాధ, సత్యశాంతి సందేశ కేంద్రం అధ్యక్షుడు నాసిర్‌మజారి, అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజుదేశ్‌పాండే, పట్టణ కార్యదర్శి సీమ నరేందర్, రమేశ్, సతీష్, నరేశ్‌యాదవ్, ప్రమోద్, ముస్లిం నాయకులు రియాసత్, మక్సూద్, నాజిమ్, జావిద్, తఖీ, అబ్దుల్ హజీబ్, షకీర్, రహమాన్, మేరాజ్, ఉమర్, గురుస్వాములు సురేశ్, రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప ఆలయంలో హారతి ఇస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, పురపాలక ఛైర్‌పర్సన్ రాధ, ముస్లిం సోదరులు

పీయూ విద్యార్థుల 5కె రన్

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : పాలమూరు విశ్వవిద్యాలయంలో బుధవారం నిర్వహించే మహనీయుల ఆశయ సాధన సదస్సు సన్నాహకంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం 5 కె రన్ నిర్వహించారు. జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, అంబేడ్కర్ చిత్రపటాలతో విద్యార్థులు పరుగులో పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కుమారస్వామి, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ వినోద్, పీయూ విద్యార్థి ఐకాస వ్యవస్థాపక ఛైర్మన్ ప్రకాశ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాముడు, బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పృథ్వీరాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్, పీయూ అధ్యక్షుడు ఆంజనేయులు, బీఈడీ అభ్యర్థుల సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్ పాల్గొని మాట్లాడారు. మహనీయుల ఆశయ సాధన కోసం యువత పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వివక్షలు, అసమానతలు లేని సమాజం కోసం కృషి చేయాలని చెప్పారు. అంబేడ్కర్ స్ఫూర్తిగా మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయనున్నట్లు వెల్లడించారు.



పరుగులో పూలే దంపతులు, అంబేడ్కర్ చిత్రపటాలతో పీయూ విద్యార్థులు

మహబూబ్‌నగర్ పురపాలిక ఇన్‌ఛార్జి కమిషనర్‌గా రాంచందర్



పురపాలిక ఛైర్‌పర్సన్ రాధతో మాట్లాడుతున్న దేవ్‌సింగ్‌నాయక్



రాంచందర్

కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లా ఫారెస్టు సెటిల్‌మెంట్ అధికారి రాంచందర్‌కు మహబూబ్‌నగర్ పురపాలక కమిషనర్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ మంగళవారం సాయంత్రం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. రాంచందర్ బుధవారం మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఉన్నాయి. మహబూబ్‌నగర్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన దేవ్‌సింగ్‌ను జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి సరెండర్ చేయడంతో నాటకీయ పరిణామాల మధ్య రాంచందర్‌కు మున్సిపల్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.

బాధ్యతల స్వీకరణకు ముందుకురాని ఆర్డీవో

పాలమూరు పురపాలకం : మహబూబ్‌నగర్ పురపాలక సంఘ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించేందుకు ఆర్డీవో లక్ష్మీనారాయణ ముందుకు రాలేదు. కలెక్టర్ రొనాల్డ్‌రోస్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఆయన మంగళవారం బాధ్యతలు చేపట్టాల్సి ఉంది. ఆయన విధుల్లో చేరుతారని తెలిసి కమిషనర్ దేవ్‌సింగ్‌నాయక్ ఉదయం 11.30 గంటలకు పురపాలిక చేరుకుని వేచి చూశారు. లక్ష్మీనారాయణ వస్తే ఆయనకు బాధ్యతలు అప్పగించి ఇక్కడి నుంచి రిలీవ్ ఆర్డర్‌తో డీఎంఏకు వెళ్లాలని భావించారు. కాని ఆర్డీవో లక్ష్మీనారాయణ మాత్రం బాధ్యతలు స్వీకరించేందుకు రాలేదు. ఉన్న పనులతోనే తలమునకలు అవుతుండగా అదనంగా పురపాలిక పనులు భారమవుతాయని ఆర్డీవో భావిస్తున్నారని, ఈ విషయాన్నే కలెక్టర్‌తో చెప్పినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. కాగా కమిషనర్ దేవ్‌సింగ్‌నాయక్ ఎప్పటిలాగే తన ఛాంబర్‌లో విధులు నిర్వహించడం గమనార్హం. ఇక్కడ ఛార్జి అప్పగించి రిలీవ్ అయ్యేవరకు తాను కమిషనర్‌గా విధుల్లో ఉన్నట్లేనన్నారు. ఈ క్రమంలోనే ఛైర్‌పర్సన్ రాధ ఉన్నట్లు సమాచారం తెలుసుకున్న కమిషనర్ దేవ్‌సింగ్‌నాయక్ ఆమె ఛాంబర్‌కు చేరుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తన ఛాంబర్‌కు వెళ్లిన కమిషనర్ దేవ్‌సింగ్‌నాయక్ ఆయా విభాగాల సిబ్బందితో మాట్లాడారు. మధ్యాహ్నం 2.30 గంటల తరవాత తన నివాసానికి వెళ్లిన ఆయన మళ్లీ సాయంత్రం వచ్చి విధులు నిర్వహించారు. కొన్ని దస్త్రాలపై కూడా సంతకాలు చేసినట్లు సమాచారం.

4, 5 తేదీల్లో ఉపాధ్యాయులకు అవగాహన

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్తు, కేజీబీవీ, గురుకుల పాఠశాలల భౌతిక, రసాయనశాస్త్రం, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులకు ఈ నెల 4, 5 తేదీల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సోమిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని బీఈడీ కళాశాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసే కార్యక్రమంలో వాణి ఎంటర్‌ప్రైజెస్ ఆపరేషన్ మేనేజర్ డా. సంయుక్త సైంటిఫిక్ మూవింగ్ గ్లోబ్ అనే అంశంపై అవగాహన కల్పిస్తారని అన్నారు. వచ్చే సమయంలో టీఎల్ఎం నిధుల నుంచి రూ. 4,760ల చెక్‌ను వాణి ఎంటర్ ప్రైజెస్ పేరున తీసుకురావాలన్నారు. ఈ నెల 4న ఉదయం 10 గంటలకు అడ్డాకుల, బాలానగర్, భూత్పూర్, సీసీకుంట, దేవరకద్ర, హన్వాడ, గండీడ్, మహబూబ్‌నగర్ గ్రామీణం, మధ్యాహ్నం రెండు గంటలకు జడ్చర్ల, కోయిల్‌కొండ, మహబూబ్‌నగర్ అర్బన్, మిడ్జిల్, మూసాపేట, నవాబుపేట, రాజాపూర్, ఈ నెల 5న దామరగిద్ద, ధన్వాడ, కోస్గి, కృష్ణ, మద్దూర్, మాగనూర్, మక్తల్, మరికల్, నారాయణపేట, నర్వ, ఉట్కూర్ మండలాలకు చెందిన ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.

కాంగ్రెస్ గూటికి హన్వాడ జడ్పీటీసీ



కుంతియా, ఉత్తమ్, జైపాల్‌రెడ్డి, చిన్నారెడ్డి, సంపత్‌లతో జడ్పీటీసీ సభ్యురాలు నారాయణమ్మ, సురేందర్‌రెడ్డి

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : హన్వాడ జడ్పీటీసీ సభ్యురాలు నారాయణమ్మ, ఆమె కుమారుడు సురేందర్‌రెడ్డితోపాటు పలువురు నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం హన్వాడ నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లారు. గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి కుంతియా, పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు చిన్నారెడ్డి, సంపత్‌కుమార్, డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్‌లు పాల్గొన్నారు. కొంతకాలంగా హన్వాడ జడ్పీటీసీ సభ్యురాలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని జరుగుతున్న ప్రచారానికి దీనితో తెర పడినట్లు అయింది.

జడ్చర్ల

ఆరెకటిక సంఘం అధ్యక్షుడిగా రమేష్‌జీ

రాయపల్లి(రాజాపూర్), న్యూస్‌టుడే : రాయపల్లిలో మంగళవారం ఆరెకటిక సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు కిషన్‌జీ తెలిపారు. అధ్యక్షుడిగా రమేష్‌జీ, గౌరవ అధ్యక్షుడిగా నాగోజీ, ప్రధాన కార్యదర్శిగా మైబు, ఉపాధ్యక్షునిగా పెంటాజీ, శంకర్, శ్రీను, హరీష్, శ్రీశైలం, కార్యదర్శులుగా మహేష్, మల్లేష్, బాబులాల్, సభ్యులుగా యాదమ్మ, మల్లుబాయి, లక్ష్మీబాయిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆరెకటిక సంఘం నాయకులు మహేశ్వర్, బాబులాల్, రాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై వేధింపులు తగదు

మిడ్జిల్ : జిల్లాలె దళిత, బడుగు బలహీనవర్గాల ఉపాధ్యాయులపై అధికారులు వేధింపులకు పాల్పడటం తగదని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ మేరకు తహశీల్దార్ పాండునాయక్‌కు వినతిపత్రం అందించారు. నాయకులు భీంరాజు, గణేష్, జంగయ్య, దాసు, అంజి, రమేష్, లింగమయ్య, జీవన్, నర్సింహ, రాజు, శేఖర్, పాల్గొన్నారు.

నవాబ్‌పేట : మండల విద్యాధికారి అనంతప్పను ఇబ్బందులకు గురిచేయటం తగదని మండల దళిత సంఘాల నాయకులు డిమాండు చేశారు. మంగళవారం మండల కేంద్రంలో డీబీఎస్‌యూ, ఎమ్మార్పీఎస్, బీఎస్పీ నాయకులు మాట్లాడారు. సమావేశంలో రాంచంద్రయ్య,యాదయ్య, కృష్ణ, కోస్గి బాలయ్య పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం



జడ్చర్ల : లక్ష్మీనర్సింహ్మస్వామి కల్యాణోత్సవంలో భక్తులు..



బాలానగర్ : సామూహిక వ్రతంలో పాల్గొన్న భక్తులు..



మిడ్జిల్ : ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న నాయకులు

జడ్చర్ల పట్టణం : బాదేపల్లిలోని సాయినగర్‌కాలనీ సకల దేవతల ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని మంగళవారం లక్ష్మీనర్సింహ్మస్వామి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేడుకను తిలకించడానికి భక్తులు తరలివచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు పాలాది లక్ష్మీనారాయణ, బాదం వెంకటేశ్వర్లు, శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

కిష్టారం(జడ్చర్ల పట్టణం) : కిష్టారంలోని హనుమాన్ ఆలయంలో మంగళవారం పౌర్ణమి ఆంజనేయుడు, శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శ్రీశైలం, వెంకటయ్య, వెంకటేశ్, సురేందర్, శేఖర్, రాము, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

పెద్దరేవల్లి(బాలానగర్) : పెద్దరేవల్లి శివారు గుట్టపై ఉన్న తిరుమలనాథ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మంగళవారం ఆలయం ఆవరణలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు. పెద్దరేవల్లి, చిన్నరేవల్లి, తిమ్మారెడ్డిపల్లి గ్రామాలతో పాటు కందుకూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి వ్రతాలను ఆచరించారు. బాలానగర్ తహశీల్దారు రమాబాయి తిరుమలనాథ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి తొమ్మిది గంటలకు రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ సాధు వెంకట్‌రెడ్డి తెలిపారు. సర్పంచి మాధవి, రఘుమారెడ్డి, ఆర్ఐ నారాయణ, శశికాంత్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామి ఆలయంలో ...

వెలుగొమ్ముల(మిడ్జిల్) : వెలుగొమ్ముల చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా సాగుతున్నాయి. మంగళవారం తెరాస జిల్లా నాయకులు బాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్, శ్రీనివాసులు గుప్తా, ఛైర్మన్ నాగేశ్వర్‌గౌడ్, నాయకులు సాయిలు, మణ్యంరెడ్డి, నర్సింహరెడ్డి, తదితరులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రసాదాలు అందజేశారు. నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, ఉత్సవాలకు పెద్దపీట వేస్తూ నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు.

నేడు బాలానగర్ మండల సర్వసభ్య సమావేశం

బాలానగర్, న్యూస్‌టుడే : బాలానగర్ మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఎంపీపీ భాగ్యమ్మ అధ్యక్షతన నిర్వహించనున్న సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రాదేశిక సభ్యులు, సర్పంచులు హాజరు కావాలని కోరారు.

నేడు ఈ-నామ్ భవనాన్ని ప్రారంభించనున్న మంత్రి

జడ్చర్ల గ్రామీణం, న్యూస్‌టుడే : బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో కొత్తగా ఏర్పాటు చేసిన ఈ-నామ్ వ్యవస్థ అమలు కోసం ఏర్పాటుచేసిన భవనాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి ప్రారంభిస్తున్నట్లు ఛైర్‌పర్సన్ శోభ తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా ట్రేడర్లు టెండరు వేసేందుకు ఏర్పాటు చేసిన కంప్యూటర్లు, గదిని ప్రారంభిస్తారని చెప్పారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

కొత్తపల్లి(మిడ్జిల్) : చిల్వేరు గ్రామశివారు దుందుభి వాగు నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు. మంగళవారం సాయంత్రం గ్రామశివారు దుందుభి వాగు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించగా మూడు ట్రాక్టర్లు పట్టుబడినట్లు తెలిసింది. ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఉపాధ్యాయుడి ఎంపిక

నవాబ్‌పేట, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని గీతాంజలి కళాశాల తెలుగు అధ్యాపకుడు జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ జహీర్ అక్తర్ తెలిపారు. ఇటీవల మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తెలంగాణ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని 10కి.మీ, 5కి.మీ, 400 మీటర్లు, 1,500 మీటర్ల పరుగుపందెంలో రాణిఇంచి 3 బంగారు, ఒక రజతం, 2 కాంస్య పతాకాలను సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా అధ్యాపకున్ని కళాశాల డైరెక్టర్లు విజయ్, భానుప్రకాష్, రహత్, జ్యోతి అభినందించారు.

విలీన గ్రామాలపై స్పందించాలి

మరికల్(నవాబ్‌పేట) : అధికారులు స్పందించి విలీన గ్రామాల సమస్యలను పరిష్కరించాలని మరికల్ గ్రామస్థులు డిమాండ్ చేశారు. గ్రామ ప్రధాన రహదారిపై బైఠాయించి దీక్షలు చేపట్టారు. ప్రజల సౌలభ్యం కోసం మరికల్‌ను మండలంగా గుర్తించాలన్నారు. విలీన గ్రామాల్లో అన్ని పథకాలను పూర్తిస్థాయిలో అందించటం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు సత్వరమే స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. లేకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు వీరసింహారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రామ్మోహన్‌శర్మ, దామోదర్‌రెడ్డి, కృష్ణాచారి, రాజు, సత్తయ్య, నర్సింహులు, చెన్నయ్య, కరీం, వెంకటయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యవర్గం ఎంపిక

నవాబ్‌పేట : కాంగ్రెస్ మరికల్ గ్రామశాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఎస్.నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మామిళ్ళ రాజేందర్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా మ్యాదరి చెన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా కైసర్ ఉస్సేన్, సంయుక్త కార్యదర్శిగా కమ్మరి నీలం, కోశాధికారి మిద్దె మల్లేష్‌లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాడీవేడిగా కావేరమ్మపేట గ్రామసభ

రోడ్డు మూసివేతపై నిరసన ● పంచాయతీ స్థలాలపై చర్చ



వాగ్వాదానికి దిగినవారిని శాంతింపజేస్తున్న సర్పంచి

కావేరమ్మపేట(జడ్చర్ల గ్రామీణం) : కావేరమ్మపేట మేజర్ పంచాయతీలో మంగళవారం నిర్వహించిన గ్రామసభ వాడీవేడిగా కొనసాగింది. సర్పంచి బుక్కా వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, వివిధ పార్టీల నాయకులు, యువకులు పాల్గొని పలు సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీ కార్యాలయం ఎదురుగా జాతీయ రహదారిపై గత నెలలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన తర్వాత అక్కడి నుంచి బండమీదపల్లి, వల్లూరులకు వెళ్లేందుకు రోడ్డు మధ్యలో ఉన్న ఖాళీని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మూసివేసిన విషయం తెలిసిందే. కావేరమ్మపేటకు చెందిన వ్యాపారులు, స్థానికులు కొందరు రోడ్డును తెరిపించాలని పట్టుబట్టారు. బండమీదపల్లి వార్డు సభ్యుడు రాంప్రసాద్ ఈ సమస్యపై మాట్లాడే ప్రయత్నం చేయగా గ్రామస్థులు తీవ్రస్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేశారు. అజాగ్రత్త వల్లనే ప్రాణాలు పోయాయని, రోడ్డు వల్ల కాదని పేర్కొన్నారు. రోడ్డు మూసివేయడంతో వ్యాపారాలు దెబ్బతింటున్నాయని, రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. త్వరలో అంతర్గత రోడ్డు ఏర్పాటు చేసేందుకు మంత్రి, జాతీయ రహదారి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని సర్పంచి వివరణ ఇచ్చారు. ప్రమాదాలు జరగటం వల్లనే మూసివేయాల్సి వచ్చిందని నచ్చజెప్పగా శాంతించారు. పంచాయతీ 10 శాతం భూములను పీఆర్టీయూ కోసం కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. పంచాయితీ స్థలాలను కాపాడాలని వార్డు సభ్యులు కోరారు. వ్యక్తిగత మరుగుదొడ్లు, పారిశుద్ధ్య చర్యలపై పలువురు ప్రశ్నించారు. భాజపా నాయకులు ర్మామోహన్, నాగరాజు తదితరులు కేంద్రం కేటాయిస్తున్న నిధుల వినియోగంపై ఆరాతీశారు.

మరికొందరు నీరు, రోడ్లు, కాల్వల సమస్యలపై వివరించారు. సర్పంచి వెంకటేశం మాట్లాడుతూ పంచాయతీ స్థలాలను అగ్నిమాపక కేంద్రం, విద్యుత్తు, ఇతర శాఖల కార్యాలయాలు, మహిళా, రైతు సంఘాలకు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సమస్యల పరిష్కారానికి అందరితో కలిసి పని చేస్తానని సర్పంచి చెప్పారు. ప్రజల దృష్టికి తెచ్చిన సమస్యను పరిష్కరిస్తామని పంచాయతీ కార్యదర్శి సురేందర్ తెలిపారు. గ్రామ సభలో వార్డు సభ్యులు మహేష్‌గౌడ్, ప్రీతం, గుండు చంద్రమౌళి, రాంప్రసాద్, జగదీశ్వరాచారి, నాయకులు ఖాజా, రామ్మోహన్, ఎజాస్, హబీబ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

భూసమస్యలను పరిష్కరించుకోవాలి



1-బీ ఫారాలను అందిస్తున్న అధికారులు

లింగంపల్లి(నవాబ్‌పేట), న్యూస్‌టుడే : రైతుల దీర్ఘకాలిక భూసమస్యలను పరిష్కరించడానికి నిర్వహిస్తున్న భూశుద్ధీకరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ శ్రీనయ్య పేర్కొన్నారు. మంగళవారం లింగంపల్లిలో ఏర్పాటు చేసిన రెండో విడత భూశుద్ధీకరణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో 68 మంది రైతులకు భూవిరాసత్ చేసినట్లు చెప్పారు. అనంతరం 1-బీ ఫారాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి ఆంజనేయులు, ఆర్ఐ జ్యోత్స్న, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఉమాపతిరెడ్డి, వీఆర్వో శ్రీకాంత్, శేఖర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి చేయూత అందిస్తాం

రంగారెడ్డిగూడ(రాజాపూర్), న్యూస్‌టుడే : ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని పారిశ్రామికవేత్త అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తిర్మలాపూర్ పంచాయతీలోని నర్సంపల్లి తండాకు చెందిన యువకులతో ఆయన సమావేశమయ్యారు. కార్యక్రమంలో నర్సింహ్మానాయక్, నార్యానాయక్, బాసు నాయక్, సంతోష్ నాయక్, భాస్కర్ నాయక్, తిరుపతి, రెడ్యినాయక్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి సర్కారు పెద్దపీట



కేసీఆర్, మంత్రి లక్ష్మారెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

జడ్చర్ల పట్టణం, న్యూస్‌టుడే : రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు జయప్రద అన్నారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా చేయటంపై రైతులు, నేతలు హర్షం వ్యక్తంచేశారు. మంగళవారం జడ్చర్లలోని అంబేడ్కర్ చౌరస్తాలో తెరాస ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి లక్ష్మారెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. నేతలు మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్తు నిరంతరాయంగా సరఫరా చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షుడు కోడుగల్ యాదయ్య, రైతు సమన్వయ సమితి మండల సమన్వయకర్త కొంగళి జంగయ్య, మార్కెట్ ఉపాధ్యక్షుడు శ్రీశైలం, కోఆప్షన్ సభ్యుడు ఇమ్ము, నాయకులు చాంద్‌ఖాన్, సీతారాం, పిట్టల మురళి, నాగిరెడ్డి, సుగుణమ్మ, కొండల్, శ్రీకాంత్, భీంరాజు, మొగులయ్య, ఆనంద్, రవి, రైతు సమన్వయ సమితి నాయకులు పాల్గొన్నారు.

నేడు మంత్రి లక్ష్మారెడ్డి రాక

అయ్యవారిపల్లి(మిడ్జిల్) : అయ్యవారిపల్లి, వెలుగొమ్ముల గ్రామాల్లో బుధవారం జరిగే కార్యక్రమాలకు మంత్రి లక్ష్మారెడ్డి హాజరవుతున్నట్లు వైస్ ఎంపీపీ సుదర్శన్ తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటలకు అయ్యవారిపల్లి గ్రామంలో జరిగే కార్యక్రమంలో, 3.30 గంటలకు వెలుగొమ్ములలో జరుగుతున్న చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటారని చెప్పారు. మండల ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలని కోరారు.

కుచ్చర్‌కల్(రాజాపూర్) : కుచ్చర్‌కల్ గ్రామానికి మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి బుధవారం రానున్నట్లు ఎంపీపీ భాగ్యమ్మ, తెరాస నాయకులు బచ్చిరెడ్డి తెలిపారు. ఉదయం 8.30 గంటల ప్రాంతంలో గ్రామానికి చేరుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని పేర్కొన్నారు.

జడ్చర్ల

విద్యతోనే అభివృద్ధి సాధ్యం

జడ్చర్ల పట్టణం : విద్యపై శ్రద్ధ పెడితేనే ఉన్నత స్థాయికి ఎదుగుతారని శిల్ప ఫార్మా కంపెనీ ఉద్యోగులు పేర్కొన్నారు. సోమవారం రాత్రి జడ్చర్లలోని అనురాగిణి ఆశ్రమంలో కంపెనీ ఉద్యోగులు శంకర్, నవీనచంద్ర, మంజునాథ, రాహుల్, వినయ్ తదితరులు పేద విద్యార్థులకు దుస్తులు, సైకిల్ అందజేశారు. కార్యక్రమంలో అనురాగిణి ఆశ్రమం నిర్వాహకులు ఈశ్వర్, విఠలయ్య, గుండేరావు, బాలవర్ధన్, బక్కా రాంమోహన్, లక్ష్మీనారాయణ, రాధాకృష్ణ పాల్గొన్నారు.



స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గుర్తింపు లభించేనా?

- వేధిస్తున్న సిబ్బంది కొరత.. కొరవడిన అవగాహన
- ర్యాంకు కోసం అన్ని తానై శ్రమిస్తున్న కమిషనర్
- ప్రజల సహకారం లభిస్తేనే మెరుగైన ఫలితాలు


బాలికల కళాశాలలో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ సునీత

న్యూస్‌టుడే, జడ్చర్ల గ్రామీణం

స్వచ్ఛ బాదేపల్లిగా తీర్చిదిద్దేందుకు పట్టణంలో తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్వచ్ఛ సర్వేక్షణ్-2018లో భాగంగా ఈనెల 4 నుంచి అధికారులు ఎంపిక చేసిన నగర పంచాయతీలు, పురపాలికల్లో పర్యటిస్తారు. మరుగుదొడ్ల వినియోగం, వీధుల్లో పరిశుభ్రత, హోటళ్లు, వాణిజ్య, వ్యాపార సముదాయాల వద్ద స్వచ్ఛత, తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి తరలిస్తున్నారో లేదో పరిశీలిస్తారు. క్షేత్రస్థాయి పరిస్థితి బాగుంటే ర్యాంకులు కేటాయిస్తారు. ఈ ఏడాదిలో బాదేపల్లి కూడా స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పోటీపడుతోంది. జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు కమిషనర్ సునీత ఆధ్వర్యంలో సిబ్బంది పరిశ్రమిస్తోంది.

సమస్యలతో సతమతం : కొన్నేళ్లుగా వ్యాజ్యాలతో ఇక్కడ ఎన్నికలు జరగక పాలకవర్గాలు లేకుండాపోయాయి. రెగ్యులర్ సిబ్బంది లేకపోవటం, ప్రజల్లో స్వచ్ఛత ఆవశ్యకతపై అవగాహన కొరవటం సమస్యగా మారింది. ఇక్కడ పని చేసిన అధికారులు నాయకులతో సరిపడక బదిలీ చేసుకొని వెళ్లిపోయారు. పాలకవర్గం లేకపోవడంతో కమిషనర్ సునీత అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. పట్టణంలో జనాభా ఉంది. 9,226 కుటుంబాలకు గాను 9200 వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నాయి. వెనుకబడిన ప్రాంతాల్లో వినియోగం తక్కువగా ఉంది. నిత్యం పర్యవేక్షణ చేయడానికి శానిటరీ ఇన్‌స్పెక్టర్, పారిశుద్ధ్య చర్యలకు రెగ్యులర్ సిబ్బంది లేరు. చెత్త తరలించే వాహనాలు, పారిశుద్ధ్య, నీరు, ప్రజారోగ్యం, పన్నుల విభాగాల్లో సిబ్బంది కొరత ఉంది. తాత్కాలిక, రోజువారి వేతనాల ప్రాతిపదిక కొందరితో పనులు చేయిస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిల్వ చేసి పంచాయతీ వాహనం వచ్చినప్పుడు అందించాలని చెబుతున్నా చాలాకాలనీల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. హోటళ్లు, ఫంక్షన్‌హాళ్లు, కూరగాయాలు, మాంసం, చేపల విక్రేతలు వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్నారు. కుక్కలు, పందులు, దోమల బెడద అధికమైంది. లేఅవుట్ అనుమతులు, కాల్వలు, విద్యుత్తు వ్యవస్థ, రోడ్లు లేకుండా ప్లాట్లు అమ్మడంతో చాలా కాలనీల్లో సమస్యలు పేరుకుపోయాయి. పట్టణ ప్రజల సహకారం కూడా లభిస్తేనే సమస్యలన్నింటినీ అధిగమించి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో రాణించే వీలుంటుంది.

చేపడుతున్న కార్యక్రమాలు ఇవే..

- నగర పంచాయతీ కమిషనర్, సిబ్బంది పాఠశాలలు, కళాశాలలు, హోటళ్లు, వీధుల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి లక్ష్యం వివరిస్తూ సహకరించాలని ప్రజలను కోరుతున్నారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు.
- బాదేపల్లి నగర పంచాయతీ ఆప్‌ను ప్రత్యేకంగా రూపొందించారు. ఎక్కడ చెత్త, లీకేజీ, నీటి ఎద్దడి, మురుగు నిల్వ, వీధి దీపాల సమస్యలు ఉన్నా ఆప్‌లో చిత్రం పొందుపరిస్తే సిబ్బంది పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. చెత్తాచెదారం లేకుండా పారిశుద్ధ్య సిబ్బంది శ్రమించి వెంటవెంటనే తరలిస్తున్నారు.
- ఇటీవల మంత్రి లక్ష్మారెడ్డి కృషితో వచ్చిన రూ. 14కోట్ల నిధులతో బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం, కాల్వలు, రోడ్ల విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. మహిళా సంఘాల సహకారంతో చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నారు.


బాదేపల్లి మార్కెట్ సమీపంలో చెత్తను తరలిస్తున్న నగర పంచాయతీ సిబ్బంది

శక్తివంచన లేకుండా కృషి : సిబ్బంది కొరత వాస్తవమే. ఉన్నవాళ్లతోనే రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం. అవగాహనా సదస్సులు, ఇంటింటికి ప్రచారం చేస్తున్నాం. ఇటీవల మంత్రి కృషి వల్ల నగర పంచాయతీలోని ప్రధాన అంతర్గత రోడ్లు బీటీలుగా మారాయి. కాల్వలు, సీసీరోడ్లు, డివైడర్లు, హైమాస్ట్ వీధిదీపాల పనులు జరుగుతున్నాయి.

- సునీత, నగర పంచాయతీ కమిషనర్

ముఖ్యమంత్రిని కలిసిన వాల్యానాయక్


ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న వాల్యానాయక్

రాజాపూర్. : తెరాస రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ వాల్యానాయక్ మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లంబాడీల అభివృద్ధికి, గిరిజనుల మధ్య వివాదం పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రికి విన్నవించినట్లు వాల్యానాయక్ తెలిపారు.

కాలుష్యంపై ఫిర్యాదు

రాజాపూర్ : గుండ్లపొట్లపల్లి శివారులోని బిలాస్‌రాయిక స్పాంజ్ ఐరన్ పరిశ్రమ కాలుష్యం వెదజల్లుతోందని మంగళవారం హైదరాబాద్‌లోని కాలుష్య నియంత్రణ బోర్డులో ఫిర్యాదు చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. పరిశ్రమను సందర్శించి కాలుష్యం నివారణకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు.

వైద్యాధికారి మృతికి సంతాపం

మిడ్జిల్ : గణపురం మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి మహేష్‌రెడ్డి మృతికి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సంతాపం తెలిపారు. బుధవారం జరిగిన ఆశా కార్యకర్తల సమావేశంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వైద్యాధికారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. కార్యక్రమంలో వైద్యాధికారి కృష్ణకుమార్, వెంకటేశ్, దేవయ్య, జంగయ్య, సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించాలి

జడ్చర్ల పట్టణం : దళితవాడలో మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని టీమాస్ ఫోరం మండల ఛైర్మన్ బాలకృష్ణ, స్టీరింగ్ కమిటీ సభ్యుడు పోలే జగన్ డిమాండ్ చేశారు. మంగళవారం బాదేపల్లిలోని పాతబజారు ఎస్సీ కాలనీలో పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో 15 రోజులుగా మంచినీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మురుగు కాల్వలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, ఉపాధిహామీ కూలీలకు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై సర్వే చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు తెలుగు సత్తయ్య, యాదయ్య, శంకర్, కురుమూర్తి, రాంచంద్రయ్య, వినోద్, బుచ్చిలింగం, చెన్నయ్య, రాజు, రవికిశోర్ పాల్గొన్నారు.

టిప్పర్ బోల్తాపడి కార్మికుడు మృతి

బాలానగర్, న్యూస్‌టుడే : వచ్చీరాని డ్రైవింగ్‌తో టిప్పర్‌ను నడిపించి ఓ కార్మికుడు మృతిచెందిన ఘటన మంగళవారం బాలానగర్ మండలంలో చోటు చేసుకుంది. బాలానగర్ ఏఎస్ఐ గోపాల్ కథనం ప్రకారం.. మధ్యప్రదేశ్ రాష్ట్రం డిండోలి జిల్లా కండోరికి చెందిన గోకుల్‌సింగ్(25) బాలానగర్ మండల కేంద్రం సమీపంలోని వెంకట్‌రెడ్డి క్రషర్ పరిశ్రమలో మూడు మాసాలుగా సహాయకుడిగా పనిచేస్తున్నాడు. జనవరి 1న పరిశ్రమ యాజమాన్యం కార్మికులకు సెలవు ఇవ్వడంతో డ్రైవర్లు, ఇతర కార్మికులు ఇళ్లకు వెళ్లిపోయారు. మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో గోకుల్‌సింగ్ ఆవరణలో నిలిపి ఉన్న టిప్పర్‌ను నడిపిస్తూ క్రషర్ పరిశ్రమ ఆవరణలోని రాళ్ల గుట్టకు ఢీకొనడంతో టిప్పర్ బోల్తాపడింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందిన గోకుల్‌సింగ్‌ను ఉదయం విధులకు హాజరైన తోటి కార్మికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి బంధువు రాజేన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ గోపాల్ తెలిపారు. షాద్‌నగర్ ఆసుపత్రిలో శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబానికి అప్పగించినట్లు చెప్పారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

జడ్చర్ల పట్టణం, న్యూస్‌టుడే : ఇండియన్ సోషల్ సర్వీసు సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం బాదేపల్లిలోని పాతబజార్ నలంద ఎయిడెడ్ పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలకు చేయూత అందిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు శ్రీనువాసులు, మధు, విష్ణు, శిరీష్‌కుమార్, గణేష్, స్వామి, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి


బూర్గుపల్లి : ఉపాధ్యాయులను సన్మానించిన బీసీసేన నాయకులు

బూర్గుపల్లి(జడ్చర్ల పట్టణం) : సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని బీసీసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కృష్ణయాదవ్ అన్నారు. మంగళవారం జడ్చర్ల మండలం బూర్గుపల్లి ప్రాథమిక పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు. సావిత్రీబాయి పూలే దేశంలో మొదటి ఉపాధ్యాయురాలని తెలిపారు. సామాజిక క్రాంతి కోసం పూలే దంపతులు చేసిన కృషిని కొనియాడారు సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను పాఠశాలల్లో అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ కొండయ్య, హెచ్ఎం నీలామోహన్, ఉపాధ్యాయులు కృష్ణయ్య, సుగుణ, మాజీ సర్పంచి శ్రీనువాసులు, గ్రామస్థులు రాములు, జహంగీర్, వెంకటయ్య, యాదయ్య, శరత్, శంకర్, వెంకటేశ్, యువకులు పాల్గొన్నారు.

వీరశైవ సంఘం జిల్లా అధ్యక్షుడికి సన్మానం

జడ్చర్ల గ్రామీణం, న్యూస్‌టుడే : వీరశైవ లింగాయత్, లింగబలిజ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన ఎదుల చంద్రశేఖర్‌ను మంగళవారం జడ్చర్లలో తెరాస జిల్లా అధ్యక్షుడు బి.శివకుమార్, వీరశైవ లింగాయత్ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఏకగ్రీవంగా ఎంపిక కావటంపై ఆయనను అభినందించారు. కార్యక్రమంలో బి.రవిశంకర్, ప్రవీణ్, జీవన్, జగదీశ్వర్ పాల్గొన్నారు.


చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న తెరాస నేత శివకుమార్ తదితరులు

కొడంగల్

4న ఉచిత నేత్ర శిబిరం

కోస్గి, న్యూస్‌టుడే: జిల్లా అంధత్వ నివారణ సంస్థ, కోస్గి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 4న ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని నేత్ర వైద్య సహాయకుడు భాస్కర్ గౌడ్ తెలిపారు. కోస్గిలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేయనున్న ఈ శిబిరంలో కంటిలో లోపాలను గుర్తించి అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని కోస్గి మండల పరిసర ప్రాంతవాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

చెబుతున్నారు.. ఆశలు నెరవేరుస్తారా...



అసంపూర్తిగా వదిలేసిన నిర్మాణ పనులు

కోస్గి, న్యూస్‌టుడే: కొత్త ఏడాది వచ్చేసింది. గత ఏడాదిలో జరిగిన అభివృద్ధి పనులను కొనసాగిస్తూనే మరింత పెద్ద మొత్తంలో అభివృద్ధి జరగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. కొడంగల్ నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిందని అటు అధికార పక్షం, ఇటు ప్రతిపక్షం ప్రతి రాజకీయ వేదికపై చెబుతూనే ఉన్నారు. అధికారులు సైతం నియోజకవర్గం వెనుకంజలో ఉందని వెల్లడిస్తున్నారు. ఈ తరుణంలో కొత్త ఏడాదిలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు కేవలం 100 కి.మీ దూరంలో ఉన్నా అభివృద్ధిలో మాత్రం వేల మైళ్ల దూరంలో ఉందని విశ్లేషకులు అంటున్నారు. మారిన రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్ మండలాలు వికారాబాద్ జిల్లాలోకి వెళ్లిపోగా, కోస్గి, మద్దూరు మండలాలు మాత్రం మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఉండిపోయాయి. జిల్లాలు మారినా అభివృద్ధి మాత్రం ఆశించిన స్థాయిలో లేదని నియోజకవర్గ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కొత్త ఏడాదిలో అయినా విరివిగా అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతున్నారు.

పురపాలికలుగా కోస్గి, కొడంగల్..!

మేజర్ పంచాయతీలైన కోస్గి, కొడంగల్ మండలాల్లో 15వేలకు పైగా జనాభా ఉండడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాటిని పురపాలికలుగా మార్చే అవకాశం ఉంది. అయితే అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఈ రెండు మండలాలు పురపాలికలుగా ఏర్పాటైతే అభివృద్ధి నిమిత్తం పెద్దమొత్తంలో నిధులు వచ్చే అవకాశం ఉంటుంది. ఇక తండాలను, పంచాయేతర గ్రామాలను సైతం పంచాయతీలుగా మార్చేందుకు సిద్ధమవుతున్నారు. నియోజకవర్గంలో బొంరాస్‌పేట, మద్దూరు మండలాల్లో ఉన్న పలు తండాలు, అనుబంధ గ్రామాలను పంచాయతీలుగా మార్చే అవకాశం ఉంది.

మెరుగైన వైద్యం అందేనా..!

నియోజకవర్గంలో మెరుగైన వైద్యం అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. కోస్గి, కొడంగల్‌లలో 50 పడకల ఆసుపత్రి, మద్దూరులో 30 పడకల ఆసుపత్రి మంజూరు కాగా నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. కోస్గిలో ఆసుపత్రి భవన నిర్మాణంలో జరుగుతున్న నిర్లక్ష్యంపై స్వయంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఉగాది నాటికి అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. నిర్మాణాలు పూర్తయి, పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బంది నియామకం చేపడితే మెరుగైన వైద్యం అందుతుందని పలువురు ఆశిస్తున్నారు.

ఉన్నత చదువులు దూరమే...


నియోజకవర్గంలో ఉన్నత చదువులు అందనంత దూరంలో ఉన్నాయి. కొడంగల్‌లో డిగ్రీ, కోస్గిలో పాలిటెక్నిక్ కళాశాలలున్నా ఆపై చదువులకు మాత్రం స్థానికంగా అవకాశం లేదు. కోస్గిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని చాన్నాళ్లుగా కోరుతున్నా ప్రయోజనం లేకుండా పోయింది. దౌల్తాబాద్, బొంరాస్‌పేట మండలాల్లో జూనియర్ కళాశాలలైనా లేకపోవడంతో విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేకపోతున్నారు. ఈ రెండు మండలాల్లో జూనియర్ కళాశాలలు, కోస్గిలో డిగ్రీతో పాటు ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని విద్యార్థులు కోరుతున్నారు.



కోస్గి పాలిటెక్నిక్ కళాశాల

వ్యవసాయం పండగవ్వాలి

వ్యవసాయం రోజురోజుకూ కుదేలైపోతుంది. నియోజకవర్గంలో ఎలాంటి సాగునీటి వనరులు లేకపోవడంతో ఇక్కడి నుంచి ప్రతి ఏటా సుమారుగా లక్ష మంది వరకు ముంబయి, పూణె, బెంగళూరు వంటి ప్రాంతాలకు వలస వెళుతుంటారు. నియోజకవర్గానికి సాగు, తాగునీరు తీసుకువచ్చి ఆధునిక పరికరాలను సైతం రాయితీపై అందించాలి. కనీస మద్దతు ధరను అందిస్తూ వ్యవసాయాన్ని పండగ చేయాల్సిన అవసరం ఉంది. కోస్గి, కొడంగల్‌లోని మార్కెట్‌యార్డులు నిరంతరం కొనసాగేలా చూడాలి.



మల్‌రెడ్డిపల్లిలో పూర్తైన శౌచాలయం

స్వచ్ఛభారత్ వైపు అడుగులు

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో మరింత ముందుకు సాగేలా కృషి చేయాలి. ఇప్పటికే కోస్గి మండలంలోని మల్‌రెడ్డిపల్లి, మాసాయిపల్లి, చెన్నారం, ముశ్రీఫాలను శతశాతం శౌచాలయ గ్రామాలుగా ఏర్పాటు చేస్తున్నారు. 117 పంచాయతీలను సైతం బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా ఏర్పాటు చేయాలని అంటున్నారు.



బోరుబావుల కింద పండిస్తున్న వేరుసెనగ పంట

ఉపాధి అవకాశాలు కల్పించాలి

రాజధానికి సమీపంలో ఉండడమే కాకుండా, కర్ణాటక రాష్ట్ర సరిహద్దుగా ఉండి రవాణా సౌకర్యం అందుబాటులో ఉన్న ఈ ప్రాంతంలో పలు ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని యువత కోరుతుంది. ఉద్యోగ అవకాశాలు లేక వలసబాట పట్టాల్సి వస్తుందని, ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తే స్థానికంగా ఉపాధి పొందే అవకాశం ఉంటుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్సీని కలిసిన నాయకులు



ఎమ్మెల్సీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న మండల నాయకులు

కొడంగల్ పట్టణం: రానున్న రోజుల్లో కొడంగల్ ప్రాంత రూపురేఖలు మార్చి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కొడంగల్ మండలానికి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్సీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇప్పటికే ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కొడంగల్‌లో పలు అభివృద్ధి పనులకు పార్టీ శ్రీకారం చుట్టిందన్నారు. రానున్న రోజుల్లో కొడంగల్ ప్రాంతానికి మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మధుయాదవ్, ఏన్గుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్: నూతన సంవత్సరంలో కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేలా కృషి చేయాలని ఈ ప్రాంత నాయకులు ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డికి విన్నవించారు. మంగళవారం రాజధాని కేంద్రంలో పలువురు నాయకులు ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రాంత అభివృద్ధి, చేపట్టాల్సిన పనులపై చర్చించారు. దీనిపై ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించినట్లు విద్యార్థి విభాగం నాయకుడు కోట్ల మహిపాల్ తెలిపారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో కోస్గి ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, కొడంగల్ మాజీ జడ్పీటీసీ భాస్కర్, మధుసూదన్‌యాదవ్, హన్మంతురెడ్డి ఉన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక కృషి



సమావేశంలో మాట్లాడుతున్న గుర్నాథ్‌రెడ్డి

కొడంగల్ పట్టణం: తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ... గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెరాస కృషి చేస్తుందని తెలిపారు. మసీదులలో సేవకులకు గౌరవ వేతనంగా నెలకు రూ.1000 ఇస్తామని ప్రకటించడం చాలా సంతోషకరం అన్నారు. నియోజకవర్గంలో 80కిపైగా ఉన్న మసీదులలో సేవలు చేసేవారికి ఏడాదికి రూ.12వేల చెక్కును అందించటానికి నేడు ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీ కొడంగల్‌కు రానున్నట్లు తెలిపారు. అంతేకాక ముస్లింల కోసం ప్రభుత్వం షాదీఖానాను మంజూరు చేసిందని, త్వరలోనే శంకుస్థాపన చేయనున్నారని వివరించారు. పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్‌హాల్లో నిర్వహించే సమావేశానికి ముస్లింలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. మైనార్టీ నాయకులు ఇంతియాజ్, ముక్తర్, ఖైసర్, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ



స్వామివారికి అభిషేకం చేస్తున్న భక్తులు

బొంరాస్‌పేట, న్యూస్‌టుడే: అయ్యప్ప శరణుఘోషతో మాలధారులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. మండల కేంద్రంలో నిర్వహించిన పడిపూజ కార్యక్రమం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. తాండూరుకు చెందిన స్వాములు ఆలపించిన భజన పాటలు భక్తులను అలరించాయి. 18 మెట్ల పడి వెలిగించారు. పడిపూజను తిలకించటానికి మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో గురుస్వామి విజయవర్ధన్, గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు



అంగన్‌వాడీ కేంద్రంలో...



రేగడిమైలారం ఉన్నత పాఠశాలలో సంబురాలు

బొంరాస్‌పేట, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ గ్రామాల్లో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మంగళవారం బొంరాస్‌పేట మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు, ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తరగతుల వారీగా కేక్ కోసి సంబురాలు చేసుకున్నారు. రేగడిమైలారం పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి కేక్ కోసారు. కార్యక్రమంలో ఎంఈఓ రాంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్, ఉపాధ్యాయులు శ్రీహరిరెడ్డి, శ్రీనివాస్, రవికుమార్, మల్లికార్జున్, జ్యోతి, భాగ్యజ్యోతి, మాధురి ఉన్నారు.

గుండుమాల్, కోస్గి గ్రామీణం: గుండుమాల్‌లోని ప్రాథమిక బాలికల పాఠశాలలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ అంజలీదేవి పాల్గొని కేకు కోసారు. ఒకరికొకరు తినిపించుకొని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు పలు కార్యక్రమాలు చేపట్టారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందజేత



కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసీ అధికారులు

కొడంగల్, న్యూస్‌టుడే: వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో దివ్యాంగులకు 50శాతం రాయితీపై బస్‌పాస్‌లను అందించారు. కొడంగల్ బస్టాండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన దివ్యాంగులు వచ్చి ధ్రువపత్రాలు సమర్పించి రాయితీ బస్‌పాస్‌లను తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కావలి నర్సింహులు, ఆర్టీసీ వెంకటేశ్‌గౌడ్, అధికారులు పాల్గొన్నారు.

కొడంగల్					
పోలీస్ స్టేషన్ - 284233	సీఐ కార్యాలయం - 284225	తహసీల్‌దార్ కార్యాలయం - 284236	వ్యవసాయ కార్యాలయం - 284722	ఏస్‌టీవో కార్యాలయం - 284359	విద్యుత్ కార్యాలయం - 284226
అవినీతి నిరోధక శాఖ: 9440446143		ఏంపీడీవో కార్యాలయం - 284227	ఆటవీశాఖ కార్యాలయం - 284603	సివిల్ ఆసుపత్రి - 284326	ఐసీడీఏస్ కార్యాలయం - 284285

కోస్గి				
ఏంపీడీవో కార్యాలయం - 281153	తహసీల్‌దార్ కార్యాలయం - 281149	విద్యుత్ కార్యాలయం - 281135	పోలీస్ స్టేషన్ - 281133	సివిల్ ఆసుపత్రి - 281134

నేడు సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు

పాలమూరు : భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా విశేషమైన సేవలను అందించిన సావిత్రి బాయి జయంతి వేడుకలను టీ-మాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఈ సంఘం జిల్లా కన్వీనర్ చంద్రకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మహబూబ్‌నగర్

ఇరుకు వీధులు.. గతుకుల దారులు

పాత మోతీనగర్‌లో సమస్యలూ పాతవే



మోతీనగర్ ప్రధాన రహదారి.. గతుకులు.. అతుకులతో ఇలా

జిల్లా కేంద్రంలోని పాత మోతీనగర్ సమస్యలకు చిరునామాగా మారింది. ఇరుకు వీధులతో ఆ ప్రాంత వాసులకు ఇక్కట్లు తప్పడం లేదు. దీనికి తోడు ప్రమాదకరంగా మారిన విద్యుత్తు దీపాల స్తంభాలతో స్థానికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నారు. ప్రధాన వీధి మొదలు అంతర్గత రహదారులన్నీ గుంతలు, గతుకులమయంగా మారాయి. సీడబ్ల్యూసీ గోదాం నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారి మూలమలుపు ప్రమాదకరంగా ఉంది. రెండు విద్యుత్తు స్తంభాలు ఒకేచోట ఉండడంతో పాటు సమీపంలో మురుగుకాల్వ పక్కన గుంతలా తయారయ్యింది. ఆ ప్రాంతంలోని మెడికల్ ఏజెన్సీ వద్ద ప్రధాన మురుగుకాలువ సమీపంలో ఉన్న విద్యుత్తు స్తంభం ఎప్పుడు కూలి పడుతుందో తెలియని దుస్థితి నెలకొంది. స్తంభం వంగిపోవడం, కింది భాగంలో ఇనుప ఊచలు తేలడంతో సంబంధిత అధికారులు దానికి రక్షణగా ఇనుప తీగతో గునపం కట్టి దాన్ని భూమిలోకి దింపారు. అదికూడా గాల్లో వేలాడుతోంది. మూలమలుపులో అటువైపు నుంచే వాహనం ఇటువైపు వచ్చే వాహనదారుడికి కన్పించకపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ అర్బన్



వంగిన స్తంభం



మూలమలుపులో ఇదీ పరిస్థితి

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే : కొత్త సంవత్సరం సందర్భంగా మంగళవారం జిల్లాలోని ప్రభుత్వ శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో వారు కలెక్టర్‌ను కలిసి జిల్లా అభివృద్ధికి చేపడుతున్న పథకాల పురోగతిలో సాధించిన విజయాలు వివరిస్తూ అభినందనలు తెలిపారు. రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ జిల్లా పథక సంచాలకుడు రమణారావు, పౌర సరఫరాలశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి హరికృష్ణ, పౌర సరఫరాల సంస్థ, జిల్లా పౌర సరఫరాలశాఖ, ఉద్యానవనశాఖ, వ్యవసాయశాఖ, జిల్లా పంచాయతీ అధికారులు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, కార్యాలయ సిబ్బంది, డీఆర్‌డీవో కార్యాలయ అధికారులు, బ్యాంకర్లు, తదితరులు అభినందనలు తెలిపినవారిలో ఉన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ కాలమానిని ఆవిష్కరణ

కలెక్టరేట్ : భారత విద్యార్థి సమాఖ్య (ఎస్‌ఎఫ్‌ఐ) జిల్లా కమిటీ కాలమానిని-2018ని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నారాయణపేట సబ్ కలెక్టర్ కృష్ణఆదిత్య, ఎస్‌ఎఫ్‌ఐ ప్రతినిధి బృందంతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు రాము, కార్యదర్శి రాజ్‌కుమార్, జిల్లా నాయకులు నరేందర్, గణేష్, శ్రీశైలం, రాజ్యలక్ష్మీ, స్వప్న, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

మన్యంకొండపై వైభవంగా కల్యాణోత్సవం

మహబూబ్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే : పౌర్ణమి సందర్భంగా మన్యం కొండ శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం తిరు కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని హనుమద్దాసుల మండపంలో జరిపిన శ్రీనివాసుడు, అలివేలు మంగ కల్యాణోత్సవాన్ని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు కనులారా తిలకించి తరించారు. ఆలయ పూజారులు, పురోహితులు అమ్మవారి కల్యాణోత్సవ తంతును భక్తిశ్రద్ధలతో కనుల పండువగా జరిపించారు. అనంతరం భక్తుల దర్శనార్థం హనుమద్దాసుల మండపంలో ఉంచారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త అలహరి మధుసూదన్‌కుమార్, ఈఓ వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.



కల్యాణం అనంతరం భక్తులకు దర్శనమిస్తున్న శ్రీనివాసుడు, అలివేలుమంగ



హనుమద్దాసుల మండపంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఎన్నిసార్లు అడిగినా దాటవేస్తున్నారు

ఉపాధి సాయంపై కలెక్టర్‌కు పాడి రైతుల ఫిర్యాదు

కలెక్టరేట్, న్యూస్‌టుడే : పొలంలో బహువార్షిక గ్రాసం వేస్తే ఉపాధిహామీ పథకం కింద ఎకరాకు రూ. 35వేలు ఇస్తామన్నారు.. రెండేళ్లుగా అందుకు సంబంధించిన డబ్బులు ఎన్ని మాట్లు అడిగినా.. దాటవేస్తున్నారని మహబూబ్‌నగర్ పురపాలిక చిన్నదర్పల్లి పాడి రైతులు జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు ఫిర్యాదు చేశారు. మంగళవారం వారు జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2016లో సంబంధిత ఏపీవో, క్షేత్రసహాయకుడు గ్రాసం పెంచేందుకు అనుమతులు ఇచ్చారన్నారు. దీంతో తమ పంట పొలాల్లో గ్రాసం పెంచామన్నారు. అందుకు సంబంధించిన డబ్బులు ఇవ్వాలని కోరగా ఇప్పుడు, అప్పుడు అంటూ దాటవేస్తున్నారన్నారు. ఈ విషయంపై దృష్టి సారించి పాడిరైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుచ్చన్న, రాములు, మైబన్న, తిరుపతయ్య, రాఘవేందర్, శ్రీశైలం, వై. నర్సిములు, రాములు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌కు వచ్చిన పాడి రైతులు

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

గండీడ్, న్యూస్‌టుడే : ఈ నెల 4, 5 తేదీల్లో శంషాబాద్‌లో మత్స్యకార మహాగర్జనను జయప్రదం చేయాలని మత్స్యకారుల సంఘం నాయకులు కోరారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్య వృత్తి రక్షణ, సంక్షేమం, సామాజిక అభివృద్ధికి జరిగే కార్యక్రమానికి మండలంలోని మత్స్యకారులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. సంఘం జిల్లా కార్యదర్శి తెలుగు సత్తయ్య, రాంచంద్రయ్య, నర్సిములు, వెంకటేష్, అంజనేయులు, హన్మంత్, రాములు, ఆశన్న, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

పీవోఎస్ యంత్రాల ద్వారానే ఎరువుల విక్రయాలు

వీసీలో వ్యవసాయశాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి పార్థసారథి

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : పీవోఎస్ యంత్రాల ద్వారానే ఎరువుల విక్రయాలు కొనసాగించాలని వ్యవసాయశాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి పార్థసారథి జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఆయన హైదరాబాద్ నుంచి జిల్లా అధికారులతో దూరదృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో ఈ-పాస్ మిషన్లు, అందులో పనిచేస్తున్న వాటి వివరాలు, అవసరమైన వాటి వివరాలు సేకరించారు. మట్టి నమూనా పరీక్షలు, పీకేవీవై యూనిట్ల గ్రౌండింగ్, ఫసల్ బీమా యోజన తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయశాఖ సంచాలకురాలు సుచరిత మాట్లాడుతూ జిల్లాకు మొత్తం 173 పీవోఎస్ మిషన్లు వచ్చాయని తెలిపారు. వీటిలో 171 పని చేస్తుండగా.. రెండు సాంకేతిక లోపాలు తలెత్తాయని రాష్ట్ర అధికారులకు నివేదించారు. ఈ-పాస్ యంత్రాల ద్వారా ఎరువుల విక్రయాలకు ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు చేపట్టామని, రైతులు వారి ఆధార్‌కార్డు నకలుతో ఎరువుల విక్రయ కేంద్రాలకు వస్తే నేరుగా ఎరువులు అందిస్తామన్నారు. సమావేశంలో ఏడీఏలు పార్వతీదేవి, శర్మ యశ్వంత్, టెక్నికల్ ఏవోలు రాంపాల్, పురుషోత్తం, రేవతి, తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఏకతే మతోన్మాదులకు జవాబు : సీపీఐ

పాలమూరు, న్యూస్‌టుడే : వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తుల ఐక్యతే అవకాశవాద, మతోన్మాద రాజకీయాలకు ప్రత్యామ్నాయమని సీపీఐ జిల్లా కార్యదర్శి కందాళ రామకృష్ణ తెలిపారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో కమ్యూనిస్టు అగ్రనేత ఏబీ బర్ధన్ 2వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కమ్యూనిజం సిద్ధాంతాన్ని నమ్మి, సమరశీల ఉద్యమాలకు శ్రీకారం చుట్టారని బర్ధన్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సురేష్, కృష్ణయ్య, రాంమోహన్, ఎంఆర్‌యూఎఫ్ రాష్ట్ర కన్వీనర్ హనీఫ్ ఆహ్మద్, సీపీఐ నాయకులు జబ్బార్, చాంద్‌పాష, ఖాజామైనోద్దీన్, మధు గౌడ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



ఏబీ బర్ధన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సీపీఐ జిల్లా నాయకులు

స్త్రీలపై దాడులు సమాజ మనుగడకు గొడ్డలిపెట్టు

పాలమూరు, న్యూస్‌టుడే : సమాజంలో స్త్రీలపై దాడులు జరగడం చాలా దురదృష్టకరమని, అది సమాజ మనుగడకు గొడ్డలి పెట్టులాంటిదని డాక్టర్ ప్రతిభ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఏఐవైఎఫ్ మహిళా విభాగం కాలమానిని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో లింగవివక్ష, గృహ హింస, ప్రేమోన్మాదం, అత్యాచారాలు, పరువు హత్యలు, భ్రూణ హత్యలు చోటుచేసుకుంటాయన్నారు. సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ బహుళజాతి సంస్థల ప్రచారానికి మహిళలను ఆటబొమ్మలుగా, విలాస వస్తువుగా మార్చడం వల్ల ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని విమర్శించారు. మహిళల హక్కుల సాధనకు ఉద్యమించి, ఆడపిల్లలను కాపాడుకోవాలని, అందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామల, నాయకురాళ్లు కృష్ణవేణి, పద్మావతి, శారద, రజిత, స్వప్న, లావణ్య, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ ప్రతిభ

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

వీరన్నపేట, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు అందరు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమిరెడ్డి కోరారు. మంగళవారం తన కార్యాలయంలో తెలంగాణ పీఆర్టీయూ నూతన సంవత్సర కాలమానిని విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, బాలరాజ్, నాయకులు విజయభూషణ్, నాగిరెడ్డి, విజయభాస్కర్, రాఘవేంద్ర, శివానంద్, ఆనంద్‌రెడ్డి, యాదయ్య, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నపల్లి పాఠశాల పరిశీలన

అప్పన్నపల్లి (వీరన్నపేట) : మహబూబ్‌నగర్ మండల పరిధిలోని అప్పన్నపల్లి పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి సోమిరెడ్డి మంగళవారం పరిశీలన చేశారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు చక్కగా స్పందించి సమాధానాలు ఇవ్వడంతో డీఈవో సంతృప్తి వ్యక్తం చేశారు. ఉన్నత పాఠశాల పరిశీలన నిమిత్తం వెళ్లగా నలుగురు ఉపాధ్యాయులకు ఒకేసారి సెలవు ఇవ్వడం గుర్తించారు. ఇక ముందు ఇలా ఎక్కువ మంది ఉపాధ్యాయులకు సెలవు ఇవ్వవద్దని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు లేకపోవడంతో ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. మరో నెల రోజుల్లో పాఠశాలకు తిరిగి వస్తానని అప్పటి వరకు విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించాలని సూచించారు.

మహబూబ్‌నగర్ టౌన్

అవినీతి నిరోధక శాఖ : 9440446204; **జడ్పీ కార్యాలయం:** 242858; **వాటర్ సప్లై:** 9849906807; **ప్రభుత్వాసుపత్రి నెం:** 241111; **రైల్వే ఎంక్వయిరీ నెం:** 223777; **విద్యుత్ ఎంక్వయిరీ నెం:** 241666, 243555, 243666; **అంబులెన్స్ నెం:** 108, 242354; **మ.నగర్ ఎమ్మార్వో ఆఫీస్ నెం:** 9849904197; **ఆర్టీసీ ఎంక్వయిరీ నెం:** 243888; **మున్సిపల్ కార్యాలయం:** 242346; **పోలీస్ స్టేషన్ 1 టౌన్:** 276333; **2 టౌన్:** 223333; **రూరల్:** 271033; **పోలీస్ కంట్రోల్ రూం:** 100, **మహిళలు వేధింపుల ఫిర్యాదు:** 1091**కలెక్టర్ కార్యాలయం:** 245377; **అగ్రికల్చరల్ ఆఫీస్ నెం:** 242203; **ఫైర్ స్టేషన్ :** 101;

మహబూబ్‌నగర్

శిలాఫలకం వేసిన వీధికే సీసీరోడ్డు లేదు..



ఈ వీధిని విస్మరించారు.! టీచర్స్ కాలనీలోని ఆరు వీధుల్లో సీసీరోడ్ల నిర్మాణం కోసం మే నెలలో వేసిన శిలాఫలకం

న్యూస్‌టుడే, టీచర్స్ కాలనీ (పాలమూరు పురపాలకం)

సీసీ రోడ్ల నిర్మాణానికి శిలాఫలకం వేయడంతో వారు సంతోషపడ్డారు.. ఇక దుమ్ము, ధూళి ఇబ్బంది ఉండదని అనుకున్నారు.. కాని అన్ని వీధుల్లో సీసీ రోడ్లు నిర్మించి శిలాఫలకం వేసిన వీధికే సీసీ రోడ్డు వేయకుండా పెండింగ్‌లో ఉంచడంతో ఆ వీధి ప్రజలు నిరుత్సాహ పడిపోయారు. మెట్టుగడ్డ ప్రధాన రహదారి నుంచి ధనలక్ష్మీకాలనీ వెళ్లే మార్గంలో ఉన్న టీచర్స్‌కాలనీ తొలి వీధి రహదారికి ఈ దుస్థితి వచ్చింది. ఈ వీధిలో క్రితం ఏడాది మే నెలలో రూ.28.90 లక్షల వ్యయంతో అంతర్గత రహదారులకు సీసీ నిర్మించేందుకు శిలాఫలకం వేసి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, ఛైర్‌పర్సన్ రాధాఅమర్ సీసీ నిర్మాణం పనులకు భూమిపూజ చేశారు. మొత్తం ఆరు సీసీరోడ్ల నిర్మాణాలకు గానూ అయిదు వీధుల్లో సీసీ వేసి, శిలాఫలకం వేసిన వీధినే విస్మరించారు. ఏడు మాసాలు గడుస్తున్నా సీసీరోడ్డు నిర్మాణం కోసం కృషి జరగడం లేదని ఈ వీధిలోని ఇళ్ల యజమానులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ వీధిలో రహదారికి ఇరువైపులా 20 ఇళ్ల వరకు ఉన్నాయి. అయిదు చోట్ల సీసీ నిర్మించిన వీధులను పరిశీలిస్తే ఒక వీధిలో కేవలం మూడు ఇళ్లు మాత్రమే ఉండగా వాటిలో ఒకటి తెరాస నేత ఇల్లు ఉందని ఆగమేఘాల మీద సీసీ రోడ్డు వేయడం గమనార్హం. ఈ పరిస్థితిని 'న్యూస్‌టుడే' పురపాలక ఇంజినీరు సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగా గుత్తేదారు ఎవరో తెలుసుకొని శిలాఫలకం వేసిన వీధిలో సీసీరోడ్డు, మురుగుకాల్వ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

డీఈవోపై కలెక్టర్‌కు ఎంఎస్‌ఎఫ్ ఫిర్యాదు

కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లా విద్యాశాఖలో నవాబుపేట ఎంఈవో అనంతప్ప సస్పెన్షన్‌తో వివాదం రాజుకుంటోంది. జిల్లా విద్యాశాఖ అధికారి సోమిరెడ్డి కేవలం ఒక వర్గానికి చెందిన వారిని మాత్రమే లక్ష్యంగా పెట్టుకుని పావులు కదుపుతున్నారంటూ మంగళవారం మాదిగ విద్యార్థి సమాఖ్య (ఎంఎస్‌ఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎస్‌ఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఎంఈవో అనంతప్పపై ఎలాంటి విచారణ చేపట్టకుండానే రాష్ట్ర ఉన్నతాధికారులకు సస్పెండ్ చేయాలని సిఫార్సు చేయడంలో ఆంతర్యమేమిటన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కావలి కృష్ణయ్యమాదిగ, రాష్ట్ర ఇన్‌ఛార్జి జంగయ్య, రాష్ట్ర నాయకులు మస్తాన్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో నేడు

తెలుగు సాహిత్య సదస్సు

మెట్టుగడ్డ : మహబూబ్‌నగర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రత్యేక తెలుగు సాహిత్య సదస్సు ఉంటుందని కవి డా.భీంపల్లి శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథిగా తాటిపాముల మృత్యుంజయుడు పాల్గొంటారని, సాహితీ అభిమానులు పాల్గొనాలని కోరారు.

కవి సమ్మేళనం

మహబూబ్‌నగర్ సాంస్కృతికం : ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో టీమాస్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 5 గంటలకు కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు టీమాస్ సాహిత్య వేదిక కన్వీనర్ చరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు, సాహితీ అభిమానులు పాల్గొనాలని కోరారు.

సాహిత్య సదస్సు

వీరన్నపేట : పట్టణంలోని శ్రీ వాసవి డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రత్యేక తెలుగు సాహిత్య సదస్సును నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాహితీప్రియులు అందరూ హాజరు కావాలని కోరారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ ఫ్లెక్సీల దుమారం

పాలమూరు పురపాలకం, న్యూస్‌టుడే : పాలమూరు పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రచారం కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డులపై పురపాలికలో దుమారం రేగుతోంది. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, ముఖ్యమైన అంతర్గత రహదారుల్లో ఏర్పాటు చేసిన కొన్ని బోర్డుల్లో ఎంపీ జితేందర్‌రెడ్డి ఫొటో లేకపోవడాన్ని ఆయన వర్గీయులు తప్పుబట్టారు. కలెక్టరేట్ కూడలితో పాటు ఇతర ముఖ్యమైన చోట్లనే ఎంపీ ఫొటో లేకపోవడంతో పురపాలిక పారిశుద్ధ్య విభాగానికి ఫోన్లు చేసి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇదిలా ఉంటే మంగళవారం ఛైర్‌పర్సన్ రాధ ఛాంబర్‌లో ఆమెకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన తెరాస కౌన్సిలర్ కృష్ణమోహన్ ఇతర కౌన్సిలర్లు సైతం పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షణ్-2018 పేరుతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీబోర్డులు ఎవరిని అడిగి ఏర్పాటు చేశారని ఛైర్‌పర్సన్ రాధతో ఆరా తీశారు. ఇదే క్రమంలో ఛైర్‌పర్సన్ ఛాంబర్‌కు వచ్చిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ మోయియొద్దీన్‌ను కౌన్సిలర్ కృష్ణమోహన్ ప్రశ్నించారు. ఎవరిని అడిగి కూడళ్లలో స్వచ్ఛ సర్వేక్షణ్ బోర్డులు ఏర్పాటు చేశారన్నారు. కౌన్సిలర్లకు తెలియకుండా కనీస సమాచారం ఇవ్వకుండా ఇష్టారీతిన ఫ్లెక్సీ బోర్డులు ఉంచారన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ తమకు వచ్చిన నమూనా ప్రకారం ఏర్పాటు చేశామే తప్ప ఏమీ మార్పులు చేయలేదన్నారు. కాగా పట్టణంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ సర్వేక్షణ్ బోర్డులను ఆయా వార్డుల కౌన్సిలర్లకు సమాచారం లేకుండా ఏర్పాటు చేశారని, వాటిలో ఆయా పరిధి కౌన్సిలర్ల ఫొటోలు సైతం ఉంటే బాగుండేదని కొందరు కౌన్సిలర్లు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.



కలెక్టరేట్ కూడలిలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ సర్వేక్షణ్-2018 ఫ్లెక్సీబోర్డు

పురపాలికలో నూతన సంవత్సర వేడుకలు

పాలమూరు పురపాలకం, న్యూస్‌టుడే : మహబూబ్‌నగర్ పురపాలికలో మంగళవారం నూతన సంవత్సర వేడుకను ఘనంగా జరుపుకొన్నారు. ఛైర్‌పర్సన్ రాధ, వైస్‌ఛైర్మన్ రాములును వార్డు కౌన్సిలర్లు, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఛైర్‌పర్సన్ రాధ చేతుల మీదుగా కేక్ కోయించి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ రాధ మాట్లాడుతూ కొత్త ఏడాదిలో పాలమూరు పట్టణాభివృద్ధికి కలిసి కట్టుగా కృషి చేద్దామని పాలకపక్ష, ప్రతిపక్ష కౌన్సిలర్లను, పురపాలక సిబ్బందిని కోరారు. గత ఏడాది చేదు అనుభవాలను విస్మరించి కొత్త ప్రణాళికలతో కొత్త ఏడాదిలో పట్టణాన్ని అభివృద్ధి పథకంలో తీసుకెళదామని ఆకాంక్షించారు. ఎంఐఎం కౌన్సిలర్లు ఎం.ఎ.హాదీ, అబ్దుల్ రషీద్, తెరాస కౌన్సిలర్ కృష్ణమోహన్, పురపాలిక ఎంఈ సత్యనారాయణ, ప్రణాళిక విభాగం ఏసీపీ విద్యాసాగర్, డీఈలు బెంజ్‌మెన్, మధుసూదన్, ఏఈలు వెంకన్న, సాయిరాం, పృథ్వీ, వైష్ణవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మోయియొద్దీన్, పారిశుద్ధ్య కార్మిక నాయకులు తదితరులు ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మన్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

40వ సారి శబరిమల యాత్ర

మహబూబ్‌నగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే : డెబ్బై అయిదేళ్ల వయసులో పట్టణానికి చెందిన సాంబశివుడు 40వ సారి శబరియాత్ర చేపట్టడం గొప్పకార్యమని సీఐ సీతయ్య అన్నారు. మంగళవారం న్యూటౌన్‌లోని హనుమాన్ యూత్ క్లబ్ కార్యాలయంలో గురుస్వామి పుట్టి సరేష్‌చందర్ ఆధ్వర్యంలో గురుస్వామి సాంబశివుడిని సన్మానించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ సీతయ్య మాట్లాడుతూ 40 ఏళ్లుగా అయ్యప్ప మాలను ధరించి అందరికీ స్ఫూర్తిగా నిలవడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణమోహన్, గురుస్వాములు రాంచంద్రయ్య, ముత్యం గురుస్వామి, రాజేంద్రప్రసాద్, జగదీశ్‌చందర్, తోటరాజు, రమేశ్‌చందర్, బాలస్వామి, బాలుచందర్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు జోహార్లు

గండీడ్, న్యూస్‌టుడే : జమ్మూకశ్మీర్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులతో పోరాడి వీరమరణం పొందిన అయిదుగురు ఆర్మీ జవాన్లకు గండీడ్ తెరాస యువజన సంఘం ఆధ్వర్యంలో జోహార్లు తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేసి యువకులు పెద్దఎత్తున కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. తెరాస యువజన అధ్యక్షుడు జోగు కృష్ణ, యువజన సంఘం సభ్యులు మహేశ్, మధు, శేఖర్, కేశవులు, కార్తీక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

రంగారెడ్డిపల్లి(గండీడ్) : గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పంచాయతీ కార్యదర్శి స్నేహ, సర్పంచి రాములు, ఎంపీటీసీ ఆశన్నలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రంగారెడ్డిపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ పన్నులను సకాలంలో చెల్లిస్తే గ్రామాభివృద్ధికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

108 వాహనంలో రెండు ప్రసవాలు



శిశువును కుటుంబ సభ్యులకు అందజేస్తున్న సిబ్బంది

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రికి తీసుకు వస్తుండగా ఇద్దరు మహిళలు 108 వాహనాల్లో ప్రసవించారు. హన్వాడ మండలానికి చెందిన మల్లమ్మకు పురిటి నొప్పులు వస్తున్నాయని సమాచారం రావడంతో 108 సిబ్బంది అక్కడికి వెళ్లి తీసుకు వస్తుండగా మార్గమధ్యలోనే ఆడ శిశువుకు జన్మనిచ్చింది. మహబూబ్‌నగర్ మండల పరిధిలోని నెమలిపూర్ తండాకు చెందిన స్వప్నకు పురిటి నొప్పులు వస్తుండటంతో 108కి సమాచారం వచ్చింది. ఆమెను సైతం ఆస్పత్రికి తీసుకువస్తుండగా మార్గంమధ్యలోనే ప్రసవం జరగగా ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఈ రెండు కాన్పులు కూడ మంగళవారం తెల్లవారుజామున జరిగాయి. కాన్పు చేసిన అనంతరం 108 పైలట్ వెంకటేష్, ఈఎంటీ ఆశోక్‌లు వారిని ఆస్పత్రిలో చేర్పించారు. తల్లీబిడ్డల ఆరోగ్యంగా బాగానే ఉన్నట్లు జనరల్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు.

సర్వీస్ ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల

కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో సర్వీసు ఓటర్ల ముసాయిదా జాబితాను ఈ నెల 1న రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు అందుకు సంబంధించిన వివరాలను నియోజకవర్గాల వారీగా అంతర్జాలంలో ఏఈఆర్వోలు, సంబంధిత అధికారులకు నివేదించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన ముసాయిదాలో జిల్లాలో మొత్తం 388 మంది ఓటర్లు నమోదు అయ్యారు. సైన్యంలో పనిచేసే వారి ఓటరు జాబితాను కొత్తగా కేంద్ర ఎన్నికల సంఘం జిల్లాల వారీగా రూపొందించింది. ముసాయిదా జాబితాలో అభ్యంతరాలు, తప్పుల సవరణ, మార్పులు చేర్పులకు ఈ నెల 16 వరకు గడువును ఎన్నికల సంఘం నిర్ణయించింది. సర్వీస్ ఓటరు జాబితాలో ఓటరుగా నమోదుకు సైన్యంలో ఉన్నతస్థాయి కమాండింగ్, రికార్డు అధికారుల నివేదికల ఆధారంగా ఈ ప్రక్రియ ఉంటుందన్నారు. తుది జాబితాను ఈ నెల 31న వెలువరిస్తారు. నారాయణపేటలో 53, మహబూబ్‌నగర్ 122, జడ్చర్ల 107, దేవరకద్ర 82, మక్తల్ 24 మంది సర్వీస్ ఓటర్లు నమోదయ్యారు.



సర్వీస్ ఓటర్ల ముసాయిదా జాబితాను అంతర్జాలంలో నివేదిస్తున్న దృశ్యం